
లక్ష్మీస్తవము



గ్రంథకర్త:
మువ్వ వేంకటదాసస్వామి

శ్రీ వేణుగోపాలసేవాశ్రమము-పూడివాడ
[వయా] చందోలు – గుంటూరుజిల్లా

వెల: 1-12

శ్రీమతే రామానుజాయనమః.

లక్ష్మీస్తవము

ఇది

మొవ్వ వేంకటదాసుగారిచే

రచియింపఁబడి

బచ్చు రేణుకాంబగారి

ద్రవ్యసహాయమున

తెనాలి భారతీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

 1930 [వెల 1–0–0.

శ్రీరస్తు.

పీఠిక.

ప్రస్తుత స్థితిఁబట్టి కవిత్వవిషయములోఁ బూర్వఫక్కి నామోదించి యల్లువారలరుదు. అట్టివారికవిత్వముసహితము నాదరించెడివారును నట్లేయరుదు. ఇట్టివారలు వారి వారి పూర్వపుణ్య విశేషమునఁగదా జన్మించుట యనువారలనేకులు. నిజముగా జిలిబిలిపలుకులఁ జిలుకపలుకలంబోలె తెలుఁగుమినుకులును, గభీరభావానుసారంబులై కంఠీరవధ్వానంబునుఁగేరుచుఁ గర్ణపుటంబుల వ్రిక్కలింపఁజాలి పరమానంద ప్రదమై యాయాకవుల ధీశక్తిని వెలిబుచు సంస్కృతవాగ్జాలమును, లేని కవిత్వమూల్యము కడుంగడు స్వల్పమై తోఁపకున్నే? రానురానిప్పుడిప్పుడు, గొంతమంది యతిప్రాస నియమములుఁగూడ ననవసరమని కవితాకన్యకంగవైకల్యముఁ బ్రసాదింపుచున్నా రిది మనయాంధ్రలోకమునఁ గొందఱికేనియు విదితముఁగాకపోదు. ఏతత్కవివరేణ్యుని కవితాచాతురి పూర్వఫక్కి నాక్రమించుచు నలంకారభూయిష్ఠమై పదగుంభనాయతమై కర్ణపేయమై వాచాసౌఖ్య సౌలభ్యమై యాంధ్రవధూటిస్తనగతిఁగోర్కులూరించుచున్నయది. భక్తితన్మయతచే నచ్చటచ్చట భక్తిరసముర్రూతలూఁపుచుఁజదువరుల నానందపరవశతఁజేయుచున్నయది. ఉపమానోపమేయంబులు సమంజసములు. వ్యర్థపదాభావోపేతము, సర్వజనాంగీకృత్యము. భాషాపాటవఁ

పుఁబేటిక నరస్తుతినంగీకరింపని, యీకవివరేణ్యుఁడు తన బాల్యదశనుండి నేటిదనుక నా శ్రీహరినామ సంకీర్తనమున బెరుగుచు నా శ్రీహరి నామస్తోత్ర పద్యగద్యగేయంబుల నల్లుచు నాశ్రీయఃపతిభక్తినిరతుఁడౌటచేఁ దానమెచ్చియొ సఁగిన వరమను నట్లీ మహానుభావుని వాగ్గైతలుజూపట్టును. ఇంతియకాక, యీదాసవరేణ్యుఁడు శ్రీనివాససహస్రము, నాంజనేయస్తవముఁగూడవిరచించి భగవత్కైంకర్యమొనర్చి కృతార్థచేతస్కుఁడయ్యెనయ్యవిరెండును గొలఁదికాలముననే, వెలువడఁగలవని నానమ్మిక మనభారతదేశమీ కవివరేణ్యుం బోలు కవులనేకులు గలదియై శోభిల్లుగాత.

ధూళిపూడి.	ఇట్లు విన్నవించువిధేయుఁడు,
5—11—30.	బేతపూడి యీశ్వరాచార్యకవి.

సీ॥ శ్రీహరి భక్తుల । శ్రేయస్సుఁగోరుచు, నతిభక్తిఁజూపునే।
యంబుజాక్షి । సత్కవిప్రవరవా, చావిజృంభణము జే ।
స్తోత్రాశ్రయమ్యె, నేసుందరాంగి। బంధుపూజయు వనీ,పక
జనాదరణంబుఁ । బాయకసల్పునే, పద్మగంధి । పతిపాద
సేవాని। రతయంచుజనులచే, వినుతింపఁబడియెనేకనకగాత్రి।

గీ॥ అట్టిసాధ్వీమతల్లి త్వ । దంఘ్రివినుతి దశదిశల్ ప్రాకఁ
గోరి ,ముద్రణమొనర్పఁ । దగినద్రవ్యమొసంగె స, ద్భక్తి
తోడ । ఋజుగుణకదంబ శ్రీబచ్చు, రేణుకాంబ।

గీ॥ మిగుల సంపత్ప్రదంబ ల। క్ష్మీశస్తవంబ టంచు నెదనమ్మి
నిన్నుఁబూ,జించువారి కాయురారోగ్య సౌఖ్యంబు। లబ్బు
టరుదె॥ కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥

శ్రీమతే రామానుజాయనమః
శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

లక్ష్మీస్తవము.

ప్రథమ ప్రకరణము.

శా॥ శ్రీరమ్యోత్తమభూరికౌస్తుభముతోఁ ఽ శీతానుకంపా
మృతా । ధారాపాంగయుతాక్షిపద్మములతోఁ ఽ దారు
ణ్యసౌందర్య గం । భీరస్థైర్యనిధానుఁడై చెలఁగు న ఽ
న్పీతాంబరున్ గూడి వి । స్తారంబైన జగంబులేలు నిను
దీ ఽ క్షన్ గొల్తు విష్ణుప్రియా॥ ౧

మ॥ తరణిన్ దేజము యామినీవిభుని శీ ఽ తంబున్ లతాం
తాళి వి। స్తరసౌరభ్యము మేలుజాతి మణులన్ ఽ దత్కాం
తియున్ గీలి దు। ర్భరతిగ్మంబును బాయకుండుగతి నం ఽ
బా! నీవు విష్ణున్ నిరం। తరమున్ గూడి సుఖించుచుం
డెదవు కా ఽ దా నీరజాతాలయా॥ ౨

మ॥ సరసీజాక్షుని వక్షనిర్జరమహీ ఽ జస్కంధమందున్ మహా ।
త్తర రుక్మప్రతతీక్రియన్ బెనఁచి మా ఽ తాలిష్టపానీక
ముల్ । పరిపాలింపుచు మద్భృశాశ్రితుల పా ఽ పధ్వంస
మున్ జేసి శ్రీ । హరి పాదంబులఁ జేర్చుచుందు వాఁగి
నీ ఽ హాపూర్తి విష్ణుప్రియా॥ 3

మ॥ పురుతేజుండగు పంకజాక్షుని పరవ్యూహాది చావం
చభా। స్వరరూపంబుల బాయకుండ బలు విశ్వాసం
బుచేఁ గొల్చుచున్। బరమానందము గల్గఁజేసెడు భవ
త్పాదారవిందంబులా। దరమొప్పన్ భజియింతు సం
పదల నొందన్ జేయవే భార్గవీ॥ ౪

మ॥ హరి మర్త్యాకృతిఁ దాల్చినప్పుడు తదీయాకారమున్
శౌరి ని। ర్జరరూపుం డగునప్పు డవ్వపువుదీక్షన్
దాల్చి చామికరాం। బరు మెప్పింతువు సౌఖ్యమిచ్చె
దవు తత్పాదారవిందంబులే। శరణంబంచు భజింపు
చుండెదవు విశ్వాసంబుతో భార్గవీ॥ ౫

మ॥ హరి వక్షస్థలమందుఁ దక్క నొకచోటైనన్ నిదా
నించి సు। స్థిరబుద్ధిన్ నిలువంగఁబోవు జనయిత్రీ నిల్చి
నావేని కుం। జరముల్ కాంచనరత్నచేలజవనాశ్వంబుల్ ధనంబుల్ మహా। త్తరధాన్యంబులు నిండి
యుండుఁగదా తత్సద్మంబునన్ భార్గవీ॥ ౬

శా॥ నీ రూపంబునఁ గాంచనాంబరునకున్ నీకాజగన్నా
థునపై। నేరీతిన్ జనియించెనో వలపు తల్లీ! ముందుగా
సుందరా। కారంబు ల్సుగుణంబు లొప్పిదములున్
గారుణ్యమున్ మార్దవ। స్ఫారంబొక్కటియై వెలుంగుఁ
గద పాపధ్వంసినీ భార్గవీ॥ ౭

మ॥ తరుణీ! బొమ్మలఁ జేసి జీవతతి మోదంబొప్ప నాడించు న।
య్యరవిందాక్షు వశీకరించి భవదీయాకార సౌందర్యభా।

స్వరహాసాదివిలాససంపదలచేఁ జొక్కించి యాడించు త్వ
ద్వరసామర్థ్యము సన్నుతింపఁ దరమా వాగ్జానికిన్ భార్గవీ॥

శా॥ కంధిన్ గాపురముండె నొక్కతటి వీఁకన్ ద్రచ్చె నద్దాని
వే। బంధించెన్ అలి నొక్కసారి విలసద్ద్బాణంబుచే
భూరిగ। ర్వాంధుండైన దశాస్యుఁ ద్రుంచి తల లూ
టాడించె విష్ణుం డహా। బంధూకోష్ఠి భవన్మనోజ్ఞవికచ
స్ఫారార్థమై భార్గవీ॥ ౯

శా॥ తామేత్రై పురుభారయుక్తమగు మంథానాద్రి శీర్షం
బునన్। సామర్థ్యంబున దాల్చిమోచి శమితోత్సాహం
బుతో నున్నచో। నామోదంబివిరింప శ్రీహరికి ల
బ్ధంబై స్వకీయాంగకాం। తామేయంబునఁ బొంగఁజేసి
తివి కాదా లక్ష్మి లోకప్రసూ॥ ౧౦

సీ॥ పొంగారు బంగారు రంగు నుల్లసమాడు భవదీయ గాత్ర
వైభవముఁ గాంచి। జలజాతముల నేలఁగలసోయగంబు
చేదులకించు నీకన్నుదోయిఁ గాంచి। ముకురంబులకుఁ
జిన్నరికమిచ్చు స్వచ్ఛయుక్తములైన నీ కపోలములు
గాంచి। రాకానిశాకాంతు నాకారము జయించు తావకీ
నాస్య సుందరముఁగాంచి। కాంచనాంబరు డధిక
సౌఖ్యము వహించెఁ గాదె కులగిరి మోచిన గాసిమాని।
శ్రమము తోచునె సిరిగన్న సావిఁ దల్లి। కమలనిధి పుత్త్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౧౧

సీ॥ అనిశంబు నిజమనోహరుని కానందం బొసంగఁ దదీయ
వక్షంబునందుఁ గన్నవారలయందుఁగల ప్రేమ వెలయిం
పఁ దలఁచి యప్పాలసంద్రంబునందు । గారాబమునఁ
బెంచువారి కద్భుతకీర్తి సమకూర్ప జనకరాట్సద్మ
మందు । స్వప్రాణనాథు లోచనసన్నికాశమై తనరారె
నంచుఁ బద్మంబునందు। మమ్ముఁబోటి బద్ధమానవావళి నెల్ల।
బాగుజేయ రంగపదమునందు । నిలిచినావు తల్లి! నీదయ
కేమందు । వినుత సూరివారి విభుకుమారి॥ ౧౨

మ॥ కమలా యెవ్వనిమీఁదఁ దావక కటాక్షంబు ప్రవే
శించి ని । క్కముగా వెల్గునొ వాని యింట నిలుచున్
గంధర్వము ల్దంతిసం । ఘము లుష్ట్రంబులు శృంగిణీచ
యము బంగారంబు ధాన్యంబు వి । త్త మమూల్యాం
బరముల్ సుమంబులును నిత్యంబై సరోజాలయా॥ ౧౩

మ॥ ధనమున్ భోగము కీర్తి తేజములు సౌందర్యంబు
ధైర్యంబు సజ్జనవశ్యంబు పరాక్రమంబు పృథువా
ఛాప్రౌఢిమంబున్ సదా । తన విద్యావిభవంబు జీవు
లకు మాతా నీ కటాక్షంబుచే । తనె లబ్ధంబగు లేని
చో నడఁగుగాదా లక్ష్మి పద్మాలయా॥ ౧౪

సీ॥ ఆరివేరపునిరాబారిఁబోలిన గాయకునకైనఁ బాడుచో పుత్ర
గుండెఝల్లదరు । [illegible]సంకాశకవితా వి
భవుఁడైన నోరెత్త భయమునొందు । గాంగేయసదృశ
విక్రమయుక్తదోర్దండుఁడైన సంగరమన్న హావమొందు।

పత్యాసత్యవతీపుత్ర

వానినితోఁబంతమూనునంతటి ధనా । ఢ్యుండైనకాసు కై
యొకని వేడుఁ । జుమ్ము తనయందు నీకటాక్షమ్ము లేని ।
కాలమున హీనదశ జెందుకారణమున । బ్రతుకునే తల్లి
కృపలేక బాలకుఁడు । కమల నిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౨

సీ॥ రాజాధిరాజు లారాటించి దర్శనం । బిమ్మంచు లేఖ లం
పించుచుండ । సౌందర్యవతులైన మందయానలు తమ్ముఁ ।
బెండ్లాడుమంచుఁ బిల్పింపుచుండఁ । బల్లంబునకు నేగు
పాథస్సుగతినోలి । సర్వవిద్యలు ముఖస్థమగుచుండఁ ।
బండితోత్తములు సభాస్థలంబుల వంది । జనములట్టుల
నుతి సల్పుచుండ । నడరుఁగాదె మానవుఁడు నీకటాక్షా
మృ । తంబుఁ జెందియున్నతటిఁ దృణంబు । మంత్రగాని
చేత మహితాస్త్రమైనట్లు । వినుతసూరివారివిభుకుమారి॥

సీ॥ రాజ్యలక్ష్మి యనంగ రంజిల్లి కొందఱికెనలేని సౌఖ్యం
బు లిచ్చినావు । కావ్యలక్ష్మి ఖ్యాతిఁగదిసి కొందఱిఁ
గటా । క్షించి సౌఖ్యంబు జెందించినావు । ధనలక్ష్మి
యనుపేరఁ దనరి కొందఱియిండ్లఁ । జేరి సంతతము
రక్షించినావు । జయలక్ష్మివై మహాదయతోడఁ గొం
దఱిఁ । బవరంబులందుఁ గాపాడినావు । కొందఱిని ధైర్య
లక్ష్మివై కూర్మితోడ । రక్షణమొనర్చినావు కార్యములయందు ।
జీవులకు వేరుగతిలేదు నీవుదక్కఁ । గమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౧౪

సీ॥ మధులతాంతఫలాప్రమాణభారానోక హానీకసంయు
తోద్యానవనములు । సమకాలఫలదసస్యస్ఫారరమణీయ
తరమహామూల్యకైదారికములు। సౌందర్యచాతుర్యసరస
సల్లాప నిర్జితదివ్యకాంతలౌ స్త్రీజనములు । నతిశ
యోధస్యధారాప్రదాపీనసం కరమనోహరమహాఘ్న్యా
చయంబు । గల్గియుండును నీ యపాంగప్రసార । దీప్తి
గాంచినవాని స్వాధీనమందు । మానవు లెఱుంగనేరరీ
మహిమ తల్లి । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౭

సీ॥ తమ కేమిపని సెప్పఁదలఁచునో యని సేవకశ్రేణి భక్తి
తోఁ గాచియుండఁ । దమ సాహితీమహత్వముఁ దెల్పవలె
నంచు వర కవీశ్వరులు కైవారమొసఁగఁ । దమ గాన
పేశలత్వము మెచ్చునో లేదో యంచు గాయకులు
యోజించుచుండఁ । దమ కానుకలకు మోదమునొందవలె
నంచుఁ గార్యార్థు లొక్కరొక్కరిని మీఱి । నడువ
గణికానటాదిజనములు వివిధ । గతుల వినుతింప భూరి
భోగములచేఁ జె । లంగుఁజుమి మానవుఁడు నీయపాంగ
దృష్టిఁ । గమలసధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౮

సీ॥ రత్నసానువునందు రంజిల్లు హేమంబు కైలాస నగమం
దుఁ గ్రాలు వెండి। రోహణాచలమందు రుచిమీఱు రత్నం
బు లలకాపురి గుప్తమైన నిధులు । నందనవనములోనం
బొల్చు నీఁగిప్రమాఁకులు చైత్రరథమందుఁగల విభవము।
నీరాకరములో జనించిన చినుకు పూసలు స్వర్గ

మునఁగల సౌఖ్యసమితి । తావకాపాంగ వీక్షణోదధినిఁ
బుట్టి । నట్టి విప్రుష్పరంపర లౌనుగాక । కారణము వేఱు
లేదమ్యో నారయంగఁ । గమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౦

సీ॥ వేదాధ్యయనము గావించు ఛాందసులైన । నాసతే
దనెడు సన్న్యాసులైన । సభలెల్ల మెప్పించు సాహితీపరు
లైన । విశ్రుత గానప్రవీణులైన । దురితాత్ములౌ నిరీశ్వర
వాది జనులైన । సమదృష్టలేని పాషండులైన । ధిక్క
రించెడు లాఁతిదేవతాపరులైన । మీసాలు దువ్వు భూమి
పతులైన । నీ దయాప్రాప్తి కొఱకు ననేక పాట్లు । పడుచు
నున్నారుగద విష్టపత్రయమున । ధనమునకు మూలమై
నీవు తనరుకతనఁ । గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౧

సీ॥ మురిపింతు వొకని సుందరరూప సుగుణసం । కలితులౌ
భార్యాసుతులనొసంగి । కొలిపింతువొకని నుజ్జ్వలరత్న
సింహాస । నాసీనుఁ జేసి భటాళిఁ గూర్చి । వెలయింతు వొ
కని సద్విద్యాప్రభావంబు । గలిగించి విజయాంకముల
నొసంగి । పోషింతు వొకని నాభోగశాల్యోదనా ।
పూపదధ్యాజ్యాదిభుక్తులొసఁగి । జీవకోటికిఁ బృథుల
సౌఖ్యావహంబు । లగు పదార్థంబులెల్ల నో యంబ! నీ
య।పాంగసంభూతములెసుమీ పాఱఁజూడఁ । గమలనిధి
పుత్రి నిఖిలలోకజనయిత్రి. ౧౨

సీ॥ ఒకసారి జోహారు వొనరించినంత వి ౹ స్తారదారిద్ర్యదో
షంబులడఁచి । పరఁగ రెండవసారి ప్రణుతి జేసినయంత ౹
సమధిక భోగభాగ్యము లొసంగి। వ్రాలి మూడవమాఱు
వందనంబొనరింప ౹ బహుజన్మకృతపాపబంధమూడ్చి ।
నాల్గవమాఱు క్రన్నన నమస్కృతి సేయ ౹ దయతోడఁ
బరమపదంబుఁ జేర్చి । భక్తజనములఁ బ్రోచి యావైన
నీయఁ। గల పదార్థంబులేదా యొఁగద యటంచు। శిరము
వంచెద నౌదార్యమరయవశమె । కమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౨౩

సీ॥ అమృతప్రదాయకుం డనిపించితివిగదా ౹ పూని యవ్విష
రాజిలోనఁబుట్టి । యెనలేని రాజయోగినిఁ జేసితివిగదా ౹
యింపుగా వైదేహు నింటఁ బెరిగి। సర్వజీవజయంబు సమ
కూర్చితివిగదా ౹ తలిరుసింగిణిజోదు తల్లి వగుచు। నతుల
విద్యాధిదేవతను జేసితిగదా ౹ పాండురుక్సతి వధూవాం
ఛ నేలి । నామమున నెట్టివారైన నీమహత్వ । మునసద
భ్రయశస్సుఁ గైకొనుట నిజము । మానికముచేత నూలు
హెచ్చెన యట్లు। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౨౪

సీ॥ హీనవంశంబునం దైనఁ గీర్తివహించుఁ ♦ జదువ లేకున్న
వాఙ్మయముఁ గాంచు। నటవిలోనైన మృష్టాన్నంబుఁ బ్రాపిం
చుఁ ♦ గఱవులోనైన సౌఖ్యమునఁ బొదలుఁ బరదేశమున
నైన బహుజనంబుల నేలు ♦ మరుభూమినైన శంబరముఁ
గాంచుఁ గుగ్రామములనైన సుగ్రాణములు నిల్పు ♦ నధికుల

నైన నెగ్గాడిగెలుచు। మానవుఁడు నీ దయాపాత్రుఁడైన
యెడల। నెట్టిసమయంబులందైన నెట్టిపాయ। మందయినఁ
గాని వైభవమందుటరుదె। కమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౨౪

శా॥ జారస్త్రీయపణానురక్తియును వే ♦ శ్యాసంగముఁ జీవ
హిం। సారాగంబు పరాంగనా రతి దురా ♦ చారంబు
సత్యంబు వా। క్పారుష్యంబుగలట్టి దుర్జనములం ♦ బా!
నీకటాక్షప్రాప్తికిఁ।దూరంబై చెడుచుందురి పుణ్యగుణపా ♦
థోధీ! రమాసుందరీ॥ ౨౫

ఉ॥ మానవయోనిజన్మ మన ♦ మంజసమంచు దిరస్కరించి
జా। నైనసహస్రపత్రిమున ♦ యందుజనించి ధరావధూ
టిచే। మానుగ వృద్ధిఁబొంది వర ♦ మానసుఁడౌ జనకా
వనీశు సు। జ్ఞానముమెచ్చి బిడ్డగుట ♦ జానకివైతివికాదె
భార్గవీ॥ ౨౬

సీ॥ రేకంటురేఁతేఁడ రేకెత్తివిలసిల్లెఁ ♦ బ్రాయెఱులేడు నబ్ర
ముగఁ బొంగెఁ। బెండిచూలాలు బల్పాడిపంటలఁ
బొల్చెఁ ♦ బాఁపతేనికి నెత్తిబరువుతగ్గెఁ। జదలు కాఁపుల
చాన లెదలలో వెతమానెఁ ♦ బూలసోనలు మింటఁ జాల
కురిసె। వలపు ల్గుభాళింప వలితెమ్మెరలు వీచెఁ ♦ గడలె
ల్లఁదెలివిచేఁ గానఁబడియెఁ। గాటకంబులు దీఱె సౌఖ్య
ములుమీఱెఁ। ద్రిజగములయందు నీవు విదేహనాథు ♦
నింటిలో బిడ్డవై ప్రవేశించినపుడు। కమలనిధిపుత్రి నిఖి
లలోక జనయిత్రి॥ ౨౭

శా॥ శ్రీరామాయణ నామధేయమున వాకేసిగన్నకావ్యంబు
త్వచ్చారిత్రంబగుటన్ గదా సమధికైశ్వర్యప్రదంబై
సదా। చారాధారసుధీనుతార్థమయి పూజ్యంబై
కవిశ్రేణి కాధారంబై విలసిల్లె లోకమున నో తల్లీ!
రమాసుందరీ॥ ౨౯

సీ॥ వేదాగమేతిహాసాది సద్విద్య లేకాకారమై లబ్ధమైనభం
గి। రవిజాత్రిపథగా సరస్వతీ ముఖసతీ బృందమొక్కెడం
గానిపించినట్లు। కాంచ్యయోధ్యాప్రయాగ మధురమా
యాది తీర్థంబు లొకటం బ్రాప్తించినవగ। సర్వమం
త్రాధ్వరోత్సర్గాది బహుపుణ్య ఫలపూగములు ముందు
నిలిచినగతి। దొరకినావు భూమి దున్నువేళల నవ్వి। దే
హాపతికి మెఱుగుతీవ బోలు। మేనితోడ బిడ్డవైనావు తరు
వాత। వినుతసూరివారివిభుకుమారి॥ ౩౦

సీ॥ ధనలక్ష్మివగు నీవు తనయింటఁ జేరంగ సమధికస్వాపతే
యము గడించె। జయలక్ష్మి వీ వాత్మజాతవై వర్ధిల్ల
మితిలేని శత్రుసంతతుల గెలిచె। ధైర్యలక్ష్మివి నీవు తన
బిడ్డవై యుంట నఘటితపుణ్యకార్యము లొనర్చె।
ఘనరాజ్యలక్ష్మి వీ వనయంబు నిలువంగ సర్వరాష్ట్ర
ములు వశ్యముగ నేలె। నవ్విదేహనృపుం డనాయాసము
గను। లక్ష్మినామంబులకును మూలమగు నీవు। నిలుచు
చోటల సంపద ల్కలుగు టరుదె। కమల నిధిపుత్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౩౧

సీ॥ తనయింట నీవు పాదముపెట్టఁటాదిగాఁ గొదలేక
పొదలు సంపదలు చూచి । సోఁకినకడలెల్లఁశోభిల్లగాఁజే
యఁగలయట్టి నీకటాక్షముల నెన్ని లీలఁగైక ఖండేందు
మౌళికార్ముక మీవళీలావలఁ బెట్టఁ బ్రభావమరసి । సాముద్రి
కోక్త లక్షణసముపేతమై తనరు త్వదంగసౌందర్య
మెంచి । నీవు ప్రత్యక్షముగ రమాదేవివగుటఁ గాదె ।
దుర్ఘటమైన శుల్కము విధించె । సాత్వికోత్తముఁడైన
యజ్జనకన పతి। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౨

మ॥ ముని యాగంబునుఁ గాచి రాక్షసుల నిర్మూలంబు
గావించి య । మ్మునితోఁ దమ్మునితోడఁ గూడి రఘు
రాముం డర్థిమెవచ్చి చ । య్యన శ్రీకంఠుని విల్లు
ద్రుంపఁగఁ దదీయాయాసమధ్వశ్రమం । బును దీఱంగ
లభించినావుగద పూఁబోఁడీ రమాసుందరీ॥ ౩౩

ఉ॥ తాటకఁ గూల్చినట్టి సుకృతంబును మానిముఖారులైన
దో । షాటుల సంహరించిన మహత్తరపుణ్యము
గౌతమాంగనా । కోట దశాపహంబు సమకూర్చిన
మేలు ఫలించెనో యనఁగ । మేటివెలుంగు రాకొలపు
మిన్నకుఁ జేకుఱితమ్మ భార్గవీ॥ ౩౪

సీ॥ అంజనాచలమట్టులవికులేంద్రుఁడుగాఁలఁగెంపురాపగిది
వెలిగితివి నీవు । ధారాధరముభంగి దశరథాత్మజుఁ
డొప్పఁ దొలుకారు మెఱుఁగట్టు తోఁచితీవు। పుల్లంటు
రాయి సొంపున రాముఁడు సెలంగఁ । గాంచనంబనఁ బ్రకా

శించితీవు । తా పింఛకుజముచందానఁ గాకుస్థుండ ॥
తనరఁ దీవియరీతి నొనరితీవు । మిమ్ముఁ గూర్చి విదేహ
భూమిపతి పరిణ । యంబొనర్చిన శుభముహూర్తంబు
నందుఁ గాంచువారలనయుగ్మమునకహాహ । కమలనిధి
పుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౫

శా॥ తల్లీ జానకి నీదు రూపముల ర ॥ త్నస్తంభసంఘాతమం।
దెల్లన్ దోఁచినఁ గాంచి దాశరథి యిందేబింబమో సీత
యం । చుల్లంబాద దలంచుచుంట మది నీ ॥ వూహించి
ముంగేలు గల్ । గల్లన్గ మొరయింపఁ గట్టెఁగద
మాంగల్యం బొగిన్ భార్గవీ॥ ౩౬

ఉ॥ మునులకు మోహమిచ్చు నవ ॥ మోహనవిగ్రహుఁడైన
రాముని । గనవలెనన్న కాంక్ష మది ॥ గల్గియు సిబ్బి
తిచే శిరంబువం । చినతటి నీకుఁ గానఁబడె ॥ స్వీయమ
ణీమయహారమందుఁ బా । వనమగు తత్స్వరూపము శి ॥
వ కరమై జగతీజ భార్గవీ॥ ౩౭

సీ॥ పావనంబయ్యె నుభయకులంబులటంచు ॥ దశరథ జనకు
లుత్సాహమొంద । మన తప ఫల మిదేననుచుఁ గౌశిక
శతా ॥ నంద వసిష్ఠు లానందమొందఁ । బరిపంథి నాశం
బుపాటిల్లు తమకంచు ॥ సురసంచయంబు పూసోనలీన ।
స్వేచ్ఛావిహారంబు చెల్లుఁబో మనకంచు ॥ నమరీజన
ములు మోదమునఁబాడ । రాముసౌదల నీవు శ్రీరామ

విభుఁడు। నీసిరంబునసేసఁబ్రాలోఁపోసినపుడు। కన్నవారిదె
భాగ్యమో కన్నతల్లి॥ కమలనిధి పుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౩౭

శా॥ చెల్లెండ్రన్ జతగూడి కోటలికమున్ సేయంగ నీవే
గుచో। నల్లుండ్రన్ బిలిపించి నీజనకుఁడో యంబా
గజాశ్వావళుల్। పెల్లౌ రత్నము లంబరంబులిడి పం
పించంగ సాకేతవా। సు ల్లక్ష్మీపతియయ్యె రాముఁ
డని వే చూచెంగదా భార్గవీ॥ ౩౮

మ॥ వనవాసంబున కేగురాఘవుఁడు నీ వంకన్ విలో
కించి నేఁ। జనెదన్ గష్టము లోర్వలేవు తరుణీ సాకేత
మందుండుమీ। యనఁ గోపంబును మందహాసమున దర
భ్రాశ్చర్యమున్ గల్గ గ్ర। ద్దనఁ బ్రాణేశుని మందలించిన
మహా త్వం బెన్నెదన్ భార్గవీ॥ ౩౯

శా॥ దాసీసంఘము చీరలున్ నగలు నుద్యానంబు లష్టా
పద। ప్రాసాదంబులు పాయసాజ్య దధి సూ పస్ఫార
భక్ష్యాదులున్ నీ సేవాసుఖమిచ్చునే యనుచు జా
నింగూడి ఘోరాటవీ। వాసంబున్ జరుపంగ నేగిన
మహా త్వం బెన్నెదన్ భార్గవీ॥ ౪౦

సీ॥ శయ్యపై నొక శిరోజముఁరాల నా కేయి నిద్రింపనేర
దీనిర్మలాంగి। కోయిలపల్కు మిక్కుటమాయెనా
శిరో భారంబుఁగాంచు నిప్పద్మగంధి। ముసల నినాద

మిమ్ముల విన్నచోఁ గేల బొబ్బలుజెందు నిప్పువుబోఁడి।
యేరెండసైకమేనియు సోఁకినను దేహ వైవర్ణ్య
మొందు నివ్వనజపాణి। వనములో నెట్టు లీరేడువత్సర
ములు। నిలుచునో యని సాకేతనిలయులెల్ల। నేడిచి
రాముఁగూడి స్త్రీవేగునాడు। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౪౧

ఉ॥ అగ్గిని డగ్గరించు చెద లప్పుడె నాశనమైనభంగి నీ
కెగ్గుఁదలంచి యెత్తుకొని యేగు విరాధుఁడు సత్వహీ
నుఁడై। దిగ్గున రామబాణములఁ ద్రెస్సి మహిన్ బడె
[illegible]యువాయువుల్। మ్రగ్గదె నీకుఁ గీడరయు మందుఁ
కో జగతీజ భార్గవీ॥ ౪౨

శా॥ జానింగూడి వనంబులన్ దిరుగు నీ చందంబు వీక్షించి
స। న్మౌనిశ్రేణి దురంతబాధలఁగున్ మాకంచు
యోజించి వే। పానీయంబులు భవ్యపుష్ప తులసీ
పత్రంబు లర్పించి స। న్మానంబొప్పఁగఁ బూజఁ జేసిరి గద
మ్మా భూసుతా భార్గవీ॥ ౪౩

సీ॥ సర్వజగముల కాశ్చర్యమాపాదించు తనఫలమెల్ల
ధారవోసి। వ్రతముల భర్తృసేవలఁ బవిత్రంబైన కేల్గవ
సాచి కౌఁగింటఁ గ్రుచ్చి। బహిర్ముఖుల కలభ్యంబైన కమ
నీయ చందనాదుల దేహమందు నలఁది। శబ్దగుంభన
లర్థస్వారస్యమును సత్య యుతమైన వాక్యసంతతులఁ
బొగడి। గౌరవం బొనర్చెఁగాదె నిన్ననసూయ। లోక

మాత దొరకె నాకటంచుఁ । గాక మానిపత్ను లీక్రొం
దురే యట్లు । వినుతసూరివారివిభుకుమారి॥ ౪౪

సీ॥ శిఖివయస్యుఁడు ప్రవేశింపనేరని దరీ తటములు కేళీస
దనములయ్యె । నుపదేహికాజట్టి కుపయోగపడు పర్ణశా
లలు వరచంద్రశాలలయ్యెఁ । గటుకషాయోపేత కంద
మూలాదులు నమృతోపమాన భోజనములయ్యె । ఘన
సత్త్వసంకీర్ణ కంటకావృతలిపి నాసికములు రాజధాను
లయ్యె । రామచంద్రవిభున కో మాత నీవుత । న్నాశ్ర
యించియుండి నందువలనఁ । గలిమిచానయున్నఁ గష్టం
బులుండునే । వినుతసూరివారివిభుకుమారి॥ ౪౫

సీ॥ విరహాగ్నిచేఁ బాంధవితతి వేచెడు వసం తాగమం
బధికధైర్యంబుఁగూర్చె । నసిశాంతులకు మహాయాస
మా చిత్తతి ప్రాసాదవాస వైభవమొసంగె । జగమెల్ల
వడకింపఁజాలు హేమంత కాలంబు కావలయు నుష్ణం
బొసంగెఁ । బ్రాణికోటికిఁ గష్టభరమౌ నిదాఘంబు
ప్రవిమల శైత్యవాయువులఁ బొలిచె । రామునకు నిన్నుఁ
గూడి నిరంతరంబు । సౌఖ్యమొందుటఁ జేసి వ్యసనము
లడఁగి । సర్వఋతువులు సంతోషసహితమయ్యె । గమల
నిధిపుత్రి నిఖిలలోక జనయిత్రి॥ ౪౬

సీ॥ ఈతేనె తీపా నీవాతెఱతీపా చూతము గ్రోలనీయవే
దంతియాన । యీ గుచ్ఛములు సొంపొ నీగురుస్తన
ములు సొంపొ పట్టఁగనీవె సుందరాంగి । యీసంపెగలు

హెచ్చో నీ సౌరభము హెచ్చో శోధింపనిమ్మా యశో
నిధాన। యీయనంటులు చెన్నో నీయూరువులు చెన్నో
కనిపింపు ముత్ఫుల్లకమలనేత్ర। యనుచు సల్లాపసౌఖ్యంబు
లనుదినంబు । ననుభవింపుచు నీతోడ మనుటఁ జేసి
రామునకుఁ దోఁచదాయె నరణ్యబాధ । కమలనిధిపుత్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౪౭

ఉ. బాలుర రోగపీడలుడు పందలి పథ్యముసేయుభంగి
ని । క్కాలమునందు దేవముని కాండము లొందెడు
బాధలెల్ల । నిర్మూలము సేయఁ గోరి భవమ్ముగ నివచ్చిన
లక్ష్మివంచు నిన్ । జాలనుతించె రాఘవుని సన్నిధిఁ
గుంభజుఁ డంబుజాలయా॥ ౪౮

సీ॥ ఐశ్వర్యమును జ్ఞానమమరిన జనకభూ వరపుత్రిన నెడు
గర్వంబువిడిచి । నిష్కారణముగ వనికిఁబంపు దశరథ
కైకలయందు నే కంటు లేక। యంతఃపురాంతర్గతా ఖండ
భోగ సంచయము పైఁగల మహాసక్తి మాని । శీతాత
పాదికుత్సితబాధలకు నాలయంబైన వనవాస మనుమ
తించి । నిన్నుఁ గూడివచ్చియున్న యీభూత । నెన్నవశమె
యంచు సన్నుతించెఁ । గాదె కుంభజుండు కౌసలేయుని
యునిముందు । వినుతసూరివారివిభుకుమారి॥ ౪౯

సీ॥ అచలాంబుజ గానసీయంభోరుహదళాక్షి తోలఁకాఁడఁ
బోదు వాతూలమునకు । మీనాక్షి గానని మ్మాని నీతిల
కంబు జడియంగ నేరదా సారమునకు । సీతాఖ్యగాన

నీసీమంతినీమణి కే చలియింప దత్యంత శైత్యమునకు।గన
కాంగిగాన నిక్కన్యాలలామంబు భీతిల్ల దతిశయద్యోత
మునకు । సుమ్ము నీజాయయని కుంభజుండు రామ । చం
ద్రుతో౯బల్కె నీదు సచ్చరితమెంచి। వసుధ నిన్ను నుతిం
పని వారుగలరె। కమలనిధిపుత్రి నిఖిలలోకనజయిత్రి॥ ౧౦

మ॥ పతిసంకల్పము దేవకార్యమును దీ కేర్పంగోరి దివ్యాం
గనా । తతిబాధల్తొలఁగింపఁగా దలఁచి భర్తన్గాంచి
ప్రార్థించుఁ బం।చితి మాయామృగరూపమొందిన పలా కే
శిన్గూల్ప యుష్మన్మనో । గతగంభీర రహస్యమెవ్వఁ
డెఱుఁగున్ కే గల్యాణి విష్ణుప్రియా॥ ౧౧

శా॥ పాతివ్రత్యనిధానలైన సుకృక కే ప్రాగ్భారమార్జించిరన్।
నాతుల్ సాధుల దూఱరాదటైరన్ కే నానావిధక్లేశసం।
ఘాతంబప్పుడె కాంతురన్న నుడి లో కే కశ్రేణికిన్ దెల్ప
నా కే రీతిన్ లక్షణు నిందఁజేసితివి సూ కే రిస్తుత్యవిష్ణు
ప్రియా॥ ౧౨

సీ॥ పదివేల వర్షము ల్పద్మాసనుని౯గొల్చి కే కాంచువరములు
మోఘుంబుగా౯గ। నవకోటి సంఖ్యచే శివపూజగావించి కే
యార్జించినట్టి పుణ్యాంబుదొల౯గ । వశివరేణ్యులు పతి
వ్రతలుతన్ను శపించు కే కఠినవాక్యబు లొక్కటఫలింప।
బర్హిర్ముఖులకునీ భర్తచేసిన యభ కే యప్రధానము సా
ర్థకంబుసెంద। రావణుండువచ్చి దండకారణ్యమందు।నున్న

నినుఁగని ప్రబల దురూక్తులాడ। ధిక్కరించినసీదు పతివ్ర
తాత్వ। మారయవశంబె యెవ్వారికినైన లక్ష్మి॥ ౧౩

సీ॥ లలనాజనముల బలాత్కరించిన నీల్గుఁ డని శపించిన
విరించను నిమాట। హరిఁ బెండ్లియాడి నిన్బొరిగొందునని
మేను। దరికొల్పినట్టి వేదవతి శాబ్ది। ధరణీసుతానిమిత్త
ముగ నీయాయుస్సు। మాఱునన్న సనత్కుమారుబోధ।
జనకనందన జగజ్జనని నీవిట్లు కో। రినఁ గూలుదనిన
మారీచునుడులు। తనకుగాలంబులై మనంబునఁ గలంప।
రావణుఁడు నిన్నుఁబట్టె నారోహిణేయుఁ డంబయగు
రోహిణినిఁబట్టినట్లు నింగిఁ। గమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౪

సీ॥ ఆయస చణకంబు లభ్యాసమొనరించి। ప్రథఁ గైకొ
నిన యత్రిభార్యకంటె। స్వప్రాణవిభు ప్రాణసంరక్షణ
ముఁగోరి। రవి నిరోధించిన రమణికంటె। సత్యవంతునిఁ
బ్రోవ సమకట్టి జముదాడి। వితజేసినట్టి సావిత్రికంటెఁ।
తన్నుఁగోరిన కిరాతు స్నీఱుఁగావించి। యశముగాంచిన
దమయంతికంటెఁ। దీవ్రమైన ఘన పతివ్రతాత్వము
గల్గి। యైనఁగాని రావణాసురుని శ। పింపవైతి తల్లి
బిడ్డఁ జంపఁగలేని। రీతిఁ గరుణఁబూని శ్రీవధూటి॥ ౧౫

చ॥ నినుఁగొని రావణాసురుఁడు। నింగినిఁ బోయెడువేళ
వేల్పులెల్ల। గని చతురాననుండు నగి। కంటిరె మీ
యిడుముల్ నశింప ని। జనకజ కారణంబున ని। శా

చరుఁ డీల్గునటంచుఁ బల్కఁగా । విని భయభక్తిమోద
ముల ఽ వేడిరి నిన్ సుర లంబుజాలయా॥ ౪౬

సీ॥ భవదీయ తేజఃప్రభావంబుచే భస్మ ఽ మౌదునో యను
సంశయము కలంప । దశరథసూనుఁ డేదిశవచ్చి తన్ను
వ ఽ ధించునో యను భయాధిక్యమడర । దుశ్శకునములు
తోఁత్తోడ మార్గమునఁగ ఽ ల్గుటఁజేసి మనసు గగ్గోలు
పడఁగఁ । బ్రతికూలముగ భూతతతిసేయు నినద సంఘా
తంబుచే మహాభీతి పొడమ । స్వపురి జేరి రాక్షసవరుండు
కంకేళి వనములో నిశాటవనితల సమ । కూర్చి నిన్నుఁ
దాచుకొనె నాడుపామట్లు । వినుతసూరివారి విభు
కుమారి॥ ౪౭

సీ॥ తమిమీర లేలిహానముఁదెచ్చి స్వీయాంక ఽ ముననుంచి
లాలించుమూఢునట్లు । భూరిక్షుద్బాధానివారణం బెదఁ
గోరి ఽ గరళమాశించు ఘస్మరునిభంగిఁ । దరసాభిలాష
దుర్భరధార విలసిల్లు ఽ బడిశంబుమ్రింగు శఫరమురీతి ।
లీలకై సూచికాజాలమ్ముఁ జేదాల్చి కనుదోయి వెసఁ
గ్రుమ్ముకొనిన పోల్కి । దీవిఁతేఁడు నిన్నుఁదెచ్చి యాలం
కలో । నుంచి పొంగెఁగాని మంచి సెబ్బ లరయడయ్యెఁ।
గాలమాసన్నమగుటచే। వినుతసూరివారివిభుకుమారి॥ ౪౮

సీ॥ శ్వసను నోడించు నాజానేయవిసరము ఽ ల్కన్నీరువిడిచె
మొక్కలమువాయ । ఘనశిలోచ్చయము డీకొని పగుల్పఁ
గజాలు ఽ దంతులోరఁగిలె మదంబులుడిగి । స్థూణోప

మానవిష్ఠురకఠోరాంగులా ఽ భటులామయాతురప్రాప్తు
లైరి । బహుళపక్షతుషార భానుబింబముమాడ్కి ఽ సం
పత్పరంపరల్ సన్నగిల్లె । నీవు రావణు లంకలో నిలిచి
కస్తి । పడిన వేళలలో సత్త్వభావనిధులఁ । గలఁచువారికి
నాశంబు గలుగుటరుదె । కమలనిధిపుత్రి నిఖిలలోకజన
గీ
యిత్రి॥

సీ॥ పాలుపారు పన్నీట జలకమాడెడు నీవు ఽ సర్వకాలంబు
మజ్జనములేక । పీయూషతుల్యాన్నప్రీతిఁజెందెడు నీవు ఽ
రాత్రింబవళ్లు లోగిరంబులేక । కాకుస్థుకేల్తలగడగఁ బం
డెడు నీవు ఽ భవ్యతల్పంబు స్వాపంబులేక । చేటీజనుల
మధ్య సేవింపఁబడు నీవు ఽ ననుకూలవతు లొకర్తెన
లేక । స్వీయపతిఁబాసి దనుజయోషితలడాసి । యాప
దల కోర్చి మది సత్యమందుఁ జేర్చి । దీవి నుంటివి తల్లి
సాధ్వీమతల్లి । కమలవిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౬౦

మ॥ సురులన్ గెల్చిన నీటుతో నజినవా ♦ సుర్ గొల్చు
గర్వంబుతో । సరసీజాక్షులతో మహాస్త్రపతతితో ♦ సావర్ణ
భూపాళితోఁ । బరమానందముతోడవచ్చిన మహా ♦ పా
పాత్ము నా రావణున్ । బురుగున్ బోలె నిరాకరించితి
౬౧
జగం ♦ బు ల్మెచ్చగా భార్గవీ ॥

సీ॥ దీని నాహారంబుగా నెన్నుకొను పసి ♦ కిని నీకు వాసి
లేద నెడుమాట । దీని బాణమొనర్చి నానాయకుండు
వా ♦ యసముఁగారించె మున్న నెడుమాట । దీనినిఁ

ద్రుంచుచందాన నిన్నిపుడె నా ♦ శనముగావింతు నేన
నెడుమాట । యీ పూరిగఱచి నీవిప్పుడైన శ్రీరాము ♦
నంఘ్రియుగ్మము పట్టుమన్నమాట। దంతితలవాని స్వాం
తంబునకుఁ దెల్పఁ । గోరి యయ్యశోకభూరుహంబు । పజ్జఁ
దృణముదాల్చి భాషించితివిగదా। వినుతసూరివారి విభు
కుమారి ॥ ౬౨

సీ॥ ప్రాగ్భారజంఝూప్రభంజనోద్ధతిఁ బటా ♦ పంచలై
తూలుశంబరదమట్లు । దండిదండాభదుర్ధర్షనిష్ఠురదండ ♦
హతిఁ బాఱు సారమేయంబుపగిది । దావజ్వలనశిఖాదర్శ
నావాప్తిఁ బ్ర ♦ ధావించునట్టి వాతాయువోజ । దారు
ణాసారవిస్తారధారాపరం ♦ పర డస్సిచను హీనతురఁగ
మట్లు । బంతితలవాఁడు ప్రమదావనము వీడి । చేరె
నిల్లు నీకఠోరవాక్య । సరణి కోర్వలేక సగముచచ్చిన
శేవ। వినుతసూరివారివిభుకుమారి॥ ౬౩

సీ॥ ప్రావృట్సమయమహాభ్రవిముక్తవృష్టిధా ♦ రలఁ జలిం
పని కులాచలమనంగ । తిమితిమింగలకుళీరముఖసత్వా
ళిచ ♦ లనముచేఁ గలఁగని వనధి యనఁగఁ । బవమాన
సఖశిఖాప్రబలసంజ్వరములఁ ♦ గలరూపు చెడని బంగార
మనఁగ । సమపదార్థచ్ఛటాస్పర్శనంబుననైనఁ । గలుష
మొందని ఘనాంగారమనఁగ । దారుణాకారభూరికఠోర
చిత్త । సంయుతాశరయోషితా సంఘఘటిత । కష్టముల
కోర్చితమ్మ రాఘవుని కొమ్మ। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౬౪

మ॥ సరసీజాక్షులు భర్తఁబాయునపు డీకే చందాన దుఃఖిం
చుటల్ । పరమార్థంబని లోకపాళి కెఱిఁగింకే పక్షభూ
ని రక్షోంగనాం । తర భాగంబున బాష్పవారియుత నే
త్రద్వంద్వవై భూరిశో । కరసంబుల్ గనిపింపఁజేసితివి
శ్రీ ♦ కాంతా దయాసేవధీ॥ ౬౫

మ॥ అనుకంపాతిశయంబుతోడ హితవా ♦ క్యంబు ల్ప్రయో
గించి చూ । చిన లెక్కింపవి రావణాసురుని శా ♦ సిం
పంగ యోజించి శ్ర । ద్ధనఁ గోపంబు వహించి రాత్రిచర
కాం ♦ త ల్భీతిఁ జెందం గలం । కను శాపించితివమ్మ
వేలుపులు వీ ♦ కల్ మెచ్చ విష్ణుప్రియా॥ ౬౬

సీ॥ బహువిధభోగానుభవయుక్తపలలభు ♦ గ్వామాళి హాహా
రవముల నేడ్వ । నభ్రంకషానోకహాలతాపరివృతో ♦
ద్యానముల్ భగ్నమై ధరణిఁగూలఁ । బరిమళమిశ్రశం
బరపూర్ణరమ్యకా ♦ సారంబులెల్ల నాశనముగాఁగ । గాం
గేయ నవమణీకలితమహోన్నత ♦ ప్రాసాదములు వహ్ని
పాలుగాఁగ । లంకనిజవైభవంబు దొలంగి కాటి । చంద
మున నగునని నీవు శాపమీయ । నాఁడె ఫలియించె నది
జగన్మాన్యమవుచుఁ । గమలనిధిపుత్రి నిఖిలలోక జన
యిత్రి॥ ౬౭

సీ॥ నవలతాంతస్పర్శనముకైనను నోర్వ ♦ రాని నీసౌకుమా
ర్యంబుగాంచి । పలలాశనాధీశుఁ బులుకాసిపుర్వగా ♦
ధర్షించు నీమహత్త్వముదలంచి । రాక్షసీసంఘాంతరము

బాధలడస్సి ♦ పతిభక్తి విడని నీభావమెంచి । స్వీయ
బాంధవజనశ్రేణిఁ గానకయును ♦ భయమునొందని నీప్ర
భావమరసి । మ్రానిమీఁద వాయుసూనుండు దుఃఖంబు।
విస్మయంబుగదుర విమలవాక్య । నిపుణుఁడై నుతించె
నిశ్చలభక్తితో । వినుతసూరివారివిభుకుమారి॥ ౬౮

మ॥ తరుమూలంబున నిల్చి వేణినురిగాఁ ♦ దచ్ఛాఖపైఁజేర్చి
దు । ర్మరణోద్యోగముసేయు కాలమున శుం ♦ భద్భావు
కోపేత భా । సురచిహ్నంబులు గానిపించెనటు దోఁ
చుఁగాక యమ్మిత్తినీ । దరిజేరంగలదే మహత్తర
ప్రమా ♦ దం బొందియుఁ భార్గవీ ॥ ౬౯

ఆ॥ చింతలెల్లబాయ శ్రీరామచంద్రుని । క్షేమసంగతులు
వచింపుచున్న । వాయుసూనుఁగాంచి వగమానితివిగదా
వినుతసూరివారివిభుకుమారి ॥ ౭౦

సీ॥ ప్రత్యూషరాజీవదంధుప్రభాభాస ♦ మానాననేందుబిం
బంబుతోడ । దుష్టక్షపాటౌఘధూమకేతుప్రాయ ♦ ప్రా
ఘిష్ఠవాలహస్తంబుతోడఁ । దావకాంఘ్రిద్వంద్వదర్శనా
వాప్తమో ♦ దాన్వితఫుల్లాశయంబుతోడ। సాంద్రజ్యో
త్స్నాతిరస్కారకాంతిచ్ఛటా ♦ కలితావధూతాంశుకంబు
తోడ । వంజులమహీజమునఁదోఁచు వాయుసూనుఁ ।
గాంచి విసుమానమొప్ప యోజించినట్టి । యోచనా
కౌశలం బెన్న యోగితరమె । కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి ॥ ౭౧

సీ॥ బ్రహ్మహత్యతొలంగ స్వారాజ్యమొందు వృద్ధశ్రవురీతి
నీదర్శనంబు। నలినసంభవునిచే నవనిధులప్రాపించు ƒ
శ్రీదు చందాన నీపాదసేవ। సోమకాసురహృతశ్రుతులు
క్రమ్మరఁగొన్న ƒ వాగ్జానిరీతి నీ వాగమృతము। తపముచే
సురసరిద్వరమునొందిన దిలీ ♦ ప కుమారుగతి నీకృపా
రసంబు। గాంచి గాడ్పుపట్టి కడలేని యానంద। మున
సుఖించెఁగాదె వనధిలంఘ। నాదికార్యజనిత ఖేదంబు
లెడబాసి। వినుతసూరివారి విభుకుమారి॥ ౭౧

సీ॥ సర్వాంగసౌందర్య సరణి నప్రతిముఁడౌ ♦ సాకేతపతి
దివ్యసంహననము। బ్రహ్మాండమొకకోలఁ బాడుసేయఁగ
జాలు ♦ కౌసలేయుని ధనుఃకౌశలంబు। తాపసాదులకు
సాంద్రచ్ఛాయలైయొప్పు ♦ హరిదశ్వకులుని బాహాద్వ
యంబు। శంకరాదులకు వాచామగోచరమైన ƒ రామ
చంద్రు మహాపరాక్రమంబు। తెలియఁజెప్పఁగ నమ్మారు
తిని స్వనాథుఁ ƒ డనుపువచ్చిన దూత వీడనుచు విశ్వ।
సించితివిగాని లేక మన్నించినావె॥ కమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౭౨

సీ॥ తలగాముతొలఁగంగ వెలయుశేదారపోల్కి ƒ నెమ్మో
ము నగవునే నిమ్మగాంచె। నెరవాన కురియంగ ƒ సిరిఁ
జెందు వరిజాడ ƒ మై దీవనుసురులు పాదుకొనియె।
తొగగొంగ జిగిసోఁక నెగడు తమ్ములజోకఁ ƒ గనుదోయి
పెను చక్కదనముఁ దాల్చె। ననసాలి పెనుపోలిఁగను

తోటచందానకె మదియందు బ్రదుకాస పొదలఁదొడఁగె।
నారతిగాలిపట్టి శ్రీరామచంద్ర ర। త్నాంగుళీయకంబా
సంగినట్టి। కాలమందునీ కుఁగల్గె నీచిహ్నములే వినుత
సూరివారి విభుకుమారి॥ ౨౩

మ॥ హరివంశాగ్రణిచే నుపాత్తమగు స్వీ ౼ యాత్మేశు ర
త్నోర్మికా। భరణంబుల్ బరిరంభ చుంబనములం ౼
బాటించి శ్రోత్రద్వయీ। సరసీజద్వయినద్దిమేలడుగు
చుల్ ౼ సల్లాపములేసి సు। స్థిరతల్ గాంచిన పాతివ్ర
త్యమెదలో ౼ జింతింతు విష్ణుప్రియా॥ ౨౪

సీ॥ అరిఁ జంపలేక జాయామశఁ గొనిపోయె ౼ జాటుగాననే
రామచంద్రవిభునిఁ। బతియాజ్ఞలేక యీప్లవఁగుఁ డేలిన
వాని ౼ వనజాక్షి నెటుదెచ్చెననుచు నిన్ను। సీతామహా
దేవి దూతవెన్నంటిరా ౼ నక్కటా యెటులొప్పె ననుచు
నన్ను। నినకు లేశునిపని కీవాంక నెటుపంపె ౼ నాదిత్య
సుతుఁడంచు నీదుత్తేని। దూఱుదురు లోకులటుగాన దొం
దరపడి। రాను నేనిప్పుడని హనుమానితోడఁ। బల్కిన
త్వదీయశీలంబు బ్రస్తుతింతుఁ। గమలనిధిపుత్త్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౨౫

సీ॥ బాల నీహారగ భస్తినాదలఁదాల్చి ౼ భాసిల్లు పార్వతీ
భర్తయనఁగ। భవ్యచింతామణి ప్రబలాశ్రయంబుచేఁ ౼
గరమురాణించు వేగంటి యనఁగ। దినమణిబింబంబు తన
యందుఁ దోఁపంగఁ ౼ దులఁకించు నమ్మహా బిలమనంగ

బహుజీవరత్న ప్రభావితానంబుచే ♦ నసిశంబు వెలయు
శేషాహియనంగ । భాసమానుఁడయ్యెఁ బవమాన
సూనుండు । పతికి నానవాలు పంపఁదలఁచి । నీవొసం
గినట్టి నిర్మలమణిచేత । వినుతసూరివారివిభుకుమారి॥ ౨౬

సీ॥ శ్రీరమా యుష్మదాశీర్వాద లాభంబు ♦ ద్రఢిమాతి
శయతనుత్రాణమయ్యె । భవదీయ శీతలాపాంగ దృగ్వి
సరంబు ♦ నతులిత స్వీయసైన్యంబులయ్యెఁ । దావక
ధ్యానోదారపుణ్య ఫలంబు ♦ ప్రాణసంరక్షణోపాయమ
య్యెఁ । త్వత్పాద పద్మ సేవాభాగ్య మహిమంబు ♦
జయలక్ష్మి సూచకోత్సాహమయ్యె । గాలిపట్టికి ననినట్లు
క్షాకయున్న । వేలకొలఁది నిశాచర వీరవీరవరులఁ
జంపఁగా శక్తుఁడగునె నిశ్శంకతోడఁ । గమలనిధిపుత్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౨౭

సీ॥ పరిఘాతనముల దెబ్బలు లతాంతములయ్యె ♦ ఘనకుఠా
రము లుపాయనములయ్యె। నసి ధేనుకాసమూహంబు లక్ష
తలయ్యె ♦ ద్రుఘణముల్ పుష్పకందుకములయ్యెఁ ।
గాఢాయకము లలంకారప్రాయములయ్యె ♦ శూలాయుధ
ములు వచోపులయ్యె । దండప్రహారములు దాయాదిజను
లయ్యె ♦ నారాచములు వారిధారలయ్యె । నంజనానంద
నునకు లంకాపురమున । మించి రాత్రించరులు ప్రయో
గించువేళఁ । దావకకటాక్షమును రామదయ ఫలించి। కమ
లనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి ॥ ౨౮

సీ॥ కులధరాధరములొక్కొకట వికావికలుగాఁ ♦ గాఁడిచీల్పఁ
గఁజాలు వాడిగల్గి। క్షారాబ్ధిముఖసరస్స్వంతంబులింకింపఁ♦
గానోపు భూరితీక్ష్ణమునఁబొదలి। మార్తాండచంద్రబింబ
ముల సమీపించి ♦ కలఁగింపనేర్చు వేగమునమించి పం
చభూతోత్సేకప్రాచుర్యముడిగింపఁ ♦ గల ప్రభావమునఁ
బ్రఖ్యాతిఁగాంచి। వెలయు తమ్మిచూలి చిలుకించుకయుఁ
గీడు। సేయఁజాలదయ్యె వాయుసుతుని । కెలమినీదు
దీవనలు గైకొనుటఁజేసి। వినుతసూరివారి విభుకుమారి॥

మ॥ మునుమజ్జానిపురారికార్ముకము ని ♦ ర్మూలంబుగావించె
నప్పని కాశ్చర్యము సెందనేటికిదె మ ♦ త్పాదాంబుజ
ధ్యాతయా। హనుమంతుండు తిరస్కరించెఁ గనరా।
దా యన్నరీతిఁ విరిం। చనబాణంబుఁ దొలంచి కాచి
తతనిఁ ♦ సర్వేశ్వరీ భార్గవీ॥ ౮౦

సీ॥ వానీనిమేత్రోపుతో నీడనఁగవచ్చు ♦ జానైన నూఁదోఁ
టఁ జక్కఁజేసి। నేల యీనినశేవ నోలిఁబైకొనివచ్చు ♦
రాకాసిగములఁ బోరఁదెగటార్చి। జేజేలతేనిఁ బేరో
జచేఁ జెఱఁగొన్న ♦ పొలదిండి గరువంబుఁదొలఁగఁజేసి।
లెక్కిడరాని బల్లిదపుఁ దోల్వాలుపు ♦ గములుండు నిం
డోలగంబు జేరి। దిట్టతనమునఁ బెనుతోకఁజుట్టి దాని।
పైనఁ గూర్చుండి సోఁకులతేనిఁదిట్టి। హనుమ మీదంప
తులకటాక్షాప్తిఁ రేఁగి। గమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి। ౮౧

సీ॥ వేదోక్తకార్యముల్ విప్రాళికావించు ♦ నవసరంబందుఁ
త్రేతాగ్నులనఁగ । నభ్రభంకషానోకహాయుతాటవులు
గాల్చు ♦ నట్టికాలమున దావాగ్నియనఁగ । నిఖిలోదధుల
జీవనీయంబు లింకింప ♦ నడరువేళల బాడబాగ్నియ
నఁగ । సర్వలోకము లొక్కసారి భస్మంబుసే ♦ యఁగనెం
చుచో విలయాగ్నియనఁగ । వెలయుచౌఁగంటిసహజమౌ
వేడివిడిచి చల్లనయ్యెను నీవచస్సరణి నోడి । హనుమ
వాలంబునందు లోకాద్భుతముగఁ । గమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౮౨

ఉ॥ కాలునె రాక్షసాలయ ని ♦ కాయము లగ్నికి వేడిలేని
చోఁ । గాలదె వేడియున్న నల ♦ గంధవహాత్మజు తోఁక
మాయురే । కాలెను కాలకుండె నొక ♦ కాలమునందవి
రెండు తావకో । ద్వేల పతివ్రతాత్వపృథు ♦ తిగ్మమహ
త్వముకాదె భార్గవీ॥ ౮౩

సీ॥ నిను మూఁపుపై నెత్తుకొనిపోవఁ దలపోయు ♦ తెఱగం
టిగొంగ క్రచ్చఱనడంగెఁ । జేరి నిన్మ్రింగవచ్చిన చేటగో
ళ్ళిరా ♦ కాసి ముక్కును వీనుగవయుఁ బాసె । వాడిము
క్కున నిన్నువాలాయముగఁజీరి ♦ గుమికాడు పోగొట్టు
కొనిమోఁ గన్ను । మాయఁజేయుటకునై డాయవచ్చిన
జింక ♦ మానిసిదిండి నెమ్మేనువిడిచె । నెల్లజగములకును
దల్లివౌ నీకుఁ గీ। డరయునట్టి వార లాఱిపోక । కాలంది
యేమిలైన నిలుతురే ధరయందు । వినుతసూరివారి విభు
కుమారి॥ ౮౪

సీ॥ భక్తిమై నీకు స్వప్రాణంబులర్పించి ♦ శకునంబు మోక్ష
రాజ్యంబునొందె । నీమేలుకోఱకునై నిజసైన్యములఁ
బంపి ♦ రవి నందనుఁడు కేశరాజ్యమేలె । నీపాదపద్మ
సేవాపరాయణుఁడౌట ♦ ననుమఁడు భావిస్వయంభువయ్యె ।
నీయజాయనుభవ సేవకుంచుట విభీ ♦ షణుఁడు నిశాట
రాజ్యంబుఁగాంచె । రాజ్యలక్ష్మియు మోక్షసామ్రాజ్య
లక్ష్మి ।నీకటాక్షంబు గనని దుర్నీతిపరుఁడు । పొందలే
డెన్నిజన్మంబులందునైనఁ । గమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౨౫

సీ. అమరాభిధాన మెల్లపుడు నిల్పుకొనంగఁ ♦ గోరి దివాకసు
లొక్కటులగుచు । స్వర్గాధిపత్యంబు శాశ్వతంబుగఁజెంద ♦
వాంఛించి సురతాణి వాలియగుచు। ఖర్జూరగిరిసర్వకాల
మొందఁదలంచి♦నీలలోహితుఁ డాంజనేయుఁ డగుచు । ని
జపదంబునకు హానికరమెన్నఁడు లేని ♦ వరకాంక్షవిధి
జాంబవంతుఁడగుచు।నవనిపైబుట్టి నీకటాక్షాప్తికొఱకుఁ ।
దావక మనోహరుని పదద్వయముఁ గొల్చి । నాఁగద
సంగరమున బన్నములకోర్చి । కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి ॥ ౨౬

సీ. ఎన్నివేసఁగులు శుష్కింపఁజేసినఁగాని ♦ తలడిల్లి యావం
త తగ్గననుచు । బలువెల్లువలు చేయిపవలుసాచ్చినఁగాని ♦
వెక్కసంబున వెల్లగక్కననుచుఁ । గులగిరు లెన్ని పైకొ
నిన నొక్కటఁ గానఁ ♦ బడకుండ మ్రింగి యేపడఁతు

ననుచు । నీకేడులోకంబు లిట్టట్లఁ గాపించి గడియలోపల
ముంపఁగలనటంచు । వదరు వారాశి గోష్పదప్రాయము
య్యె । నద్రిచరులకు నీకటాక్షప్రాప్తిఁ గోరి । భ్రమరసన్నిభ
వేణి శ్రీరామురాణి । కమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి ॥ ౮౭

సీ. కాలాయసక్షుద్రఘంటికాతతిమ్రోయ ♦ నలరి జ్యేష్ఠాదేవి
యాడఁజొచ్చె । నశుభచిహ్నములు స్వీయాంతరంగులు
గాఁగఁ ♦ దటిగాని మిత్తి సద్మములఁ దోఁచె । నిదే మీకు
సువు లేద నదనయ్యె రండంచుఁ ♦ గాలుఁ డింటింటిలో
మేలమాడె । నిత్యపర్వోత్సవానీకంబు వినశించి ♦ తుల
లేని ధూమకేతువులు తోఁచెఁ । దల్లి నీపనికై రఘూద్వ
హుఁడు వచ్చి । డింగరులతోడ లగ్గపట్టించినపుడు । కూళ
యైన దశాస్యుని కోటికయందుఁ । గమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి ॥ ౮౮

సీ॥ నవ్యసంగీతస్వనములకు మాఱుగా ♦ దారుణోన్మాదరో
దనములబ్బెఁ । దత మృదంగాది వాద్యములకు మాఱు
గా ♦ మూర్ధవక్షోఘాతములు లభించె । సరససల్లాపహాస
ములకు మాఱుగా ♦ హాహారవముల బాహాట మొదవె ।
వైభవోపేతోత్సవములకు మాఱుగాఁ ♦ బ్రేతకార్యములు
పరిభూతమయ్యె । లంకలోపల రాక్షసాలయములందు ।
నీదు కోపాగ్ని శ్రీరాముని శరవహ్ని । యేకమై దూఁకి
నపుడు రాకేందువదన । కమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౮౯

సీ॥ సతత కారాబద్ధ సాధ్వీశిరోమణుల్ ఽ ముక్తలై భక్తి మి
మ్ముల నుతింపఁ । దమపుణ్యకార్యవిఘ్నములు దీఱెన
టంచు ఽ మునిజనంబులు మోదమునఁ జెలంగ । హృన్మ
త్స్యబంధనం బిపుడు నాశనమయ్యెఁ గదయంచు నిర్జరా
ఘములువొంగ । నిజమనోరథసిద్ధి నేటి కబ్బెనటంచు ఽ
హనుమదాది వనాటులార్తివాయఁ । బుత్రపౌత్ర పరి
వారమిత్రయుతము।గా దశాస్యుని భర్తచేఁ గదనమందు।
నేఁడుదినములలోనఁ జంపించినావు । కమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౯౦

సీ॥ వెల్లటేనుగు కొమ్ములల్లార్చి పెకలించి ఽ పిడుగుకైదువు
దెబ్బ కడలకోర్చి । వేడివేలుపు దాడి వాడియమ్ములఁ
బాపి ఽ గుదియతాలుపు లెక్కగొనక యాగి । మడికాసు
గుండొక్క గడియలోఁ బైకెత్తి ఽ చదలుకాఁపులనెల్ల
చెదరఁదోలి । రహిమీఱ మేటి నిరాబార్ల నేడ్పించి ఽ
బలితంపు రాకాసి బారుగెలిచి । నిక్కుచుండు దీవి
రక్కసి నున్నినిఁ । గాల్చినావుగాదె కడిఁది తపము ।
చేతఁ బాతివ్రత్య శ్రీనిధివగుటనో । వినుతసూరివారి
విభుకుమారి॥ ౯౧

సీ॥ సమరాంతమున మహోత్సాహంబుచే వచ్చి ఽ రావణా
సురుఁ డీల్గె రామవిభుఁడు । విజయంబుఁ గైకొని విలసిల్లు
చున్నాఁడు ఽ తల్లీ యటంచు గంధవహసూతి । నీకెఱిం
గింప మన్నించి యీశుభవార్త ఽ కేమిత్తునంచు నొక్కింత

సేపు । తలఁచి దీనికొసంగఁదగిన పదార్థంబు కాసరా
దీత్రిలోకములనంచు । మేలిపల్కులఁబొగడ సామీరి
బ్రహ్మ । పదవిఁజెందిన సంతోష మొదనుగాంచెఁ । గలదె
సౌఖ్యంబు నీయనుగ్రహముకన్నఁ । గమలనిధిపుత్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౯౨

సీ॥ తోవల నేలెడు కన్నుఁగవ నీరుగారంగ భయద వికార
రూపములు సూపి । శ్రీకారములఁబోలు చెవిదోయి
నొవ్వంగ నతులిత పరుషభాషణములాడి । తీవతో
వియ్యంబుగావించుమెయి తూల ధారానిశాతాయుధ
ములు త్రిప్పి । నిండుజాబిలిఁగేరు నెమ్మోమువాడంగ
దారుణోద్వేలకృత్యములు నెరపి । నాడు నిన్ను లంకఁ
బీడించినట్టి ని । శాటసతులయందు సైకమైన । నాగ్ర
హింపవైతి వఖిలభూతములకుఁ । గన్నతల్లివౌటఁ గంధి
పుత్రి॥ ౯౩

సీ॥ పుణ్యశీలుర వారి పుణ్యంబె బాసటై రక్షించునన వింటి
రాకుమార । కీడు మేళ్ళకుఁ బూర్వకృతకర్మమే కారణంబ
నిపింటి వానరకులేశ । పరతంత్రులగు వారిపై నేరమెన్ను
ట లార్యస్వభావమా యాంజనేయ । పాపంబుసేయని
ప్రాణి యొక్కండైన మహిలో గలఁడె గంధవహ
తనూజ । కానఁ జంపరాదుగద యంచు హనుమ కో । పాతి
శయముమాన్పి భీతలైన । రాక్షసాంగనలను రక్షించితివి
భళీ । వినుతసూరివారి విభుకుమారి । ౯౪

తే॥ దీవి నినుఁగాంచుటాదిగా నీవు నిల్చు । దిక్కునకు నీకు
సద్భక్తిమ్రొక్కుగాని । నడువఁడయ్యె హనుమమాట
నుతికిఁదగిన । సత్యచారిత్రవగుట నోశార్ఙ్గిపత్ని॥ ౯౫

మ॥ అతిసంరంభమునన్ విభీషణుఁడు యో ♦ షానీకమున్
బంచి నీ । పతియాజ్ఞన్ గొనివచ్చినార ♦ మనుచున్ బ
ల్కింపఁగా నమ్మిత । త్సతులన్ గూడి సుగంధ నీరము
లచే ♦ స్నానంబుగావించి భూ । షితవై ♦ కంటివెకాదె
తావకవిభు ♦ శ్రీపాదముల్ భార్గవీ॥ ౯౬

సీ॥ నినుఁబాయుటాదిగా నీకన్న దిగులొంది ♦ సతతోపవా
సము ల్సలుపువాఁడు । సతిఁబ్రోవలేని నాబ్రతుకేందు
కింక నా ♦ హాయంచు మదిఁ దలపోయువాఁడు । వారా
శిఁగట్టి దూర్వార శూరులంగొట్టి చెలికాండ్రమధ్య భా
షించువాఁడు । నెప్పుడుకాంతు నేనిల్లాలినని మహో ♦
త్కంఠాసమేతుఁడై క్రాలువాఁడు । రామచంద్రవిభుం
డు రతనాలపల్లకిదిగిన నిన్నుఁగాంచి వగపుడించి । పొం
దినట్టి ముదము డెందానదాఁచికో । పంబుఁజూపెఁగాదె
పైకి లక్ష్మి॥ ౯౭

సీ॥ భవదీయ రూపసంపద నెంచి మాటి కా ♦ రాటించునట్టి
శ్రీరాముఁ గాంచి । జనజాన్వేషణం బొనరింపుడని త
మ్ముఁ గడలకంపిన రమాకాంతుఁ గాంచి । కుట్టారములు
దెచ్చి కూపారమును గట్టు ♦ సావినొందిన పరిశ్రమముఁ
గాంచి । కదనరంగమున నక్తంచరౌఘములచేఁ దమకుఁ

గల్గిన విభూతములు గాంచి । యింతికోలికేల కష్టంబు
లిన్నియన్న । వానరులు నిన్నుఁ గాంచి భూవరుండుఁ
దాము । సల్పు పనులింకఁ బైపన్ని చాలవని జో । హారు
లొనరించి పల్కిరో యంబ లక్ష్మి॥

తే॥ నీవు శీలంబెఱింగియుండియును రాము । విభుఁడు జగ
ములనమ్మించు వేడ్కదూఱి । భూరిసత్యంబు చూపింపఁ
గోరి వహ్ని । యందుఁ జొచ్చితి విందిరాసుందరాంగి॥

సీ॥ శివునిమూఁడవకంటఁజేరి సుఖాస్పదం ♦ బైన మన్మథుఁ
గాల్చినట్టి దూఱు । జటి సహధర్మిణీచయ సంగమేదఁ
గోరి ♦ యారాటపడిన పంకాతిశయము । నమృతమూఁడగ
నోడి మునిపత్ని నలసిశా ♦టునిపాలఁద్రోసినఘనజుగుప్స।
వివిధాభిధానవస్తువులు ప్రత్యహము ల ♦ లిఁ మెక్కనైన
మాలిన్యలబ్ధి । తొలఁగిపోవు నేటితోడ నాకనుచు ని ।
న్నందివెలిఁగ నాశ్రయాశుఁడీవు । తన్నుఁజొచ్చువేళఁ దా
పంబు విడనాడి । వినుతసూరివారి విభుకుమారి॥ ౧౦౦

సీ॥ స్వారాజ్య విభవంబు సన్నమైపోవునా ♦ యేమియనుచు
నిలింపేశ్వరుండు । నణిమాదిభూతులెందణఁగి చూపఁబు
నొకో ♦ యిఁకమీఁద నని భవానీశ్వరుండు । సత్యలోకై
శ్వర్య సౌభాగ్యముల కేమి ♦ హానిగల్గునోయంచు నబ్జ
యోని । నందనారామంబు మున్దెట్లగునోకో ♦ సిరి
బాయనని సర్వ సురచయంబు । దిగిరి లంకకు వేవేగదిగు
లుజెంది ♦ సర్వసంపదలకు భూరిసౌఖ్యములకు। బ్రాపకం

వైన నీవగ్గిఁబడిన వేళఁ। గమలనిధిపుత్త్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౧౦౧

తే॥ తనదుకీలలఁగాలక తనరు నిన్ను। మెచ్చి శ్రీరామచం
ద్రునకిచ్చె నగ్ని। జగములకుఁదల్లివగు నీవు సౌఖ్య
మొంద। వెలసె లోకంబులన్నియు విష్ణుపత్ని॥ ౧౦౨

సీ॥ వెసనాకుటింట నిన్నవడినదాదిగాఁ గైకొన్న దుఃఖమొక్క
టఁదొలంగ। రహినొక్కకోల నీరధి గర్వమడఁచుచోఁ ♦
బాటిల్లినట్టి తాపము నశింప। స్వీయానజుఁడు మూర్ఛ
చేఁ గలంగినవేళ ♦ సంభవించిన నిరుత్సాహమడఁగ।
దశకంధరాది బాలిశులఁ గూల్చెడుతటి ♦ నడరుకోపాగ్ని
చల్లాఱిపోవ। నిండుమోదంబు కౌసలేయుండు కాంచె।
స్వాంకమున నిన్ను జేర్చి కలంక రహిత। చంద్రబింబము
రీతి నాస్యంబు వెలయఁ। గమలనిధిపుత్త్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౧౦౩

పంచచామరము.

మహానటాబ్జసంభవాద్య మర్త్యులెల్ల జానితో
డ హాయినుండు నిన్నుఁగాంచి డక్కెనింక రాజ్యముల్।
జోహారులంచుఁ ద్వద్వరాజ్ఞఁ జొచ్చి రాత్మభూములో।
విహంగ వాహనాంగనాసవి ♦ త్రిలోకపావనీ॥ ౧౦౪

ఆ॥ లోకమాతవైన నీకపకారం బొ। నర్చి రావణుండు నా
శమయ్యె। లేని వైభవంబు తానొందె నినుఁగొల్చి।
యల విభీషణుండు హరిపురంధ్రి॥ ౧౦౫

చ॥ జనకజ మేలుకై చనిన ♦ శైలచరుల్ బహుమంది లం
కలో । దనుజులచేత నీల్గిరిగ ♦ దా యను నిందను బాప
నెంచి జా। నినిఁ బురిఁగొల్పి చచ్చిన వ ♦ నేచరులన్ బ్ర
తికించినట్టి నీ । కనికర మూఁతగాఁగొని య ♦ కల్మషచి
త్తుఁడనౌదు భార్గవీ॥ ౧౦౬

పంచచామరము.

నిశాచరాధి నాథులున్ వనేచరు ల్భజింపఁగా
విశాలపుష్పకంబునన్ బ్ర ♦ విష్టుఁడైన జానిచే
దశాననాది మాంసభుగ్వధంబులించుఁ దర్లు నీ
యశఃప్రసాద కౌముదీచ ♦ యంబునెంతు భార్గవీ॥ ౧౦౭

పంచచామరము

వలీముఖేశు ప్రోల నీదు ♦ వాహనంబునిల్పి త ।
ద్విలాసినీ జనంబులన్ బ్ర ♦ వేశపెట్టి సత్కృపా ।
బలీయదృష్టిచే స్వకీయ ♦ పత్తనంబుఁజేర్చి య ।
ప్పాలంతులన్ వరంబులిచ్చి ♦ ప్రోచినావు శ్రీసతీ॥ ౧౦౮

సీ॥ కష్టాలయంబైన కానలో సౌఖ్యముల్ ♦ వదలి సద్భక్తితో
వరునిఁగొల్వ । ననసూయముఖ మహామునికళత్రములచే ♦
ననురాగసహిత పూజనములొందఁ । జెఱనుండి దానవ
శ్రేణీయుతు దశాస్యుఁ ♦ గూల్పించి సురుల గగ్గోలు
మాన్ప । శిఖిఁజొచ్చియుఁ దదీయశిఖలఁగాలక స్వసా ♦
శీల్యమెల్లెడఁ బ్రకాశింపఁజేయ । మరలఁ బతిఁగూడి

వేడ్కతో మనకుఁదోఁప । ధరణిజకె తగునని యయో
ధ్యాపురి ప్రవిష్టవగు నిన్ను వినుతిఁగావించి రఖిల। జాన
పదు లతిభక్తితో శార్ఙ్గిపత్ని॥ ౧౦౯

ఆ॥ కేలుమొగ్గతోడ వ్రాలి యభ్భరతుండు నుతులొనర్చె
వివిధగతుల నీదు । మహిమంబ దెలిసిగాక మఱిదులు వది
నెల నెవరు గౌరవింతు రిట్లు లక్ష్మి॥ ౧౧౦

సీ॥ ప్రఖ్యాతమయ్యె నీప్రబలసౌశీల్యంబు * వరుతో నర
ణ్యాని కరుగునాఁడు । విశదమైపొల్చె నీవిమల ప్రభా
వంబు * మునికోటిచేఁ బూజలెనయునాఁడు । సన్నుతిఁగాంచె
నీసౌభాగ్యగరిమంబు * పతిచే దశాస్యుండు పడిననాఁడు।
తెలిసె నీదివ్యపాతివ్రత్యమహిమంబు * శిఖిఁగాలకుండ
భాసిల్లునాఁడు । కోడలనుటెకాని కులదైవమీవె మా ।
కని సుమిత్ర కోసలాత్మజయును । గాఁగలించి మిమ్ముఁ
గౌరవించిరిగదా । వినుత సూరివారి విభుకుమారి॥ ౧౧౧

సీ॥ రాజ్యాభిలాష నిరఘుఁడైన దశరథ * క్షితినాథుఁ దెగ
టార్చుకిల్బిషంబు । నేదోషములులేని నీమభర్తను నిన్నుఁ
గానకంపిన బృహద్గర్హణంబు । తనయుచే శుశ్రూష
లెనయకుండగఁబాపి * కౌసల్య నేడ్పించి కనినదూఱు।
రామాంఘ్రిసేవావిరహితుఁజేసితివంచు * భరతుండు
దూషింపఁబడిన చింత । తొలఁగె నీదర్శనమున వధూ
మణీ య । టంచుఁ గైకేయి నినుఁ గౌఁగలించి పొగడె।

మంచివారలఁగన్న నశించుఁగాదె । నిఖిలదుర్గుణములు
పయోనిధికుమారి॥ ౧౧౨

సీ॥ పూనీట మంగళస్నానంబుసేయించి ʃ మేలిపావడల నెమ్మే
నుఁదుడిచి । కొమరారుపసిఁడి గింటెముదాల్పఁగాఁజేసి
బెడఁగారు చనుగప్పుతోడఁగనిచ్చి । సౌవర్ణ రత్నభూష
ణములఁగైజేసి ʃ నునుపెన్నెఱులకుఁ బూనూనెరాచి ।
కస్తూరిమిళిత శ్రీఖండంబునెమ్మేన ʃ నలఁది సొంపైన వీవ
నలవిసరి । పూని యష్టాపదాసనాసీనుఁజేసి। నిన్నులాలించి
కౌసల్యకన్నులారఁ । జూచి సౌఖ్యంబుఁగాంచె యశోని
ధాన । కమల నిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౧౩

సీ॥ చలిపుట్టెననుదాఁక స్నానంబుపన్నీటఁ ʃ జేయించి మైతేమ
బాయఁజేసి । వలదు చాలనుదాఁక వెలజెప్పరానిక ʃ డాని
చీరలవారిగానొసంగి । కడుపుబ్బెననుదాఁకఁ గమనీయ
ఘృతపాయ ʃ సాపూప సహితలేహములువెట్టి । మోవలే
మనుదాఁక జీవరత్నాన్విత ʃ గాంగేయభూషణౌఘంబు
లిచ్చి । గౌరవించెఁగేశకాంతామణులనోలి । రామచంద్ర
జనని నీమనఃకు। శేశయంబు సంతసించుటకే కదా। వినుత
సూరివారి విభుకుమారి॥ ౧౧౪

సీ॥ వర్షావసరవారి వాహంబునఁజెలఁగు ʃ భాస్వచ్ఛతహ్రాద
ప్రతతియనఁగ । లాలిత్యశక్రోపలంబుపైవిలసిల్లు ʃ భవ్య
చామీకరప్రతిమ యనఁగ । నంజనాహార్యమందతికాంతి
భాసిల్లు ʃ రమణీతర పద్మరాగమనంగఁ । ఫలితరసాల

ప్రబల మహీరుహమున § రాణనొప్పారు కీరంబనంగ ।
భర్తయైనరామభద్రాంక మెక్కి ప । ట్టాభిషిక్తవైనశోభఁ
గాంచి । యెల్లలోకములుమహోల్లాసమొందెనో। వినుత
సూరివారి విభుకుమారి॥ ౧౧౫

సీ॥ మున్ను రత్నాకరంబిన్నాతిపితయౌట § వెలలేనిమాని
కంబులులభించెఁ । దొరి నీఁగిరమాసీమ తోఁబుట్టువై
యుంట § మితిలేని వస్త్రసంతతులుగలిగె । సీతాభిధా
నమిా చెల్వప్రాపించుట § లహింత్య పూర్ణభోజనములబ్బె।
వసుమతీదేవి యీవామాజననియౌట § నతిశయ స్వాప
తేయంబు దొరకె । మనకనుచు మార్గణులు వేడుకొని
రమోఘ । వాక్యములజానియగు రఘూద్వహునియంక।
పాళిఁబట్టాభిషిక్తవై క్రాలునిన్నుఁ । గమలనిధిపుత్త్రి నిఖిల
లోకజనయిత్రి॥ ౧౧౬

సీ॥ పూపరేకంటుతోఁబోరాడఁగానేర్చు § కమనీయకాంతిచే
ఘనతఁజెంది । తలఁపురాయిగలట్టి బలియునైనఁ గరంచు ♦
భూరిప్రభావంబుచే రహించి । పైఁడిరాయని డీలుపడఁ
జేయఁజాలు వి ♦ స్తారమూల్యంబుచేఁ బేరుగాంచి । విస
దారిదొరనైన విసుమానమొందించు ♦ వరమహిమంబుచే
వన్నెమిాఱి । వెలయుమణిసరంబు విభుఁడు నీకీయఁ ద।
దాక్షఁజెంది యంజనాత్మజునకొసంగినట్టి నీవిశాలానుకం
పార। సమ్ము ప్రోచుఁగాత మమ్ములక్ష్మి॥ ౧౧౭

సీ॥ పులుకాసి పులుఁగెంత పొలుపైనమాటలు, నేర్చునో కనుము నానేర్పుకొలఁది। కలహంసమెంత శృంగారయానంబుతోఁ ౯ జెలఁగెనో కనుము నాశిక్షవలనఁ। గాలజ్ఞమెంత ప్రాగ్భారమాధురితోడఁ ౯ బాడెనో వినుము మత్పాటవమున। నట్టువపులుఁగెంత నాడెంబుగా నాట్య ౯ మాడెనో కనుము మదాదరమున । నని నిజేశుఁడైన యారామచంద్రుని । సరసవాక్యములఁ బ్రశస్తమోద । మందఁజేసితివి మహానురాగంబుచే । వినుతసూరి వారి విభుకుమారి॥ ౧౧౮

సీ॥ సౌరభ్యయుద్జలస్నానంబుసేయించి ౯ లలితచేలముల నలంకరించి । నవమణీమయభూషణంబులఁగైజేసి ౯ దివ్యోదనముల సంతృప్తిపరచి । తతహంసతూలికా తల్పంబునందుంచి ౯ తనువున భవ్యచందనముపూసి । కర్పూరముఖవస్తుకలితవీటియొసంగి ౯ పరిమళతైలంబుఁ గురులనలఁది । జాసమైన రామచంద్రుని కత్యంత । మోదమొసంగినట్టి నీదు పాతి। వ్రత్యమాత్మలో నపారభక్తి నుతింతు। వినుత సూరివారి విభుకుమారి॥ ౧౧౯

సీ॥ బహువిధచ్ఛిద్రప్రభవకారణంబైన ౯ రాజ్యసంబంధభారమువహించి । సర్వసామంతరాజన్యాళి వినిపించు ౯ విజ్ఞాపనములచే విసుగుజెంది । ప్రబలసత్యాసత్య పరిశోధనమొనర్చి ౯ జనులనేలెడు కార్యమున మునింగి । మార్గణసేవకామాత్యాది స్వాశ్రిత ౯ రింఛోళివాంఛిత శ్రీలొసంగి । అహరహంబును నాయాసమందు రామ। చంద్రుని

మనంబు దర్శనస్పర్శనముల । తేర్చి యానందవారాశిఁ
దేల్తుగాదె । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౨౦

సీ॥ కరణత్రయముచే ని ✻ తరమెఱుంగక మహారూఢిఁగా
వించు శుశ్రూషవలన । మధుసుధానికాశ మాధుర్య
యుక్తమై ✻ తనరుమంజులభాషితములవలనఁ । దీవ్రప్రా
గ్భారపాతివ్రత్యమునకు ని ✻ ధానమౌ బలుచక్కఁదన
మువలన । శాస్త్రీయసంభోగసౌఖ్యంబునకు నగా ✻ రం
బైన శృంగారరసమువలన । నిన్ను మెచ్చి స్వాంతనీరేజ
మొగినిచ్చి । నీమనోహరుఁడు రామవిభుఁడు । బాళి
మీఱఁ జాలలాలించి వివశుఁడయ్యె । వినుతసూరివారి
విభుకుమారి॥ ౧౨౧

సీ॥ త్వత్పాదతలబాంధవత్వంబుఁగాంక్షించి ✻ బహుళతామ్ర
ములైన పల్లవములు । భవదందపరిమళప్రాయంబుగా
నెంచి ✻ వికసించియున్న నవ్యకుసుమములు । భవదీయ
మంజుగాత్రవిధ మొందఁగ నెంచి ✻ ప్రాజ్యకోమలములై
ప్రబలు లతలు । తావగీనవచోమృతనిభంబుగాఁగోరి ✻
పక్వమైతోరంగు సత్ఫలరసములు। గల మహీరుహపాళిచే
లలితమైన । నిష్కుటంబుల శ్రీరామునికి ముదంబు ।
గలుగఁ గ్రీడించి సేవింతుకాదె మున్నుఁ। గమలనిధిపుత్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౧౨౨

సీ॥ ప్రేమ నీదాడిమీబీజముల్కాంతునే। యింతి నీరదపంక్తి
నెనయవేని । బలువేడ్కనీదొండపండ్లులెక్కింతునే ✻

పొలఁతి నీకెమ్మోవిఁ బోలవేని । కూర్మి నీచిగురుటాకులఁ జా
యఁ జూతునే యువిద నీవ్రేళ్లతీరొందవేని । మొనసి
యీసంపెంగననలఁ గాసింతునే పడఁతి నీముకుపోల్కిఁ
బడయవేని । యనుచు శ్రీరామచంద్రుఁ డుద్యానవనుల
నిన్నరసి గారవింపంగ నెన్నరాని । మోదమున విహరిం
తువు కాదె మున్నుఁ । గమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౧౨౩

సీ॥ రమణి నీమధురస్వరం బాలకింపఁ ♦ గన్నెఱ్ఱనయ్యెఁ బిక
ములకెల్లఁ । దన్వి నీలోచనద్వయము వీక్షింపఁగ ♦ నలుక
హెచ్చయ్యె జింకలకునెల్ల । భూజాత నీరోమరాజిఁ గాం
చినయంత ♦ రోఁద లెక్కువయ్యెఁ దుమ్మెదలకెల్ల । విమ
లాంగి భవదీయవేణి నిరీక్షింప ♦ నూర్పువచ్చె నల్లత్రా
చులకునెల్లఁ । తమకుసాటివారు తమకంటె హెచ్చైన
భూతముల కసూయ పొడముఁ గాదె । యనుచు రాఘవుండు
వని నిన్నులాలించు విధము సన్నుతింతు విష్ణుపత్ని॥ ౧౨౪

సీ॥ నెమలిపిండిదిగో నాట్యమొనర్చెఁ గంటె నీ ♦ జడఁ గాంచి
వెనుమబ్బు పొడమెనంచుఁ । జిలుకబారిదిగో యాచించె
వీక్షించితే ♦ నీమోవి దొండపండేమొ యనుచుఁ । దేనె
తిండుల పౌజిదిగో వ్రాలెఁ గాంచితే ♦ భవదీయ వద
నంబు పద్మమనుచుఁ । గెంపుకంటులులు పరికించెఁ జూచితె
భవ ♦ ల్లలితాంగుళులు కిసలయములంచుఁ । జెలువసంపద
గలవారిఁ జేరుటరుదె । బంధువులటంచు శ్రీ రఘు

ప్రభుఁడు నిన్నుఁ। దోఁటలందున లాలించుమాట లాత్మ। వృజినములు వాయ వినుతింతు విష్ణుపత్ని॥ ౧౨౫

సీ॥ తరుణి నీయధరామృతంబుగ్రోలకమున్న ♦ నీ మరందమున కాసింపు చుందుఁ। దన్వితావక పయోధరములొందక మున్న ♦ యీనవగుత్తు లెంతోనుతింతు। తన్మాపుత్రి నీదు భుజములుగాంచకమున్న ♦ యీపూలసరుల కెంతేని వలతు। సాధ్వీభవత్తనూ స్పర్శమొందకమున్న యీరమ్యాలతల నే గారవింతు।గాని యిపుడు వీనిపైనంత స్నేహంబు। కలుగదంచు నిన్నుఁ గౌఁగలించి।రాముఁడాడినట్టి ప్రేమానులాపంబు। లాత్మ సన్నుతింతు నబ్జనిలయ॥ ౧౨౬

సీ॥ తల్లీ భవత్పదద్వయముతో సరిరాక ♦ పంకమొందిన వరాబ్జములఁగాంచి। జనని త్వన్మందగమనరీతి కెనగాక ♦ వెలవెలఁబాఱుహంసలఁదలంచి। మాత నీనేత్రయుగ్మము సాటిగాలేక ♦ కన్నుమూయని ఝషౌఘంబునెన్ని। జనయిత్రి నీశిరోజములఁ బోలఁగలేక ♦ రొదలొనరించు తుమ్మెదలఁజూచి। చాల నవ్వుచు శ్రీరామచంద్రవిభునిఁ। గూడి కాసారములజలక్రీడసల్పు।నీమహావైభవంబువర్ణింపఁ దరమె। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౨౭

శా॥ నీరంబందున నీవు నిల్చి వెసఁబా ♦ నీయంబుఁ బైఁజల్లఁగాఁ। దీరస్థుఁడగు రాఘవుఁడలసి యిం♦తీ! యోడితిన్ నన్నుఁ గా। సారంబందునఁ జేరనీయవె యనన్ ♦

జాలించి ప్రాణేశ్వరా । రారమ్మంచుఁ గరంబువట్టిన
యొయ్యా ♦ రం బెన్నెదఁ. భార్గవీ॥ ౧౨౮

సీ॥ మొసళులున్నవటంచు వ్యసనమొందకుము త్వ ♦ త్ప్రసూ
తాయుగళికీడిపాఱఁగాన । శఫరముల్కలవంచు శంకింప
కుము నీక ♦ నులతోడ సరిరాక తొలఁగెఁగానఁ। దామే
ళ్లు గలవంచుఁ దడియఁబోకుము నీదు ♦ మేగాళ్ల కెనగాక
దాఁగెఁగాన। భృంగముల్కలవంచు భీతిల్లకుము నీ కు ♦
రుల నెంచితమ్ముల నిలిచెఁగాన । రమ్మటంచు నిన్ను
రాముండు కొలఁకులఁజేర్చి సలిల కేళి సేయువేళఁ। దావకాస్య
మునఁబొదలుహాసము మదీయ । పాతకంబు లడంచుఁగాత
లక్ష్మి॥ ౧౨౯

సీ॥ జలజాక్షి నీపాదతలసన్నికాశమై ♦ కొమరారు రక్తోత్ప
లములఁ బొదలి । జనకనందన నీభుజద్వంద్వతుల్యమై ♦
సరవిభాసిల్లు బిసములనొంది । కనకాంగి తావకేక్షణ
యుగప్రాయమై ♦ రాణించు నిందవరములమించి। భూపుత్రి
త్వత్తనూసౌరభ్యయుతమై ప్ర♦కాశించు సౌగంధికములఁ
గాంచి । నాకు నీకు ముదముసేకూర్చు నీసరో । వరము
జూడుమన్న వరుని రామచంద్రుఁగూడి వేడ్క జలకేళి
సల్పు నీ । విభవమొంతునోజ విష్ణుపత్ని॥ ౧౩౦

సీ॥ ననబోడి నీకుత్తుకనుబోలి తనలోనఁ ♦ దావలంబొందు
చిందములఁబ్రోచి । యెలనాగ నీదుపాలిండ్లతో నుద్దిమై ♦
రవణిల్లు మేటిజక్కవల నేలి । తెలిగంటి నీపెన్నెఱుల

తోడ సాటియై ♦ పొలుపొందు నాచుతీవలను బెంచి ।
పడఁతుకమిన్న నీనడకకొంచెము నేర్చి ♦ చెలువొందు
తూఁడుతిండులను సాకి । కొలఁకురాణించెఁ గనుగొంటె
కలువకంటి । యనెడు రాముని కైదండఁగొనుచు నీటఁ ।
దోడచానలతోడి నీరాడు నీదు । వైభవంబెంతు నో సరి
ద్వారకుమారి॥ ౧౩౧

సీ॥ చెవుల కింపుగఁగూయు చిగురాకుదిండులు ♦ బెరసినట్టు
వసేయు పురిపులుఁగులు । లలిఁ దేనెలొలుకంగఁబలుకు
చక్కెరదిండ్లు ♦ గునగున దిరుగాడు గువ్వగములు । కనుల
పండువుసేయఁగల పాలపిట్టలు ♦ పర్వ బారులుదీరు పల్ల
టీలు । పన్నీటికాల్వలఁబరఁగు రాయంచలు ♦ లెస్సనా
డెడు కన్నె లేడిగుములు । గలిగిపొలుచుమాడువులయందు
రాతిరి । వేళ రామచంద్రు వివిధగతుల । నుపచరించి
మోదమొందఁజేసితిగదా । వినుతసూరివారి విభుకుమారి॥

సీ॥ ఈ రసాలఫలంబు లారగించితివేని ♦ గొనబారు కెమ్మోవి
గ్రోలనిత్తు । నీలడ్డుకము కొంచెమేని మెక్కితివేని ♦
యొరిమఁ జందురుకూన లుంప నిత్తు । నీయపూపములు
ప్రేమించి పాపడితేని ♦ కౌఁగలించుట కధికారమిత్తు ।
నీసితామిశ్రీకూర్చిక భుజించితివేని ♦ చేయి చెక్కుల
మీఁద వేయనిత్తుఁ । గాని లేకున్న వలదని కౌసలేయు ।
సరసభాషల నానందభరితుఁ జేసి । భూరిభక్తి నిశలనుప
భుక్తులిడెడు। నీవిలాసంబులు నుతింతు శ్రీవధూటి॥ ౧౩౩

సీ॥ చాగిల్లువారి దోషమువాపి రక్షించు ♦ తావకాంఘ్రులకు
మదంకపాళి । పరకామినీ పరంపరలకబ్బని నీభు ♦ జాంత

రముకు మత్కుచద్వయంబు । వైరులఁద్రుంచి సేవకభ
యంబులువాపు శ్రీబాహాద్వయికి నుపగూహనంబు ।
సత్యవాక్యములకాశ్రయమగు త్వదాననాంభోజాతమున
కుఁ గర్పూరవీటి । కరములర్పింతుఁ గైకొమ్ముకౌసలేయ ।
యనుచు నిశలందుఁ బ్రాణేశ్వరుని మహాను । రాగమునఁ
బొంగఁజేయు నీరమ్యశీల । మాత్మలోఁ బలఁ జింతింతు
నబ్జనిలయ॥ ౧౩౪

సీ॥ వింట నాకర్షించి వెంటనే వితసేయఁ ♦ బరశురాముని
బాహుబలముగాదు । పెనుకోలఁ గేలఁగైకొని ప్రయో
గించి బల్వడిఁదీయ వాలిజీవంబుగాదు । కన్నెఱ్ఱఁజేసి
సింగాణిచే బెదరించి దాఁటిపోవంగ సంద్రంబుగాదు ।
నిశితశిలీముఖానీకంబుఁ బచరించి చెండాడ రాకాసిపిండు
గాదు । మత్సహాయంబు లేక మన్మథునిఁ గెల్వఁ । దరమె
నీకని శ్రీరఘూద్వహునిఁ గేలి. । సల్పుతావకమృదు
వచస్సమితి మాకు । సిరులొసఁగుఁగాత దుగ్ధసాగర
కుమారి॥ ౧౩౫

సీ॥ సాధ్వీత్వదంగభాస్వర సువర్ణాప్తిచే♦ దారిద్ర్య లేశ ఖేదంబు
లేక । సఖియ త్వద్దరహాసచంద్రికాలబ్ధిచే ♦ సుంతైన
సంతాప చింత లేక । తరుణి త్వత్సుగుణ చింతామణి
ప్రాప్తిచేఁ ♦ దలఁపులో నేకొఱంతయును లేక । భామ
త్వద్వక్షోజపర్వతాశ్రయముచేఁ గుసుమాస్త్రరోపసాధ్వ
సము లేక । కాలమును ద్రోయుచుంటి సౌఖ్యముగ ననుచు ।
రాముఁడు వచించువేళఁ దత్స్వామి మేనవ్రాలి కౌఁగిటఁ
జేర్చు నీవైభవంబు । సన్నుతించెద నోసరోజాత నిలయ॥

సీ॥ కొలుపుకూటంబులోపలఁ బవళ్లరిగిన ♦ వింతలెల్ల వచించి కొంతసేపుఁ। జిననాఁడుతానొనర్చిన మేటిచెయ్వులు ♦ కూర్మి వక్కాణించి కొంతసేపుఁ। గలనిలోఁబాల దిండిగములఁ గూల్చిన స్వవి ♦ క్రాంతి నొద్దికఁ దెల్పి కొంతసేపు।హాస్యశృంగారశాంతాది రసంబులు ♦ కురియ మేలములాడి కొంతసేపు। రామవిభుఁడు నిన్నుఁ బ్రేమతో లాలింప। నమ్మహాత్మశయ్య నెమ్మి నిలిచి। సౌఖ్యమొందినట్టి సచ్ఛీలమెద నెంతు।వినుతసూరివారివిభుకుమారి॥ ౧౩౭

సీ॥ తల్పంబుమృదువా నీతనువుమార్దవమొ నేఁ ♦ బరికింపవలెనంచుఁ బైనవ్రాలి। తలయంపి సుఖమొత్వ దలఘుపాణి సుఖంబా ♦ చర్చింతునంచు శీర్షంబుమోపి। లడ్వముతీపా త్వల్లలితాధరముతీపా ♦ చవిఁ జూడనిమ్మంచుఁ దివిరియాని। ముకురములొ్సంపా తావకగండములు సొంపా ♦ మోమిట్లుదెమ్మంచు ముద్దులాడి। పులకలెగయంగ శ్రీరామునలరఁజేయు। నీదు చాతుర్యమును మహాహ్లాదమొప్ప। సన్నుతించెదనమ్మ విషాదమడఁగ। గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౩౮

సీ॥ నిరుడురాలిన ధాన్యనికరంబు మొలతెంచి ♦ పొలములఁ గుంటకుఁ బుట్లుపండెఁ। బాఁడియావుల లేఁగదూడలు కుడుచుచో ♦ స్రవియించు పాలు కాలువలుగట్టెఁ। బజలరాపిడి రాజపథములఁ బడి నట్టి ♦ జాళువాపసిఁడి రజంబుహెచ్చెఁ। దెవులుగొంటులుగాక తవులు లేములు లేక ♦ యనిశంబు నరులెల్ల హాయిమనిరి। సిరులమీఱిన సాకేత

పురమునందు। రామచంద్రునిఁగూడి గారాబమొప్ప నీవు
కాపురమొనరించు సామిఁదల్లి। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౩౯

సీ॥ విత్తార్థులనుఁబ్రోవ వెదకు దాతలెకాని ♦ చెయిసాచు
మార్గణశ్రేణిలేక। ప్రజలచే సౌఖ్యంబుపడయు ధన్యులె
కాని ♦ యనపత్యులై కుందు జనులులేక। వేదార్థములు
విన్నవించుశూరులెకాని ♦ వైధేయులైనట్టివారులేక। సత్ర
నిర్మాణ దీక్షాసంయుతులెకాని ♦ యతులాశ నాయా
కలితులు లేక। పాపరతులులేక ప్రబలరోగులులేక।
విధవలెందులేక వ్యధలులేక। సరవిసొంపుగాంచె సాకేత
పురలక్ష్మి। వినుతసూరివారి విభుకుమారి॥ ౧౪౦

సీ॥ దరదంబులైన రోదనశబ్దములు లేక ♦ సన్మంగళారావ
చయముగల్గి। మలినశ్మశానధూమప్రపంచము లేక ♦
మఖశాలలఁ దగు ధూమమునఁ బ్రబలి। కుహనప్రతోళీ
కలహము లెన్నఁడు లేక ♦ తాత్వికశాస్త్రవాదముల
బలిసి। భీకరోద్వేల దుర్భిక్ష మించుక లేక ♦ బహువిధ
భోగసంపదల మీఱి। యుంట సాకేతపురలక్ష్మి యొప్పె
జాని। సహితమై పొల్పు నీనివాసమునఁ జేసి। తల్లి నీవుం
డుచో సంపదలకుఁ దఱుగ। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౪౧

సీ॥ పైఁడిచూలాలు ప్రాగ్భారమోదముఁగాంచి ♦ గనుల
మూలమున బంగారమీని। కమలాకరము తరంగపరం
పరలచేతఁ ♦ దటములయందు రత్నములువైచి। సుర
ధేనువర్జునీ స్తోమంబునంజొచ్చి ♦ గదజరాహరణ దుగ్ధ

ములుకురిసి । కల్పపాదపమనోకహములందు వసించి ♦
వాంఛితానేకసంపదలొసంగి । జానపదులఁ బ్రోచె సాకే
తపురి రామ । చంద్రుఁగూడి నీవు సౌఖ్యమొందు ♦ సవ
సరమున నీకటాక్షామృతంబుచే । వినుతసూరివారి విభుకు
మారి॥ ౧౪౨

తే॥ విష్ణుదేవుండు శ్రీరామవిభుఁడుగాఁగఁ । దల్లి నీవును సీతా
వతారమొంది । యతని సేవింపఁ బావనమై జగంబు ।
లలరె మీపాదరజముచే నాదిలక్ష్మి॥ ౧౪౩

తే॥ తల్లిదండ్రులు వివిధబాధలకు నోర్చి । ధనము సేకూర్చి
బిడ్డలమనుచుపోల్కి । జగములనుఁ బ్రోవ నీవు నీజాని
వడిన । కష్టముల నెన్నఁదరమె సాగరకుమారి॥ ౧౪౪

సీ॥ సాధ్వీమణుల మనస్సంశయంబులు దీఱె ✤ సకలాదితేయ
కష్టములు మాఱెఁ । బారికాంక్షుల తపఃఫలములు నెఱ
వేఱె ✤ నాశరానీకాన్వయంబులాఱె । హేళీందువంశం
బులోలిఁ గీర్తులమీఱెఁ ✤ బ్రాబల్యమైన భూభరము
తాఱెఁ । గానచరుల నిక్కపుఁగోర్కు లీడేఱె ✤ నర
సమూహము వృజినముల దూఱె। నీవు సీతవై జనించిన
కతమున । నింతమంది కిన్నిసంతసంబు । లొదవెఁగాని
లేక పొదలునే సౌఖ్యముల్ । వినుత సూరివారి విభుకు
మారి॥ ౧౪౫

మ॥ క్రతుభుగ్ద్వేషణవంశనాశనకరీ ✤ గాధాఘువారిత్తరీ ।
శతమన్యూపలనీలరమ్యకబరీ ✤ సామీరిక్షేమంకరీ ।
శతపత్రాప్తకులాధిరాట్సహచరీ ✤ శశ్వన్మణీశక్వరీ ।
శ్రితమందారతరూ జగచ్ఛుభకరీ ✤ సీతా రమాసుందరీ॥

సీ॥ తండ్రిపేరిటి నేలతాల్పుగాదిలిబిడ్డ ఽ కల్వాలవిందు వంగడ
పుసొమ్ము । బంతితేరులతేనిపట్టి ముద్దులగుమ్మ ఽ పెను
బత్తిగల లక్కుమనునివేల్ప । వినుచూలిచూలిలో వెలయు
నీవులచెట్టు ఽ తపసికన్నాకు డెందములపంట । పైఁడిచూ
లాలి యబ్బాపునెయ్యపుఁగూన ఽ చాలుపేరిటి చాన
యూలువుగని । కనికరంబులతిట్ట నిక్కంపునట్ట । పున్నె
పుబిడారమేల్గొనంబులకొటార । కలిమిజవరాల లేములు
డులుచువాల । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి ౧౭౭

క॥ సూరిసుత్యగుణాలయ । క్షీరోదతనూజ భక్తచిత్తకలుష
వి । స్తారధ్వాంతనివారణ । కారణపాదాంగుళీనఖర
కరలక్ష్మీ॥ ౧౭౮

ఇది శ్రీసీతావల్లభప్రసాద సమాసాదిత కవితాప్రవీణ
వేదాలసీతారామాచార్యకృపాలబ్ధమంత్రరత్నానుసంధాన
పవిత్రాంతరంగ నిఖిలదుర్మత శిలోచ్చయదంభోళిభూత
సముద్రాల లక్ష్మణాచార్యానుగ్రహ బోధిత
విశిష్టాద్వైత రహస్యార్థ ధురంధర శఠగోప
యతిరాడ్వర వరయోగి ప్రభృతి పూర్వా
చార్యచరణసరోజ భ్రమరాయమాన
మొవ్వవంశతిలక కృపార్యకృష్ణాంబా
తనూజ శ్రీవైష్ణవిధేయ వేంకటదాస
నామధేయ ప్రణీతంబైన
లక్ష్మీస్తవంబు నందు
ప్రథమప్రకరణము
సంపూర్ణము.

శ్రీమతే రామానుజాయనమః.

లక్ష్మీస్తవము

ద్వితీయ ప్రకరణము.

క॥ శ్రీ నీలాధరణీల। క్ష్మీనాథ సరోరుహాక్ష శ్రితజనసంఘా। ధీన మధుకైటభాంతక । మానివరేణ్యా దితేయ మానిత చరణా॥ ౧

తే॥ అఖిలలోకైకనాథ నీకన్నిగతులఁ। బ్రాణనిభమైన లక్ష్మీ ప్రభావమోలి। నాకుఁదోఁచినయంత విన్నపమొనర్తు। బడిఁదనుత్రాణములు వేయిపగులవినుము॥ ౨

క॥ నీ రమణుఁ డాలకింపఁగ। నీరుక్మిణ్యాకృతి నిసునిశ్చల భక్తిన్। బేరుకొనుచున్నవాఁడను। గారాబముతోడ వినుము కంధికుమారీ॥ ౩

మ॥ ధరణీభార నివారణార్థముగ దైత్యధ్వంసిమున్దేవకీ। వర పుత్రుఁడయి కృష్ణనామమునఁ దా,వర్ధిల్లుచుండంగ నా। సరసీజాక్షుని సేవఁగోరి విపులోత్సాహంబుతో భీష్మకే। శ్వరు గేహంబున రుక్మిణీమణి యనన్, జన్మించితౌ భార్గవీ॥ ౪

సీ॥ సమధికోదన్యావిషాదపీడితునకు, మరుభూమి నమృతంబు దొరకినట్లు। సంతతాధిక బుభుక్షాపీడితునక పూ,

పాన్వీత మృష్టాన్నమమరినట్లు । నక్షీణరోగదోషార్తి సం
యుక్త, చిత్తునకు ముందశ్వులు తోఁచినట్లు । దారిద్ర్య
దుఃఖసంతప్తుని పెరటిలోఁ, బెన్నిధానంబు కన్పించినట్లు ।
తన నికేతనమున జననమొందిన నిన్నుఁ । గాంచి భీష్మ
కుఁడు గణించరాని । మోదమొందెఁగాదె మునివంద్య ౫
పదపద్మ । వినుతసూరివారి విభుకుమారి॥

సీ॥ పూర్వజన్మ సహస్ర పుణ్యఫలంబు లి, బ్బాలికాకృతినిఁ
జూపట్టె ననుచు । దవశిఖాప్రాయమై తల్లడిల్లఁగఁ జేయు,
చింతాపరంపరల్చెంగెననుచుఁ । బారినేకవింశతి పురుషాం
తరములవా,రును సద్గతులకు వేజనుదురనుచు । వివిధ
లోపములచే వేధించు ప్రారబ్ధకర్మముల్ నేటితోఁ గడచె
ననుచు । సంతసించె నీదు జననవేళల భీష్మ । కావనీశ్వ
రుఁడు హృదంబుజమునఁ । గల్గు టరుదె నీవుగలచోట
మోదంబు । వినుతసూరివారి విభుకుమారి॥ ౬

సీ॥ వాతూలతుల్యవిఖ్యాపజవాశ్వ స, హస్రంబు త్వత్సంభ
వాహమందు । నాథకోదస్యప్రదాపీనయుగ్గవీ, పాలిజా
తశౌచకాలమందుఁ । ప్రబల శిలోచ్చయప్రాయమత్తేభ
వ్ర, జసమునామకరణ ఘస్రంబునందుఁ । దపనీయ నూత్న
రత్నఘటికాలంకార, చయమన్నప్రాశనసమందుఁ । దాన
కీనశుభ విధానమాలోచించి । యిచ్చె భీష్మకుఁడు
మహీసురులకు । నీవుగల్గుచోట నీవులుగల్గవే । వినుత ౭
సూరివారి విభుకుమారి॥

సీ॥ నిక్కువీనులజక్కి ధిక్కరింపఁగఁజాలు, సద్వ్యంజనోపేత
సైంధవములు । చౌదంతి నెదిరించి చౌకసేయఁగనోపు,
బంధురోత్తమగంధసింధురములు । పెనునేల తాల్పులో
యనఁ జూపఱకుఁదోఁచు స్వర్ణనిర్మిత మహాస్యందన
ములు । సత్తితాలుపునైన సమరరంగమునందుఁ, దవిలి
మాఱ్కొనెడు పాదాతికాళి । భీష్మకాలయమునఁ బెరిగ
నూఱంత ల । క్కజముమీఱ తోఁటెకంబెనీవు । కనికరంబు
తోడ జనియించుటనుఁ జేసి । వినుతసూరివారి విభుకుమారి॥

సీ॥ ప్రత్యహంబు సహస్రవాహముల్ వెచ్చించి, ననుధాన్య
శాలలూనంబులేక । బడిలక్ష లవ్వనీపకులకిచ్చిన మహా,
త్తర ధనాగారముల్ తఱుగులేక । ద్విజపుంగవులకెన్ని
ధేనువులొసఁగినఁ బసుల కొట్టములు లోపంబులేక ।
ప్రియమిత్రులకు నెన్ని హయములిచ్చిన బృహన్మందురా
నీకము ల్సందులేక । పెంపుగాంచెఁగాదె భీష్మకావని
నాథురాజ్యమందు లోకపూజ్యురాల । వైన నీవు బాలవై
చరించెడువేళ । వినుతసూరివారి విభుకుమారి॥

సీ॥ సంతోషమునఁ బాఠశాల కేగిననాఁడె, యఖిల విద్యోప
యోగాక్షరములు । దివసాష్టకంబు నతిక్రమింపకమున్న,
నిఖిలవర్ణాదిగుణితవిధంబు । క్రమమొప్ప మాస షట్కము
గతింపకమున్న, కృత్య నిఘంటువుల్ కృతిశతములు ।
నేకహాయనకాల మేగకమున్న శిక్షావ్యాకరణ ముఖ
శాస్త్రసమితి । నీవు సులభరీతి నేర్చుటఁగని యుపాధ్యా

యుం డాత్మ సద్భుతంబు జెంది । లోకమాతవంచు లోలోన
ధ్యానించె।వినుతసూరివారి విభుకుమారి॥ ౧౦

శా॥ వస్త్రాలాపముఁబొల్లవుచ్చి నినుగర్వధ్వాంతప్రాగ్భార
సం । దీప్తుండౌ శిశుపాలు కిత్తునని యుద్దేశించు స్వీయా
గ్రజా । వాప్తాభీష్టమెఱింగి కూడదనుచున్, వాదించి లో
కత్రయ । వ్యాప్తోదార యశోనిధాను హరినిన్, వాంఛిం
చితౌ భార్గవీ॥ ౧౧

ఉ॥ రీతు లలంకృతులు ధ్వనులు, వృత్తులు శయ్యలు పాక
ముల్ రసా । స్వీత గభీరభావములు, పేశలమాధురి
శబ్దగుంభన । ఖ్యాతములైన వాక్యములు, గల్గఁగ లేఖ
లిఖించి గోపికా । నేతకుఁ బంపినావుగద, నిర్మలభక్తి
ఫలింప భార్గవీ॥ ౧౨

శా॥ యుష్మల్లేఖ గ్రహించి తూర్ణమద్విజా, త్యుత్తంసుం
డేతెంచి యా।యుష్మంతుండవుకమ్మటంచు భవదీ, యో
ద్దేశమున్ దెల్ప నా । శుష్మాధఃకృత హేళిపీతకనకాం,సుం
డైన కృష్ణుండు కా । మోష్మాధిక్యశమంబుగల్గునని పె,
ల్లుప్పొంగెఁ బో భార్గవీ॥ ౧౩

మ॥ కరు లశ్వంబులు పాఁడియావులు మహాంగంబుల్ బృహ
ద్వస్త్రయు । క్పరిధానంబులు శాతకుంభమయశుం,భద్భూ
షణంబుల్ మణుల్ హరిచేఁగాంచెను భూసురుండు భవదీ
యాజ్ఞాని బద్ధాత్మబం । ధురుఁడై లేఖ నొసంగుమాత్రి
మున నెం,తో చిత్రమా భార్గవీ॥ ౧౪

సీ॥ పరిజనంబులువచ్చి పనియేమి మాకన్నఁ, జను డిండ్లకను
చుఁ జేసన్నఁబనిచి । వివిధభూపులువచ్చి విన్నపమ్ము
లొనర్ప, సమయంబుగాదంచు సాగనంపి। బహువనీపకులు
కైవారంబులొనరింప, నర్థాధికారుల కప్పగించి । శాస్త్ర
వేత్తలు సత్ప్రసంగముల్సేయంగఁ, దరిచూచి రమ్మంచుఁ
దగ విధించి । తావకాజ్ఞనెనసి చన్న ధరణీసురుని । తో
విదర్భకు శ్రీకృష్ణదేవుఁ డధిక । మోదమునవచ్చె నీ
లేఖ నాదరించి । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥

చ॥ హరిఁ గొనివచ్చినాఁడ నని, నంత మదీయ నరేంద్రపుత్రి
వి । స్తర ధనరాసులిచ్చునని, దగ్గఁటితెల్పు యధార్థవర్ణ
భూ । సురున కపాంగ ద్రవ్యమిడి, సొమ్ములొసంగక
సొమ్మునంగ న । న్నరుఁడు భవత్ప్రభావము మనంబున
నారయ కేఁగ భార్గవీ॥ ౧౬

సీ॥ జ్యేష్ఠావధూశ్రేష్ఠ ప్రష్ఠాహి యననొప్పు, రాణి గీర్వా
ణాలివేణియయ్యె । శీతావాతాతపాన్వితమై పసలేని,
గీముసుత్రాము నుద్ధామమయ్యె। నోదనాచ్ఛాదనామోద
విరహితులై, సుతులలంకృతసమేత తనులైరి । యావ
సాభావశుష్కావయంబులై, మాహాసమూహ ముత్సా
హమొందె । ద్విజునిస్వస్థానమందు నీదివ్యకరుణఁ । గాంచి
తానేగి చూచిన కాలమందుఁ । దావకపదారవింద చిం
తనులు పొంద । రాని సుఖమున్నదే రతీజాని జననీ॥ ౧౭

సీ॥ కమనీయతరసమాకర్షిపదార్థ బృం, దంబుచే నుద్వర్తనం
బొనర్చి । క్వథితసుగంధసంకలిత ప్రసన్నోదకముల
నాప్లావంబుఁ గాంచఁజేసి । తప్తగాంగేయసూత్రస్యూతి
సంకరా, మూల్య దుకూలమిమ్ముల ధరించి । కస్తూరి
హిమవాలుకాఘీరగంధసా, రాదిచార్చిక్యంబు లమరఁ
బూసి । లలితమండనము లలంకరించి ధరామ । రాంగ
నాళి నిన్ను నధికప్రేమ । వధువుసేయు నాటి వైభంబెద
సన్ను । తింతు భక్తితో రతిపతి జనని॥ ౧౮

సీ॥ పెనుదేవళమునఁగోగన దమాల్యముఁగాంచి, తరసాళఁ
గొన్న కుక్కురమనంగఁ। గెంపురాగనియాథకీబీజమంచుఁ
దత్తరపడు చరణాయుధంబనంగ । ఖర్జూరచషకమక్క
ఱఁబసాదంబంచుఁ గైకొననెంచు మాకళియనంగ । గృహ
మణినొగి నిరీక్షించి కులోచితోదనమంచు డాయు పతం
గమనఁగ। నేలతాల్పుమూఁక నీసోయగంబుఁ జే। రాసఁ
జూడ వారి నీసడించి। హారికిదక్కితివిసితాభ్రమిశ్రితమైన।
గంధసారమట్లు కంధిపుత్రి॥ ౧౯

శా॥ ఈకన్యామణికమ్మురారి తగునా, వృష్ణ్యన్వయస్వామికీ।
రాకాబ్జాస్యతగున్ భళీ యనుచుఁ బౌరశ్రేణులగ్గింప ను।
ర్వీకాంతుల్ వెఱఁగొంది చూడఁగ్రతుభు, గ్రింఛోళు
లగ్గింపఁగా । శ్రీకృష్ణాంకము నెక్కినట్టి నినుఁబ్రార్థింతున్
రమాసుందరీ॥ ౨౦

సీ॥ పరికించివైచిన పరిఘాతనములచే, సేనానితోఁబదాజిగణ
మీల్గ। లక్షించివైచిన కౌక్షేయకములచే, సాదులతో
జవాశ్వములుగూల। సారించివిడుచుకఠోరగదలచే నిషా
దియుక్తముగఁ గుంజరములడఁగ। శరమేసిమరలఁబృష
త్కమేయకమున్నరథికులతోడ సారథులు సావఁ। బాఱి
పోవుచున్న పగతుఱ గెలిచిరి కలనిలోనవృష్ణిగణము
లోలి। నంబ నీస్వయంవరావసరమందుఁ। గలుగుటరుదె
జయము కంధిపుత్రి॥ ౨౧

పంచచామరము.

మురారి పాదపద్మముల్ నమోయటంచుఁబట్టియో।
పరాత్పరా మదీయజ్యేష్ఠుప్రాణమిమ్మటంచు సం।
స్మరించిరుక్మిఁబ్రోచి కూర్మి శౌరిఁగూడి ద్వారకా।
పురంబుజేరినట్టి నిన్ను బూజసేతు భార్గవీ॥ ౨౨

సీ॥ వివిధావనీనాయకవరండ మేతెంచి, ఘనభక్తితోనుపా
యనములీయ। సర్వశాస్త్రార్థవిచార పారగులైన, యుర్వీని
లింపు లాశీర్వదింప। వేణువీణాతాళ భేరీమృదంగాది,
మంగళారావముల్ నింగిముట్ట। నతిశయానంద సంయు
తులై నిలింప సంచయము లతాంతవర్షంబుకురియ।గొనబు
మీఱఁబెండ్లికొడుకైన కృష్ణుని। వేడుకలరఁ బెండ్లియాడి
నట్టి। నీదు వైభవం బనేకవిధంబుల। సన్నుతింతుఁబంచ
శర సవిత్రి॥ ౨౩

సీ॥ ఖాండవాటవిఁగాల్చి ఘనతరాజీర్ణ రో, గమువాపుకొన్న
చౌగంటివైన। భూరిసత్వసమేత నీరాకరమునొక్క, సారి
గ్రోలిన కుంభజన్ముఁడవైన । నమృతార్థమేగుచో నతి
మాత్రగజకచ్ఛ, పముల మెక్కిన ఖగస్వామివైన ।
భోజనప్రియుఁడంచు భువన విఖ్యాతుఁడై, మనినట్టి
దుర్వాసమౌనివైన। మెసఁగి యాయాసమొందు నీమేలి
తిండి । కనుచుఁబల్కిరి గాని లేదనెడుమాట । పల్కరైరి
జనంబుత్వత్ప్రాణిపీడ। నావసరము బుష్పశరాసజనని॥ ౨౮

సీ॥ తత చతుష్కీసమన్విత హేమపర్యంక, పాళి నవీన
తల్పంబు వైచి । తత్తల్పమందు మార్గవదుకూల మమర్చి
ప్రాజ్యమనోజ్ఞోప బర్హముంచి । చాంపేయ పున్నాగ
జాతిపాటల మల్లికాది వివిధ లతాంతాళినిల్పి । గంధ
సారసితాభ్రకస్తూరిసాంకవ, ప్రముఖ సుగంధ ద్రవ్యముల
నుంచి । పద్మగంధులు నినుఁబంప పసిఁడి మేడ । లోన
శ్రీకృష్ణుడాసి ప్రసూనబాణ । కేళిఁదేలిననాటి త్వల్లీల
లోలి । వినుతిఁగావింతునమ్మ శ్రీవిష్ణుపత్ని॥ ౨౯

సీ॥ మురవైరి మృదుపాదములనొత్తు నెప్పుడో ? కద యం
చుఁబంచశాఖద్వయంబు । శ్రీకృష్ణమానస స్వీకృతా
లింగనో ♦ ద్యోగాప్తిఁ దలఁచి పయోధరములు । గోపి
కా జారానులాపపీయూషాస్వ, దనము గాంక్షించి శబ్ద
గ్రహములు । పీతాంబరస్మితస్ఫీతశారదకౌము, దీలబ్ధి
వాంఛించి దృష్టియుగము । సంభ్రమింపుచుండ నైచి
ప్రాణేశుని । తమకమారయంగఁదలఁచి గోడఁ । బట్టి

నిలిచినట్టి భవదీయ లీలా వి । భవము నెంతుఁ బంచబాణ
జనని॥ ౨౭

సీ॥ నందనందనుఁగూర్చి నను వివాహము సేయు, మని తండ్రి
తోఁ జెప్పుకొనిననాఁడు। హరి నిన్నుఁ దలఁచుచోఁ గరఁగు
చున్నది మనం, బని లేఖ వ్రాసినాకంపునాఁడు। శ్రీకృష్ణు
నిటకు మజ్జీవితేశునిఁ జేయఁ, దెమ్మంచుఁ బాఱుతోఁ
దెల్పునాఁడు । సకలభూపతుల కీటకములుగా నెన్ని మెల
మితో నారథం బెక్కునాఁడు। లేని నానకల్గనే నాతి యీ
నాఁడు। మానుమానుమీ ప్రసూనబాణ । కేళికన్న జాని
బాళిఁ గాఁగిటఁ జేర్చి । యలరినట్టి నిన్నుఁ దలఁతు లక్ష్మి॥

శా॥ గాఢాలింగనసౌఖ్యమిచ్చి కుచయుగ్మంబిచ్చి మందస్మితా
పూర్వజ్యోత్స్నలలిర్ణి నిగుడ్చి సుకుమా । రోష్ఠామృతం
బిచ్చి య । ధ్యార్థ నేనగదయ్య రమ్మనుచుఁ గా,
తుండైనకృష్ణు రతి । ప్రార్థిం దేల్చిన నీవిలాసములు
నే, భావింతుఁ బద్మాలయా॥ ౨౮

సీ॥ విడిచితినన్న నియ్యాడుగుదమ్ములఁ గోర్కె, బలిసియే
గదయంచుఁ బట్టిబట్టి । యెదిరించితిని తండ్రి నియ్యధరా
మృతం, బాసించిగదయంచు నానియాని । కొలిచితి
దుర్గ నికృష్ణుఁడిమిక్కైగదా, యని పరిహాసంబులాడి యాడి।
పంచితిఁ బాఱు నీప్రాగ్భారసుఖముకే, కదయంచుఁ
గాఁగింట నదిమి యదిమి । జీవితేశుఁడైన శ్రీకృష్ణునే
పుణ్య । రతులముంచి సౌఖ్యగతిఁ గరంచి । నట్టి నీవిలాస
మత్యంత భక్తితో । సన్నుతింతుఁ బంచశరసవిత్రి॥ ౨౯

సీ॥ పట్టు మింకొకసారి పాణిపద్మములచే, గొనబుమీఱిన
గబ్బిగుబ్బలనుచుఁ । జవిచూడు మింకొక సారి వీనుల
వేడ్కఁ, బంచదారనుబోలుపల్కులనుచు। వ్రాలుమింకొక
సారి వాలాయముగఁ దొలి, మించు నెగ్గాడునెమ్మేన
ననుచుఁ । జేయుమింకొక తేప చిత్తంబువికసింపఁ, దాల్మి
తో దంతక్షతంబులనుచు । మేలమాడుచుఁ గాంచనచేలుఁ
డైన । దేవకీ సూనునుబ్బించు నీవిలాస। భావములు సన్ను
తింతు నపారపుణ్య ।ఖాని శ్రీమానినీ రతీజాని జనని॥ ౩౦

సీ॥ సఖియత్వద్దరహాసచంద్రికా రుచులచేఁ, గామాంధకార
మొక్కట నడంచి । యబ్జాస్యతావకీనాధరామృతము
చేఁ, బ్రాగ్భార విరహపిపాసమాని । తరుణీ భవ
త్పయోధరధరాశ్రయముచేఁ,ధర్షింపరాని కందర్పునోర్చి।
కమలాక్షి భవదీయ గాత్రకార్తస్వరా, వాప్తిచే దీన
భావంబువిడిచి । సుఖముఁగాంచినాడ శుకవాణి యను
కృష్ణు । నంకపాళిఁజేరి యమరమాని। వందనీయ వైభవం
బునఁ దనరు ని । న్వినుతిసేయఁదరమె విష్ణుపత్ని॥ ౩౧

సీ॥ తలి రోటఁగట్ట మద్దులఁ గూలఁదన్నిన, సామర్థ్యమెఱిఁ
గింపు సారసాక్ష।కనుసైఁగ గోపికామినుల వశీకరిం, చిన
నేర్పుజూపింపు ఘన నిభాంగ । చెలఁగి పిల్లనగ్రోవిచే
రాల్కరించిన, పాట విన్పింపుమో ప్రాధనాధ। గొల్లలఁ
బ్రోవఁ బెన్గొండయెత్తిన నాటి, వృత్తాంతము వచింపు
విశ్వరక్ష । యనుచు దేవకీసుతుని మేనివ్రాలి సుధోప
మాన మంజులోక్తులాడి।యతని మేనఁ బులకలంకురింపఁగఁ
జేయు । త్వద్విలాసములను దలఁతు లక్ష్మి॥ ౩౨

సీ॥ శస్య వాణీమరంది స్యందికాళింది, యానీతసద్వృత్తి
యాగ్ని జిత్తి। యీడితేందివరాభేక్షణలక్షణ, మృదుల సగ్గు
ణబృందమిత్రవింద అమల శృంగార రసాధికరాధిక ♦ వర
యాన నిర్జిత భద్ర భద్ర। సద్వ్యంజనోపేత జాంబవత్తను
జాత, సౌందర్య శ్రీధామ సత్యభామ । భార్యలైరి
నిన్నుఁ బరిణయమాడిన। కతనఁ గంసవైరి కతులప్రీతి ।
సిరిని గాంచువాఁడు చెలువలఁబొందుట । లబ్బురంబె
లోకమందు లక్ష్మి॥ 33

శా॥ స్వీయాపాంగ నిరీక్షణాప్తి నిఖిల శ్రీలిచ్చు నేదేవి యా।
శ్రీయోషామణియైన రుక్మిణి మురారింగొల్వ సందేహమే।
లాయంచుల్ బదియాఱువేల వనితల్, లక్షించి నీభర్తకే।
జాయోత్తంసములై భజించిరిగదా, సద్భక్తిఁబద్మాలయా॥

మ॥ మగడన్యాంగనలన్ రమించునెడ భా, మ లోకాపసం
యుక్తలై। మగవారిన్ సరసింత్రుగాని రహి స,న్మానంబు
గావింతురే। జగదంబా మురవైరి షోడశ సహస్ర
స్త్రీతతిన్ దచ్చి యాం। ప్రగడింపంగ నసూయ జెంద
కతనిన్, రంజిలౌ భార్గవీ॥ 3౪

సీ॥ కురులు నున్నగ దువ్వకొనరాదె చెల్లెలా, యనుచుఁ
బూనూనెఁ బూయంగనిచ్చి। కైసేతలెఱుఁగవే కంజాతలో
చనా, తగఁదాల్చుకొమ్మ కొమ్మంచు నగలొసంగి। శృం
గార మెఱుఁగవే బంగారుబొమ్మ రా, రమ్మంచు మేలి

చీరలోనఁగూర్చి । సల్లాపమాడుదే సఖునితోఁజెల్వ యీ,
గతిసంచు సరసవాక్యములునేర్పి । పంపుచుందువు సవ
తాంఁడ్ర భర్త కడకు। రేలఁ గోపంబులేక యీరీతిఁగాంచి।
నీకువశులైరిగద రుక్మిణీ మురారి । యతని తక్కిన నెయ్యం
పుటాంఁడ్రు లక్ష్మి॥ ౩౬

సీ॥ అల జాంబవతిని గాఢాలింగన మొనర్చు, వైభవంబెఱిఁ
గింపు వన్నెలాడ । సత్యభామనుడాసి సల్లాపమాడిన,
ప్రాగ్భల్యమువచింపు ప్రాణనాథ । లక్షణాయోషచే
లాలింపఁబడిన వృ, త్తాంతంబు వినిపింపు ధైర్యధుర్య ।
రాధికఁజేరి విరాళంబు దీర్చిన, చందంబు వినిపింపుజాణ
మిన్న । యనుచు మేనవ్రాలి హరిని నీవడిగిన ।నతఁడపార
మోదమంది నిన్ను । శయ్యాగారవించు సన్మానము నుతిం
తు । వినుతసూరివారి విభుకుమారి. ౩౭

సీ॥ సవతిపోరెఱుఁగని సాధ్వి వీవగుటచేఁ, గలఁతలేకొప్పె
నిక్కాపురంబు । కడకంట సిరులిచ్చు కాంత వీవగుటచేఁ;
బావనంబయ్యె మజ్జీవనంబు । నిరసూయయుత మహా,
త్తరబుద్ధివగుటచేఁ, జిరసౌఖ్యమొందె నీస్త్రీ జనంబు ।
పతిహితసద్గుణాన్వితవు నీవగుటచే, నింత కీరితిఁగాంచె నీ
భవంబు । రుక్మిణీ యని కృష్ణుఁడారూఢవాక్య । సమితి
లాలించు వేళ మోదమునఁబొదలు।నీదు వైభవమరసివర్ణింపఁ
దరమె । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౮

మ॥ అనురాగంబు సుభద్రపైఁదవుల మా, యాభిక్షువేషం
బుఁ గైకొని పార్థుండరుదెంచి నిన్నుహరిన్, గొల్వంగ
నద్దేవకీ తనయున్ గ్రీడికొసంగి పెండ్లి బలుమోదంబొప్పఁ
గాఁజేసి జానిని మెప్పించిన నీవిలాసమును ధ్యా, నింతున్
సదా భార్గవీ॥ ౩౯

సీ॥ ఆత్మబంధువుల సహాయంబులేకుండ, స్వీయసోదరులతోఁ
జెప్పకుండ। శ్వశ్రూశ్వశురుల శాసనమైన లేకుండ, సీరిచే
విఘ్నంబు చెందకుండ। యాదవబలముచే నాయాసపడ
కుండ, స్వవసువ్యయంబేమి సల్పకుండ। నతిదక్షులగు
సావిదల్లుండెఱుఁగకుండఁ, బుర రక్షకు యాజ్ఞఁ బొంద
కుండఁ। బూలుగోసినగతిఁ గనుల్మూసినట్లు। క్రీడి
పెండ్లాడె నద్దేవకీకుమారి। నంబ నీకృప నీమనోహరుని
కరుణ। చేతనేగద చేతఃప్రభూతజనని॥ ౪౦

సీ॥ ఒరయునో యనుచుఁ బూసరులుదాల్పఁగనోడు, కుత్తుకపై
యుగంబెత్తియుంచి। నున్న మవ్వపుసెజ్జఁబన్నుండవెను
కాడు, గొనబు నెమ్మొయి మునికోలఁజఱచి। పరువంపు
గెందామరల గేలిసేయు పా, దయుగంబు తాలపైఁ దవు
లఁజేసి। శుకపికారావంబులకు జంకు శబ్దగ్రగ, హములఁ
గోలాహలంబందఁజేసి పుండరీకాక్షుతోడ నిన్బండిగట్టి
వడి నదల్చిన క్రూర దుర్వాసమౌని। పైనఁ గినియక
కారుణ్యమూను లోక। మాతృభావంబు వినుతింతు మదిని
లక్ష్మి॥ ౪౧

చ॥ తన మునికోలచేత బహు, ధాశ్రమమొందిన నీమనో
హరుఁ । నినుఁగని లజ్జఁగైకొని ము, నిప్రభుఁడో నన
సూయపట్టి పూ । ని నుతులొనర్చి లోకజననీ జనకుల్గద
మీరుగాక మా । పను లిటుసాగునే యనుచుఁ బ్రస్తుతి
సేయుచు నేగె భార్గవీ॥ ౪౨

తే॥ సాధుజనులందు శాంత మీసరణిఁజూప । వలయునని
లోకములకెల్లఁ దెలుపఁగోరి ॥ లొంగినట్లుండితిరి గాని
పొంగడంపఁ । బూన మీకెంత దుర్వాసమౌని లక్ష్మి॥

ఉ॥ తల్లి భవన్మనోహర ని, తాంతదురంత విచిత్రమాయయన్ ।
వెల్లిమునింగి నిర్మలవి, వేకమువాసి సురేంద్రరుద్ర వా ।
గ్వల్లభులున్ మునీంద్రులును, వత్తురు మిమ్ముఁ బరీక్ష
సేయఁగా । దల్లడమంది వేడుదురు, తత్వమెఱింగిన మీఁద
భార్గవీ॥ ౪౪

శా॥ శ్రీకృష్ణుం డొక పారిజాత సుమ, మాశీర్వాద యుక్తం
బుగా । నీకీయన్ విని సత్యభామ మగనిన్, నిందించెనే
గాని నీ । వాకాంతమణి భూరిపుష్పయుత ది, వ్యానో
కహప్రాప్తిచే । వీఁకన్ జెందినఁ గోపమొందవుగదా,
విష్ణుప్రియా భార్గవీ॥ ౪౫

సీ॥ విసదారిదొరకైన వెలజెప్పఁగారాని, నిజభూషణంబు
లన్నియు నొసంగి । చిననాటనుండి నట్టున దాఁచియుం
చిన, భూరిసువర్ణంబు ధారవోసి । సవతాండ్రనగలు తత్స

దనంబులందునం, బంగారుఁగొని సమర్పణ మొనర్చి। యిఁ
క నేమి సేయుదు నింతులార వచింపు, డని సపత్నుల నుపా
యంబులడిగి। సత్యభామ మానిని స్వాధీనుఁడగు భర్తఁ।
గొనగలేకయున్నఁ జనియుఁ దులసి। పత్రముననె నీవు
ప్రాపించితివిగదా। వినుతసూరివారి విభుకుమారి॥ ౪౬

శా॥ పుణ్యస్త్రీలు పదాఱువే లితరులా పూఁబోండ్లు కోడం
డ్రు కా। ర్పణ్యాభావముతో భజింపఁ దనయుల్, పౌత్రుల్
సదాలాప ప్రా। వీణ్యస్ఫూర్తి నుతించి మ్రొక్కిలిడ సా,
ధ్వీ దేవకీసూను రు। క్మిణ్యవతారముతోడఁ గొల్చిన
నినుఁ గీర్తింతు విష్ణుప్రియా॥ ౪౭

శా॥ సర్వైశ్వర్యఖనీ మనోజ జననీ, సౌభాగ్య సంధాయనీ।
దుర్వారాఘవనీ దవాగ్నిగుణినీ, దుఃఖాళి నిర్మూలినీ।
పర్వాబ్జాబ్రధునీ విరించనజనీ, వజ్రాది తేయార్జునీ। దుర్వ
ర్ణాగయశస్వినీ జలధి ప్రా, దుర్వ్యాభత శ్రీమానినీ॥ ౪౮

సీ॥ అన్న వన్నిన బన్న మెన్ని దాటిన యన్ను, మిన్న వెన్నుని
ప్రాపుఁగన్న గరిత। లేఁజూడ్కి బాపని లేమి వాపిన లేమ,
ననవింటి నెఱజోదుఁగనినతల్లి। పదియాఱువేల యువిద
లలో మేల్బంతి, దచ్చిపైదలురలోఁదనరువలఁతి। మలవ్రే
లనెత్తిన మన్నిని తొలురాణి, తొళసిచే సవతిని గెలుచు
చాన। మున్ను ముక్కంటిప్రోల బాములనడంచి। మాని
సులఁబ్రోచినట్టి భీష్మకునిపట్టి। కనికరపునీరుతిట్ట ప్రామిను
కుగుట్ట। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౪౯

క॥ కనకాంబరగజఘోటక । ధన రత్నోద్యానసౌధ ధాన్య
వధూటీ । జనముఖ సమస్తసంప । జ్జనికారణ వరకటాక్ష
సంయుతలక్ష్మీ॥ ౫౦

ఇది శ్రీసీతావల్లభప్రసాద సమాసాదిత కవితాప్రవీణ
వేదాలసీతారామాచార్యకృపాలబ్ధమంత్రరత్నానుసంధాన
పవిత్రాంతరంగ నిఖిలదుర్మత శిలోచ్చయదంభోళీభూత
సముద్రాల లక్ష్మణాచార్యానుగ్రహ బోధిత
విశిష్టాద్వైత రహస్యార్థ ధురంధర శఠగోప
యతిరాడ్వర వరయోగి ప్రభృతి పూర్వా
చార్యచరణసరోజ భ్రమరాయమాన
మొవ్వవంశతిలకకృష్ణార్యకృష్ణాంబా
తనూజశ్రీవైష్ణవవిధేయవేంకటదాస
నామధేయ ప్రణీతంబైన
లక్ష్మీస్తవంబు నందు
దితీయ ప్రకరణము
సంపూర్ణము.

శ్రీమ తే రామానుజాయనమః.

లక్ష్మీస్తవము

తృతీయ ప్రకరణము.

క॥ శ్రీసంయుత వక్షస్థల । వాసరమణి భాసమాన పరిధాన
సమ । స్తాసుర గర్వనివారణ । వాసవముఖదేవ వంద్య
వనజాక్షహరీ॥ ౧

తే॥ అఖిలలోకైకనాథ నీవనెడు నిర్జ । రావనీజంబునకుఁ
దీవయనఁగ నొప్పు । సిరినిఁ గొనియాడు సద్వృత్తశ్రేణి
నోలి । నాలకింపుము సంతోష మతిశయిల్ల॥ ౨

సీ॥ ధనలక్ష్మివై నీవు మనుపఁగోరకయున్న, భోగులు జోగులై
బోరగిల్లు । రాజ్యలక్ష్మ్యాకృతి రక్షింపకుంటివా, యల
రాజులు తరాజులైకలంగుఁ । గావ్యేందిరాకృతిఁ గరుణింప
కుంటివా, కృతిపాళి ధృతిమాలి వెతలఁబొందు। వైరాగ్య
లక్ష్మివై పాలింపకుంటివా, సుజ్ఞాను లజ్ఞులై శోకమొందుఁ।
గాన జీవులకబ్బు సౌఖ్యముల కెల్లఁ।గారణము నీకటాక్షంబ
కాక వేఱు । విధముగలదె శ్రుతిస్మృతుల్ వెదకి కనినఁ ।
గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ 3

శా॥ ఏయే జీవులయందు నీకరుణ యే, యేవేళ వర్ధిల్లునో ।
యాయాజీవములట్టికాలమున స్సౌ, యద్ధైర్య గర్వప్రభా ।
వాయుస్సౌఖ్యయుతంబులై సుగుణజ్ఞా, నారోగ్య యుక్తం
బులై । శ్రేయోమార్గము నాశ్రయించు భువన, శ్రేష్ఠం ౪
బులై భార్గవీ॥

మ॥ కలకాలంబు భవత్కటాక్షమున కగ్గంబైనజీవుండుని।స్తుల
సౌఖ్యంబులఁదేలుచున్ గనకవాసుం గొల్వఁగాలేక చం।
చలచిత్తంబున మత్తుఁడై తిరిగి సంసారాబ్ధిలోఁ గూలు
చున్ । ఖలుఁడౌనంచు దరిద్రుఁజేసెదవు సుజ్ఞానాప్తికై ౫
భార్గవీ॥

సీ॥ సార్వభౌమప్రథా సంపన్నుఁడౌ హరిశ్చంద్రుండు స్వపచ
దాస్యంబుసల్పె । వృద్ధశ్రవాతీత విభవుఁడౌ నలుఁ
డు స్వకాంగనా వస్త్రఖండంబుగప్పె । రాజావతం
సుఁడౌ రఘు వొకతఱిఁ బరి, వ్రాజకాంఘ్రులు శరావ
మునఁ గడిగె । ఘన రాజసూయాది క్రతువులొనర్చిన,
పాండవుల్ విరటుని యండ మనిరి। గాదె నీకటాక్షగరిమ
లేకుండుటఁ । గొంతకాలమిట్లు వంతలొంది । రకట తల్లిఁ
బాసి యర్భకుల్ జీవింపఁ । గలరె లోకమందుఁ గంధి
పుత్రి॥ ౬

సీ॥ ధవుని నామము సహోదరుని నామంబజ, స్రముమోచె
నని హరిశ్చంద్ర నృపునిఁ । దావకసద్మమౌ తమ్మిమో
మునఁగల, దమయంతి మగడంచుఁ దలఁచి నలుని ।

నీభర్త ముందు జన్మింపంగ యోజించు, రవివంశభవుఁ
డంచు రఘునృపాలు । నీవు ప్రాణేశుని పాదసేవకుఁ బాటఁ
బరికించి కౌంతేయపంచకమును । మరలఁ గడకంటి
చూపులమనిచి రాజ్య । సుఖములోనఁగూర్చితివిగదా
చొక్కి యేప్పు । బాలునకుఁ బాలొసఁగు తల్లి లీల
లక్ష్మి । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౭

సీ॥ మించుతీవలసంచు నెంచఁజాలిన వేల్పు టంచయానల నేలు
హాయిహాయి మాని । తళుకుకడాని రతనములపిండుచే,
బెడఁగైన సింగపుఁ బీటడిగ్గి । పెనునేలతాల్పు లేపునఁ
గూలుపఁగ నేర్చుమగఱాతికైదువుమ్మలికడించి । వెలిగిడ్డి
వెలిమ్రాకుతలఁపుమానికములు, గలవన్న గరువంబు
తొలఁగఁద్రోసి । తమ్మితూఁడునందుదాఁగిన వేగంటి ।
నీదుకరుణ తన్నుఁబాదుకొనిన। మీఁద హత్యఁబాసి మేలి
సౌఖ్యములొందెఁ । గాదె దివముఁజేరి గరిమ లక్ష్మి॥ ౮

మ॥ రజతాహార్యపరీవృఢుండగు సుమాత్రద్వేషి భూత
చ్ఛటా । భజనీయంబగు కాటిలోఁదిరిగి ప్రాగ్భార వ్యథా
చిత్తు నీ । రజుఁడై తల్లడమంది తావకశుభా, రంభప్రదా
పాంగ దృష్టి జయంబొంది స్వకీయవైభవముచేఁ, జెన్నొం
దెఁబో భార్గవీ॥ ౯

సీ॥ సత్యలోకమున శాశ్వతసుఖానందంబు, లెనసి సింగఁపుఁ
బీట నెక్కువేళ । నాలుగువేదముల్ నలుమొగంబుల
తోడ, నేకకాలమున వల్లించువేళఁ। గర్మవిపాక మక్కఱ

తోడ యోజించి, జీవుల బొమ్మలఁ జేయు వేళ । జరు
గునీరీతినీ జననమాదిగ నంచుఁ బ్రాణఫాలంబు పైఁ వ్రాయు వేళ
నబ్జయోని నీకటాక్షప్రసార లేశంబుచేత గౌరవంబుగాం
చెఁ । గాక యున్న జీవగణమునందు నొక్కఁడు । గాఢ
కీర్తి గలదె కంధిపుత్రి॥ ౧౦

సీ॥ గమనవేదమున లోకములెల్ల జరియించి, పొలుపు మీఱిన
దివ్య పుష్పకంబు । విమలపల్లవలతాసుమఫలోపేతమై,
సతతంబు తనరారు చైత్రరథము । వ్యయమొనరింప నక్షమై
పిసాళించు నీలముకుందాదినిధిచయంబు । తపనీయ సూత్న
రత్నమయప్రాసాద గో, పురసంయుతాలకాపురవరంబు ।
గుహ్యకేశ్వరునకుఁ గూర్చి సుఖంబు లొ । సంగినట్టి నీయ
పాంగవీక్ష । ణామృతంబు జిల్కవమ్మ నాపై నేడు । వినుత
సూరివారి విభుకుమారి। ౧౧

సీ॥ తొడిమ వాసిన సొము గడియలో గొనబెల్ల, విడనాడి వాడు
పూవిల్లుదాల్చి, పూఁదేనెచేఁ బొట్టపోసికొంచుఁ జరింపఁ,
గోరు తేటిని వింటినారి జేసి । కొదమ తుమ్మెదరొద కద
రుగాంచు మిటారి, వాలుచూపులు తూపు బారొనర్చి ।
పడఁతులకగ్గమై పుంజరమ్మునఁ జేరి, వాకొను చిలుక వార్వం
బు నెక్కి । ముజ్జగమ్ము లొక్కమొగి గెల్చె నాయాస ।
మించుకైన లేక పంచబాణుఁ । డౌర నీకుమారుఁడౌట
చేత నెగదా । వినుతసూరివారి విభుకుమారి॥ ౧౨

సీ॥ చదలు కాఁపులమేలు మదిలోఁదలఁచి యగస్త్యుండు
పానీయంబుఁ జూఱఁగొనిన। గ్రీడాకిరాతుండు మూఁడుపోళ్లే
స్పుచో, గాసిఁగూర్చుచు ద్రోనజేసికొనిన। సురనిశాచ
రులు మందరమహీధరముచేఁ, గలగుండుపడునట్లు చిలికి
చనిన। బడబాగ్ని కడుపులోపలఁజేరి సంతతం, బెనలేని
సెగలఁగారింపుచున్నఁ। జెడక రత్నాకరాఖ్యచేఁ జిరయ
శంబుఁ। గాంచి వర్ధిల్లుచున్నాఁడు గద సముద్రుఁ। డంబ
నినుఁగన్నతండ్రి యైనందువలన। మన్మథసవిత్రి చారుహే
మనిభగాత్రి॥ ౧౩

సీ॥ ఖలులైన దేహధారులనెల్ల మోచియు, హీనప్రభువులచే
నేలఁబడియు। సస్యంబులకె భూరిసారంబొసంగియు, దురు
సైన నాగేళ్ళ దున్నఁబడియు। దారుణతరఖనిత్రములచేఁ
జీలియు, వానచే నేటేట నానఁబడియు। సర్వజంతువుల
హజ్జలదాడినలఁగియుఁ, దతఖనిత్రులచేతఁ ద్రవ్వఁబడియు।
రూపఱక రత్నగర్భాఖ్యరూఢి కెక్కి। చాలవర్ధిల్లె భూమి
నీసవతి యగుట। బలవదాశ్రయమున్న బాధలుతొలంగి।
సౌఖ్యములు గల్గు టరుదె పంచశరజనని॥ ౧౪

సీ॥ బహుళపక్షమునందు బర్హిర్ముఖచయంబు, కెరలి స్వకళా
రగింపుచున్నఁ। బర్వకాలముల స్వర్భానుఁడ నాయాస,
లీలమ్మైతనుఁగబళింపుచున్నఁ। దారఁబొందిన తప్పిదము
నకై జీవుండు, క్షయరోగికమ్మంచు శాపమిడినఁ। బుడ
మిపై వీడేల పాడమెనో నెలనెల, కని జారులును చోరు

లాడుచున్న । గరిమఁగాంచి శీతకరుఁడు త్రివిష్టపానందుఁ
డయ్యెఁగాని కుంచెఱుంగ । నేరఁడయ్యెఁ దల్లి నీసహోద
రుఁడౌట । వినుతసూరివారి విభుకుమారి॥ ౧౫

సీ॥ ముద్దుగుమ్మల మొగమ్ముల కుపమానమై, సాంద్రకౌము
దికిని శాంతమగుచు । సురలకాహారమై యురుకలా
గేహమై, నక్షత్రముల కెల్ల నాథుఁడగుచు । నింగికినందమై
నీమనోహరునివా, మాక్షియై రాత్రికధ్యక్షుఁడగుచు హర
శిరోరత్నమై వరచకోరములకు, బంధువై కైరవప్రభుఁడు
నగుచుఁ । బాదలెఁ జంద్రుండు నీదు తోఁబుట్టవగుట।
చేతనే గాక జగతి నీరీతి నిన్ని । యాధిపత్యంబు లెవ్వరి
కబ్బునమ్మ । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౬

సీ॥ తపముడివోవఁ గాంతాసక్తచిత్తులై, పనవినమునుల
శాపంబులొంది । తన మనోవైకల్యమొనరించెనని కిని,
సిన మిత్తిగాంగక న్నెగలఁగాలి । పురుటింటనుండినప్పుడె
చంపనెంచి కై, కొన్నశంబరునిచే బన్నమొంది । విర
హాగ్నిశిఖలచే విభ్రాంతినొందిన, రమణీమణుల నిష్ఠుర
ములఁ గలఁగి । మైన వృద్ధిఁగాంచి పూని లోకములు జ।
యించుచున్నవాఁడు పంచబాణుఁ । డంబ నీకుమారుఁ
డౌటచేత నెగదా । వినుతసూరివారి విభుకుమారి॥ ౧౭

సీ॥ ఆశ్రయించినవారి కఖిలవాంఛలు నెర, వేర్చి పోషణ
సేయు వేల్పుటావు । దర్శించుమాత్రాన దారిద్ర్య
దోషము, ల్తొలఁగించి రక్షించు తలఁపుమిన్న । కొఱంత

మానిచి సేవకులకెల్లకాలంబు, భోగంబు లొనగూర్చు
నీఁగిమ్రాఁకు।తన్నుఁగ్రోలినవారి తనువుకు నిర్జరత్వ మొ
సంగి ప్రోఁచు సుధారసంబు। నీవు పుట్టు డొక్కనావిర్భ
వించుటఁ, జేసి ముజ్జగములవాసిఁగాంచెఁ। గాకయున్న
నింత ఘనతవహించునే। వినుతసూరివారి విభుకుమారి॥

సీ॥ అతులిత బర్హిర్ముఖాధిపత్యమువాసి, ఫణియయ్యె నహుష
భూపాలకుండు। పరిఘోపమ సహస్రబాహులతోడ ని,
హతుఁడయ్యెఁ గార్తవీర్యార్జునుండు। త్రైలోక్యకంటకో
ద్ధతిమాని సపరివా, రముగ నాశనమయ్యె రావణుండు।
రారాజ విఖ్యాతి దూరంబుగాఁ గుల, ధ్వంసంబుఁగాంచె
గాంధారిసుతుఁడు। తావకాపాంగవీక్షామృతంబులేని।
కారణంబున మనునె లోకమునఁ బైరు। లనుగుణంబైన
వృష్టిలేనపుడు లక్ష్మి। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౧౯

సీ॥ తలఁపు మానితమైన గులకతో సాటియా, వెసవేల్పు
టావైనఁ గసవు గోరుఁ। గల్పకంబును గంటకక్షోణిజా
తమా, రత్నాకరంబైనరాలనీను। మడికాసుమలమైన గడి
యలోఁ దగరమా, హాటకాచల మారకూటమొందుఁ।
బ్రాలేయశైలంబు తూలసంకాశమా, బలభిత్పురంబైనఁ
బక్కణమగుఁ। గాదె తల్లి నీదు కడకంటి చూపించు।
కైన లేనివేళ గరిమములకుఁ। గారణంబు త్వదనుకంపామృత
మెసుమీ। వినుతసూరివారి విభుకుమారి॥ ౨౦

సీ॥ బాంధవలోకంబు పరిహసించి తొలఁగుఁ, గులకాంత
కౌఁగిటఁ గుచ్చ వెఱచు। స్వీయనందనులు దూషించి దూర
స్థులౌ, స్నేహితు ల్చెంగటఁ జేరనోడు। పరిచారకులు
నిరాకరబుద్ధిఁ గనుగొందు, మాతాపితరులైనఁ, బ్రీతిఁ
గనరు। పనిగొన్నవారైనఁ గనికరింపరు చేర్చు। కొనరు
స్వకజ్ఞాతిజనములైన। మానవుని నీ కటాక్షంబు లేని వేళ।
నిట్టిమహిమం బెఱుంగక యెన్నిగతులఁ। బాఱఁజూచిన
నేమి లాభంబు లక్ష్మి। కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౨౧

సీ॥ మణిపూగములు వధూమణి సమూహంబులు, తోడవులై
భార్యలై తొలఁగకుండు। ధనములు కార్యసాధన పదా
ర్థంబులు, రాసులై తోరమై వాసికెక్కుఁ। జదువులు
పాలిచ్చు మొదవు లేకాలంబు, బుద్ధిలో దొడ్డిలోఁ బొద
లుచుండు। స్తంబేరమంబు లాజానేయవారముల్, మద
ముచే జవముచే మహిమఁ గాంచుఁ। బ్రబలమైన నీయ
పాంగదృష్టి గలట్టి। మానవోత్తముని యధీనమగుచు।
నంబ నీవు సిరులకాలయమైయుంట। వినుతసూరివారి
విభుకుమారి! ౨౨

సీ॥ సంభారముల నమ్ము సార్థవాహున కైనఁ, బొలము దున్నెడు
కృషీవలుని కైన। బాహువీర్యంబుచేఁ బ్రబలశూరున కైన,
సర్వజ్ఞుఁడగు కవీశ్వరున కైన। నాశ్రితకల్పకంబగు వదా
న్యున కైనఁ, జిత్రకృత్యాస్పద శిల్పి కైన। బలువింత లోన

రింపఁగల నేర్పరికినైనఁ, గీర్తింగాంచిన చక్రవర్తికైనఁ । దావక కటాక్షవీక్షామృతంబులేని । తఱి లాభింపదు కాసైన ధన సమూహ । ములకుఁ గారణమీవౌటవలన లక్ష్మి । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౨౩

సీ॥ నీ జ్యేష్ఠపుత్రుఁడౌ నీరజాసనుఁడు వి, చిత్రదేహములు సృష్టించి యొసఁగ । నీదు సపత్నియౌ భూదేవి సకల ధా, న్యములుకల్పించి కాయములు పెంప । నీ చిన్నికొమరుఁడై నెగడు నెయ్యపుఱేఁడు, కామసౌఖ్యములిచ్చి కాచుచుండ । నీ పెద్దకోడలౌ నాపల్కుఁలవెలంది, క్రమమొప్పఁ బాపపుణ్యములు దెలుప । నీమనోహరుండు తామరసాక్షుండు । కర్మఫలములీయఁగా ధనప్రప । పంచమొసఁగి నీవు పాలింపుచున్నావు । వినుతసూరివారి విభుకుమారి॥ ౨౪

సీ॥ నేల దున్నుటయు వాణిజ్యంబు సేయుట, పరిచారకకృత్యంబు నెరపుటయును। దేశాంతరములకు ద్వీపాంతరములకేఁగుటయును బసులఁబ్రోచుటయు నన్నృత । వాక్యంబులాడి జీవనములుదీయుట, చౌర్యభిక్షాటనల్ జరుపుటయును । బలువిద్యలార్జించి వాదముల్సేయుట, రణమొనర్చుట స్వకప్రాణమైన । వదలుటయుఁజూడ మానవావళులు స్వాప। తేయమునకే గదమ్మ తదీయ ధనవ । రండమునకీవె మూలకారణముగావె । కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥

సీ॥ ఓనమాలెఱుఁగని హీనాత్ముఁడాదిగా భూరిశాస్త్రజ్ఞుఁడౌ
సూరివరకుఁ। గుగ్రామవాసుఁడౌ కూలివాఁడాదిగా, రాష్ట్ర
మేలెడు మహారాజువరకు। నిర్లజ్జుఁడిరుగువనీపకుండాదిగాఁ,
బురుహూతసముఁడైన భోగివరకుఁ । దనువె జీవమ
టంచుఁ దలఁచు వాఁడాదిగాఁ, దత్త్వంబు తెలుపు
వేదాంతివరకు । సనిశమును దావకీన కటాక్షలబ్ధి।
నాత్మఁ గోరనివాఁ డొక్కఁడైన లేడు । సర్వకాలంబు
లందు ముజ్జగములందుఁ । గమలనిధిపుత్త్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౨౬

సీ॥ అల దేవతలకిచ్చు హవ్యంబునకుఁ బితృగణమున కొగి
నిచ్చు కవ్యమునకు । రాజసూయాద్యధ్వరక్రియాపూ
ర్తికిఁ, దత్కాలదేయమా దక్షిణలకు । సాధుతృప్తిఁ గొ
నర్చు సంతర్పణముల కాదటసేయ సప్తసంతానములకుఁ।
బున్నెంబరసిచేయు నన్నదానములకు, వైదికంబైన
వివాహములకు । సాధనప్రశస్తమా ధనానీకంబు । నీ క
టాక్షమున జనించుఁగాన। సిరులు నీవె భూరిపురుషార్థము
లు నీవె। వినుతసూరివారి విభుకుమారి॥ ౨౭

సీ॥ సకలేంద్రియములు చంచలభావమొందగ, వేధించు
ప్రబలవిరోధిసమితి । పరిపాకమై నిరంతర దుఃఖవృష్టిచే,
నల్లాడఁజేయు పూర్వాఘఫలము । సమయానుకూల నీచ
స్థానములఁజేరి కే కుందించుమందాది క్రూరదృష్టి । సృజి
యించువేళ వీరజసంభవుడు దరి కే ద్రుఁడవు కమ్మని

వ్రాయు దుడుకువ్రాలు జీవులను వ్రేలువంచలేదేవిధా
న । నీకటాక్షంబుగల నాఁడు లోకబాంధ । వాప్తిగల
పద్మములను నీహారమట్లు । కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౨౮

సీ॥ ఆశ్రయాశుండు మహాధనంబిడుచునంచుఁ, దలఁపులో
నమ్మి కొందఱు మనుజులు । విఘ్నేశ్వరుఁడు భూరివిభవ
ప్రదుండంచు, లోనెంచి కొందఱు మానవాళి । కాళి
దారిద్ర్య నిర్మూలకారణమంచుఁ, జర్చించి కొందఱు
జానపదులు దుర్వర్ణ శైలనాథుఁడు సంపద లొసంగ,
దక్షుఁడౌనంచుఁ గొందఱుజనంబు। భక్తిజేసి స్వల్పఫలము
గాంతురు సమై । శ్వర్యముల కమోఘసాధనంబు । త్వ
త్కటాక్షమనెడు తత్వం బరయలేక॥ వినుతసూరివారి
విభుకుమారి॥ ౨౯

సీ॥ గాఢభోధస్యంబుఁ గాంక్షించి కపిల గో,క్షీరముమ్మలిక
దూషించినట్లు । సారవిహీనప్రసన్నానురక్తిచే, మహిత
పీయూషంబు మానినట్లు । పితృవననిలయమపేక్షించి
ప్రాసాద, వాసంబు వలదని పాసినట్లు । మలినసంయుత
జంతుమాంసాభిలాషచేఁ బాయసాపూపముల్ వదలి
నట్లు । తమివరాటముదాల్చి జీవమణిఁ బాఱవైచురీతిగ
నల్పదేవతలనమ్మి । మానితైశ్వర్యదాయకివైన నిన్ను
వినుతిసేయరు పామరుల్ విష్ణుపత్ని॥ 30

సీ॥ నీహారబిందుసందోహంబుచే దవా,పిత్తంబు సమయునే వృష్టిలేక । జ్యోతిరిగణవిహారాతిశయంబుచేఁ, దమము దీఱునె రవ్యుదయములేక । స్వల్పనిదాఘ వృషంతివారంబుచేఁ • దాపంబడఁగునె పాథస్సులేక । శ్లక్ష్ణోపభుక్తిచే శాంతిఁబొందునె యశ,నాయ సమృద్ధోదనంబులేక । వసుధనట్టులె యితరదేవతలవలనఁ । బ్రబల దారిద్ర్యదోషముల్పాయునే త్వ । దంఘ్రిరాజీవయుగళ సేవాప్తిలేక। కమలనిధిపుత్త్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౧

సీ॥ ఉష్మాగమభవవాతోద్ధతి నింకునే, జలధి బాడవహ్నివలనఁగాక । వర్షధారాపరంపరలచేఁ జీలునే, ప్రాగ్భారనగముశంబమునఁగాక । ప్రతిదినోద్భూతాతపమునఁగాలునె మహా,రణ్యాంబుదవసంజ్వరమునఁగాక । స్వల్పతరోల్కావిసరముచేఁ దీఱునే, ధ్వాంతంబుద్విజరాజకాంతిఁగాక । తద్విధంబున సాధనాంతరముల న్న । శించునే గాఢ దారిద్ర్యసంచయంబు। తావకీన కటాక్షామృతముఁగాక। కమలనిధిపుత్త్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౨

సీ॥ పైబట్టలేక యిబ్బందిజెందినవాఁడు, శిరమున మకుటంబుచేవెలుంగుఁ । దినుట కన్నంబులేదని తలంచెడువాఁడు, దాతయై యన్నసత్రములువెట్టుఁ। గృహికి వప్రములేక క్లేశమొందెడువాఁడు, రాజాధిరాజై పురంబులేలుఁ । బీనోధ్నియానసారభేయిలేనట్టి వాఁ డశ్వగజోపేతుఁడై చెలంగు । నాలిచేఁ దిట్లుపడి గతిమాలువాఁడు । రాజస

భలందు భూరిగౌరవముఁగాంచు । నీకటాక్షంబు సోఁకిన
నిమిషమందుఁ । గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౩

సీ॥ తమ తమ పదవులెత్తఁటఁ గోలుపడకుండఁ, బాలింపుమ
నుచు దిక్పాలసతులు । తన భర్తఁగూర్చి యధ్వరము
లొనర్చు య, జ్వలకిమ్ము ధనమంచు శక్రపత్ని । సౌభా
గ్యలక్ష్మివై నాభక్తురాండ్రకై, దవతనంబిమ్మంచు భవు
నిరాణి । నను ధ్యానమొనరించు ఘనపండితుల దుర్ద,
శలు వాపుమంచు భాషావధూటి । తావకాంఘ్రియుగళ
మేవేళ సద్భక్తిఁ। గొలుచుచుండ జీవకోటు లన్య। గతుల
సౌఖ్యమొందఁగా నేర్తురే భళీ । వినుతసూరివారి విభు
కుమారి॥ ౩౪

సీ॥ కాంతిచే హేళితోఁ బంతమాడఁగ నేర్చుఁ, జల్వచే హిమ
మును గెల్వనేర్చు । గరిమచేఁ గులమహీధరము లేలఁగ
నేర్చుఁ, జంచలంబునమించు మించ నేర్చు । గాంభీర్యగుణ
ముచేఁ గంధినోర్వఁగ నేర్చు, వ్యాప్తిచే నింగి పేరడఁప
నేర్చు । సొబగుచే మన్మథాశుగము లెనయనేర్చు, నోర్పు
చే భువినెవ్వఁదీర్ప నేర్చు। నౌర నీకడకంటిచూపట్టి దిట్టి।
దని వచింపంగనెవ్వరి కలవిగాక । ప్రబలుచున్నది సర్వ
ప్రపంచమందుఁ। గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౫

సీ॥ జాళువా పసిఁడికచ్చపు బిడారమ్మడి, కాసునకిక్క
రొక్కములకూఁత । నునుమూలరాలకు గొనబుమీఁటిన
మన్కి, తమ్మికెంపులకు నిద్దపుఁగొటారు । పుల్లంటు

తాలకు బల్లిదంబగునట్లు, గరుడపచ్చలకు నిక్కంపుఁ
గొట్టు। రహిమీఱు పిల్లికన్నతనంబులకు గీము, పవడం
బులకు నున్కిపట్టు ముత్తె। ములకుఁ బుట్టిల్లు మానికం
బులకు నెలవు। వలువలకుఁ బ్రోవు నెఱితోడవులకుఁ
బ్రాపు కలుములకుఁ గాపు నీకడకంటిచూపు। కమల
నిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౩౬

తే॥ శ్రుతిశిరోభాగమందు సన్నుతులుగాంచి। దేవమానుల
మనములఁదేజరిల్లి। దాసుల లలాటములు పవిత్రంబొ
నర్చి। తనరు నీపాదములకు వందనము లక్ష్మి॥ ౩౭

సీ॥ రాత్రియుఁ బవలు విరామంబులేక శం, బరముల నిల్చి
తపంబొనర్చి। తావకాత్మజశింజినీవరమ్మగుబంభరములకు
స్వమధుపారం బొనర్చి। నీభర్త దక్షిణనేత్రమై తన
రారు, హంసునితోడ స్నేహంబు నెరపి। నీజ్యేష్ఠ
పుత్రుఁడై నెగడినయట్టి వా,గ్జానికాసనమై ప్రశాంతిఁ
గొలిచి। మైన కోకనదంబు నీయంఘ్రి యుగము। నకు
సమానముగాలేక నవసి నిశల। ముడుగుచున్నది జడ
భావమును భజించి। కమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౩౮

సీ॥ రక్తపాండజకులీరగ్రాహముఖ నీవె, జంతుస్థిత ప్రదేశ
మునఁ బొదలి। విషమునందావిర్భవించిన నిందాభ,
రముచేఁ గలంగి ఘుప్రిముల ముడిఁగి। గురువధూగమన
తత్పరుఁడై కృశించినదోషాకరుని స్వమిత్రునిగఁ గొలిచి।

సకల లోకములు తేజస్సుచే వెలయించు, లోకబాంధ
వుని నిరాకరించి। యప్రశస్తమైన హల్లకం బుపమాన।
మగునె తావకాంఘ్రియుగముతోడఁ। గనుక పొగడ
లేరు మునులైన సురులైన। వినుతసూరివారి విభు
కుమారి॥ ౩౯

సీ॥ ఆరంభశౌర్యమో యనునట్లు తొలినెలఁ, దోఁచి సర్వ
ర్తులఁదోఁపకుండుఁ। దనిజనిస్థానమా తరుశాఖ విడిచి
నం, తనె వివర్ణత్వఁ గైకొనుచు మగ్గుఁ। జననాడు
కాకంబుచే జీవనముగన్సు, గండుకోయిలకు నాకలియ
డంచుఁ। గొలఁదికాలములోనె కోమలత్వమువాసి, కారా
కుతీరై వికారమొందు। నిట్టిదోషములకు నట్టైనచిగు
రాకు। యెన్నిజన్మములు తపించినైనఁ। గాని తావ
కాంఘ్రి కమలసన్నిభమానె। వినుతసూరివారి విభుకు
మారి॥ ౪౦

చ॥ నవరత్నంబులలోఁ బ్రధాన రుచీలీ, నంజేయు నన్నింకఁ
గే। శవు నిల్లాలని పద్మరాగమణి నీ, సద్మాహ్వయం
బొంది దా। న విశాలంబగు కీర్తి లేకునికి వి, న్నాణం
బుతో, దావకాం। ఘ్రి విధాకారముఁదాల్చి లోకముల
రా, గిల్లెఁగదా భార్గవీ॥ ౪౧

తే॥ గడసగుట పిడిసానచేఁ గ్రంతవడుట। దారమునఁ గట్టు
వడుటయుఁ దప్పకునికి। విద్రుమము సాటిగాదు త్వద్వి
మలతర వ। రాంఘ్రులకులక్ష్మి సర్వలోకైకజనని॥ ౪౨

ఉ॥ తమ్ములమీఱి విద్రుమశ్రీ, తమ్ములదూఱి యమూల్య
శోరణ। త్వన్ముల(బోలి హల్లకవి, తానము నేలి మనో
హరప్రవా। ళమ్ముల(గేరి శ్రీహరి వి, లక్షణ వక్షముఁ
జేరి భూరిమో। దమ్మున(బొల్చు తావక ప, దమ్ములు
వేడెదనమ్మ భార్గవీ॥ ౮౩

చ॥ అమలినభక్తి శక్రచతు, రానన శంకరులాత్మ శీర్షకా।
గ్రమణులుసోఁక మ్రొక్కిలిడుకాలమునందుఁ దదీయకాంతి
చి। త్రములఁ దిరస్కరించి యమి, తంబగు నూతనరోచు
లిచ్చు పూ। తముగనొనర్చు తావక ప, దంబులు వేడెద
నమ్మ భార్గవీ॥ ౮౪

మ॥ హరివక్షస్థలమందు నిన్నని, త్వదీయాంఘ్రిద్వయామోఘ
సుం। దర శోణస్థితిఁ జెందఁగోరి హరి కంఠా,భోగభాగ
స్థమై। స్థిరభావంబున వ్రేలి కౌస్తుభము గా,సిం బొందుచే
కాని త్వ। చ్చరణాంభోజ నిభంబుగామి పాలిచెన్,
జాడ్యంబుచే భార్గవీ॥ ౮౫

మ॥ సమయాఖ్యాసముపేత పూరుషుఁ డశే, ష క్షేమ సం
పత్ప్రదా। ది మహాభోగము లందఁగోరి పురుదీ, ప్తిన్
లోహితాకారుఁడై। యమరెన్ సంధ్యలయందునట్లు
భవదీ, యాంఘ్రిప్రభన్ బోలినన్। సమకూర్చున్ నిజ
వాంఛితంబులను వి, శ్వాసంబుచే భార్గవీ॥ ౮౬

సీ॥ మహనీయ గాంగేయ మండనరచనోప, జరణమై తనరు
లాక్షారసంబు। దేవపూజాది వైదికా కార్యముల సక,

లంకోపయోగమా కుంకుమంబు। మానసీయ సమ
సుమంగలీ సముదయా। నంద ప్రదంబైన చందనంబు।
సకలరాజాధిరాజ నికేతనములలోఁ, దగు సుగంధములీను
మృగమదంబు। యింత పేరుఁగాంచె నింతి శ్రీహరిఁ
గూడు। సమయమందు నీవు చరణములకు। వేడ్కతోడఁ
బూసి విడుచుటఁగాబోలు। వినుతసూరివారి విభుకుమారి॥

మ॥ కలకాలంబు. వళక్షువర్ణయుతుఁడై, కన్పట్టు చంద్రుండు
రా। కలనాదిఁ భవదీయపాదతలసం, కాశంబుగాఁగోరి
ని। ర్మలతామ్రద్యుతిఁదోఁచుచుండునటు లా, రంభిం
చినఁ ద్వత్కృపా। ఫలలబ్ధిఁ విభవంబు లబ్బునను స,
ద్భావంబుచే భార్గవీ॥ ౭౭

సీ॥ జ్వాలల నీపాద సమలోహితముగాంచి, యగ్నిధనప్రదుండ
నఁగఁబరగెఁ। గిరణంబులందుఁ ద్వచ్చరణారుణముదాల్చి
హంసుఁడన్నప్రదుండై చెలంగెఁ। బౌర్ణమినాడి నీపద
తుల్యతామ్రాంశుఁడై, శశిసురుల కాహారమొసఁగె।
నరవిందజుఁడు తావకాంఘ్రితలాభశో, ణాంగుఁడై వర
సృష్టి కధిపుఁడయ్యె। నట్టి నీయజ్జ లస్మదీయాశయమున।
నిల్పి భజియింతుఁ గావున నీచదశలు। వాపి రక్షింపు
నవహేమ వాసుపత్ని। కమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౭౮

సీ॥ శూరవర్యులనంగఁ బేరుగాంచినవారు, కలలోఁ గినుక చేఁ
గనులయందు। ముత్తైదువులమంచు మోదమందెడువారు,

లలిగుంకుమముచే లలాటమందు । విత్తవంతులమంచు
విఱ్ఱవీగెడువారు, వరవిద్రుమముచే నురమునందుఁ । బ్రభు
వులమని మిట్టిపడువారు పద్మరా, గంబులచే శీర్షకంబు
లందుఁ । దల్లి నీదుపాలతలసన్నికాశమౌ । శోణకాంతి
దాల్చుచుందురట్లు । కాకయున్న మేలుకలుగదు తమ
కంచు । వినుతసూరివారి విభుకుమారి॥ ౯౦

సీ॥ ఉరుతరపుణ్యకార్యోపయోగంబులై, వెలయు సుందర
పాణితలములందు । ఘనకరశాఖాప్రకరరక్షణప్రథా,
నంబులైన పునర్భవంబులందు । సకలపదార్థ భక్షణసాధ
నంబులై, తనరారునట్టి దంతములయందు । భాషాప్రపం
చంబు భాషించువేళ నా, ధారమౌ రదనచ్ఛదముల
యందుఁ । దావకాంఘ్రితుల్య తామ్రవర్ణముగల । వారె
భూరి ద్రవ్యవంతులగుచు । జయముగాంతురనుచు సాము
ద్రికమునందు । విశదమయ్యెగాదె విష్ణుపత్ని॥ ౯౧

మ॥ హరిచే భోగములంద నేగుతఱి నీ, వంఘ్రుల్ పయిన్
మోపఁగా । హరితల్పంబదు పన్నగాధిపుఁ డ, భ్రానంద
సంయుక్తిఁ గ । గ్గురుపాటొందఁగఁ దత్ఫణాళిఁబొడమెన్,
గోటీరతుల్యంబులై । పురురత్నంబు లసంతుఁ డందున
గదా, భోగీంద్రుఁడౌ టంబుజా॥ ౯౨

మ॥ తమి నీవుండెడు చక్రివక్షమున ము, క్తాహారముల్
డోలల । ట్లమరంగా నొగి నూఁదియూఁగ భవదీ, యాం
ఘ్రిద్వయీ కోమల । త్వము జింతించి లతాంతమాల్య

ములమీఁదఁ బెట్టి యప్పురుషో, త్తముఁ డానంద మొన
ర్చుచుండునట కాదా పంకజాతాలయా॥ ౫౩

ఉ॥ ఆకస మప్పు డప్పు డరు, ణాకృతిఁదాల్చి భవత్పదాం
బుజ । స్వీకృతకాంతిచేత విల, సిల్లితి నన్నెడబాయకమ్మ
ద । శ్రీకరశాయిపత్నియని, వేడుచునున్నది నిన్నుఁగాని
చో । నాకగుణంబు శబ్దమె య, నం బని యేమి కుశేశ
యాలయా॥ ౫౪

ఉ॥ అంగదలఁక్షరించు భవదంఘ్రిజరేఖ లపార వేద వే
దాంగములై పురాణకథ, లై యితిహాసములై సమస్త
పు । ణ్యాంగములైన యక్షరము, లై కనుపట్టె జగం
బుపై నటా । టంగద విద్యచే బుధులు డబ్బు గణింతురు
శ్రీవధూమణి॥ ౫౫

చ॥ చదువులకెల్లఁ ద్వచ్చరణసారసలేఖలు కారణంబులై ।
పొదలుటెఱుంగలేని కవి, పుంగవులోలి భజింతురి
సాహితీప్రసిదుల నిత్యుద్రదేవతలఁ బాపవినాశనహేతువా
వియ । న్నది విడనాడిపల్వలము, నంబడి గ్రుంకినరీతి
భార్గవీ॥ ౫౬

సీ॥ కమనీయ కనకాంశుక ఖ్యాతిచేమించి, పురుషోత్తముం
డను బిరుదుగాంచి । సంఫుల్లపద్మలోచన సమాఖ్యా
వహించి, పరమసత్యగుణప్రాభవమునొంది । తన నాభి
నంబుజాసను జనింపఁగఁజేసి, మోక్షప్రదాయక దీక్ష
నలరి । వర నిత్యసూరిస్తవములోలిఁ గ్రాపించి, పరమ

పదంబులోపల వసించి । వెలయు నారాయణుని యుర
స్థల మనార, తాలయంబుగ మెలఁగు త్వదంఘ్రియుగము
కన్నుగవనద్ది యుత్తమాంగమున నిల్పి। ధ్యానమొనరించు
టెప్పుడో తల్లి లక్ష్మి॥ ౫౭

సీ॥ అజ్ఞానయుక్తులై యఖిలదేహములచేఁ, బ్రాసించు సంసార
బంధముడిపి। నిర్ధానగుణులై యనేకజన్మముల నా, ర్జిం
చిన ఘోర దారిద్ర్యమడఁచి। కరుణా విరహితులై కడ
చన్నసావి హిం, సారతిఁ జేయు దోషములువాపి। శ్రద్ధా
విహీనులై సర్వదశలలోనఁ। దత్వ చింతనలేని తప్పు
మఱచి। మ్రొక్కినంతనె భక్తసమూహములకు। భుక్తి
ముక్తులొసంగు త్వత్పూజనీయ। పదసరోజద్వయంబు
నేఁబ్రస్తుతింతుఁ। గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౫౮

ఉ॥ తావకపాదరేఖలు ని, ధానములట్లు సమస్త దేశభా ।
షావళి కక్షరంబులయి, నందునఁగాదె తదీయభవ్య భా ।
షావిధిదక్షులై చదివి, నట్టి కరుల్ వివిధాధికార సం ।
భావనలుఁ ధనంబులును, భాగ్యములొందుదు రంబు
జాలయా॥ ౫౯

ఉ॥ పాదమునం బదంబనఁగఁ, బద్యమునందుఁ జతుర్థ
భాగమౌఁ। గాదె మఱిఁ బదం బనఁగఁ, గ్రాలును శబ్ద
ముపేరఁబాట నీ। పాదసరోజ సంజనిత, భావుకరేఖల
శేషసత్త్వబం। ధాదుల కక్షరంబు లయినందున నంచుఁ
దలంతు భార్గవీ॥ ౬౦

మ॥ కవివర్యుల్ విమలప్రబంధరచనా, కాలంబునందాదిభ।
ద్రవిభూతుల్ సమకూర్చు నీపదము లారాధించి కాబో
లు నో। క్క వర్గ దావక నామధేయమగు శ్రీ, కారా
క్షరంబుంచి యు। త్సవము ల్గాంతురు రెండులోకముల
నో, చక్రిప్రియా భార్గవీ॥ ౬౧

సీ॥ త్వత్పాదతల నిరంతర నిర్మలారుణ, ప్రభలచే వరపద్మ
రాగమణులు। తావకాంఘ్ర్యంగుళీపావనరుచిచే బ్రొ,
హ్మద్రక్తిమోపేత విద్రుమములు। భవదీయపద పునర్భవ
వరండామోఘ, కాంతిచే వజ్రముక్తాఫలములు। నీదు
పదుపరిజనిత మహాద్యుతులచే, వెలజెప్పఁగారాని వివిధ
మణులు। పొడమెదుగ్ధాబ్ధిలో నీవు పుట్టువేళ। నందునం
గద రత్నాకరాఖ్యచేఁ బ్ర। సిద్ధిఁగాంచె సముద్రుండు
సిరులమించి। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౬౨

చ॥ వరమణులెల్ల నీచరణ వారిజకాంతులచే జనించుటన్।
గరిమవహించె నంచెఱిఁగి, కాదె తదాఖ్యను గౌరవించి
యం। బ రమణీయమ్యె నక్కమల, బంధుఁడు శేషుఁ
డశేషమా మణుల్। శిరమునఁదాల్చె నొక్కమణి, చే
సిరిగాంచె సురేంద్రుఁ డబ్ధిజా॥ ౬౩

సీ॥ భూగర్భమున డాఁగి భూరికాంతల రేఁగి యామెరత్న
గర్భాఖ్య యొసఁగి। జనకునింట వసించి ఘన విభూతుల
పెంచి, యన్నరాధిపుని రాజర్షిఁ జేసి। మునుల పల్లెలు
పొచ్చి ఘనతపంబులుమెచ్చి, యమ్మహాత్ముల కెల్ల నభ

యమిచ్చి । రాము నంకముఁ జేరి రహిసౌఖ్యములఁ గూర్చి,
యారాఘవుని యశంబందఁ జేసి। వెలయు తావక పాదా
రవిందయుగము । మన్మనఃపద్మమున నిల్చి మలినములు
స । మస్తమును వాపి సిరులిచ్చి మనుచుఁ గాత । కమలనిధి
పుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౬౮

చ॥ ఇరువదియేడుమంది మిము నెన్నఁగ, మాపదిమందిలోన
నొ । క్కరొకరి కుద్ధిగాఁ గలరె, కాంతులయందని రిక్క
పిండుతో । బరవస మొప్ప మేలములు పల్కుచు భక్తజనా
ళి నేలు త్వ । చ్చరణ నఖాంకురప్రభలు, సన్నుతి సేయుదు
నమ్మ భార్గవీ॥ ౬౯

సీ॥ దోషాకర ప్రభాతుల్యంబుగా లేక, రాకల నోదుగు తారల
హసించి । సానఁ బెట్టినదాఁక మానికంబని యెన్నరాని
తీరొందు వజ్రముల నెన్ని । విషధరాశ్రయముచే విషరాశి
యందు జ, న్మముగన్న ముక్తాఫలముల దూఱి । కంటక
సంయుతాగమమునఁ బుట్టి వె, ల్వాలఁ బాఱు మొగలి రేకుల
నదల్చి । వెలయు తావకపాదారవింద నఖర । కాం
తులు మదీయ పాపాంధకారమడఁగఁ । జేసి సిరులొనఁ
గూర్చి రక్షించుఁ గాక। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥

సీ॥ కదలనేరని శిలాకారమొందినఁగాని, యద్రిరాజయ్యె
హిమాలయంబు, స్థావరంబై జడస్థలి జనించినఁగాని,
కామితప్రదయయ్యెఁ గల్పతరువు । క్రూరకార్యములచేఁ
బేరుగాంచినఁగాని, లలిమృగేంద్రుండయ్యెఁ దెలిమెకంబు।

కసవుచే జీవించు పసిమైనఁగాని దా, రిద్ర్యంబులడఁచె
బహిర్ముఖాస్య। తావకాంఘ్రినఖర ధవళకాంతులఁగొంచె।
మప్పుగొనుటఁజేసి యంతలేసి। సిరులనొందెఁగాని గిరి
తరుతిర్యక్కు। లిట్టిపదవులొందుటెట్లు లక్ష్మి॥ ౬౭

సీ॥ ఆకాశగంగ త్రిలోకపావనియయ్యె, ఖర్జూరగిరి శివాగా
రమయ్యె। ద్విజరాజు తారకాధిపుఁడయ్యె నమృతంబు,
దైవత జీవనాధారమయ్యె। దంభోళిగిరిగర్వ దళనసాధన
మయ్యె, వాణి విద్యాప్రాభవంబుగాంచె। సురమునీంద్రుఁడు
జరామరణంబుల జయించె, నిశితకంఠుఁడణిమాది సిద్ధు
లొందె। శ్రీనిధాన తావకీనాంఘ్రి నఖరప్ర। భాస
మాన ధవళవర్ణమెనసి। గొప్పవారిప్రాపు కొంచెంబు
దెచ్చునే। వినుతసూరివారి విభుకుమారి॥ ౬౮

సీ॥ శత్రుసంహారంబు సల్పనెంచెడువేళ, వారుణవజ్రాయుధం
బులగుచు। దారిద్ర్యదోషాపహారంబరయు సావి,లాణ్యా
ముక్తాఫలంబులగుచు। హృత్తాపతిమిర నివృత్తిఁగోరెడు
తతిఁ, బ్రాలేయ రశ్మి బింబంబు లగుచు। క్షుత్పిపాసా
శాంతి సుఖమపేక్షించుచో, సారసుధావిప్రుషంబులగుచు।
భక్తులనుబ్రోచు భవదీయ పాదనఖవి। తానము మదీయ
దైన్య విస్తారమడఁచి। రక్షణమొనర్చుగాక నిరంతరంబు।
కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౬౯

మ॥ ఖర నక్తంచర యూథముల్ శితశరా, ఘంబగ్గుణోక్షిన్
గూర్చి శ్రీ। హరి వక్షస్థలి నేయువేళలఁ దదీయాస్త్రం

కసవుచే జీవించు పసిమైనఁగాని దా, రిద్ర్యంబులడఁచె
బర్హిర్ముఖాస్న। తావకాంఘ్రినఖర ధవళకాంతులఁగొంచె।
మప్పుగొనుటఁజేసి యంతలేసి। సిరులనొందెఁగాని గిరి
తరుతిర్యక్కు। లిట్టిపదవులొందుటెట్లు లక్ష్మి॥ ౬౭

సీ॥ ఆకాశగంగ త్రిలోకపావనియయ్యె, ఖర్జూరగిరి శివాగా
రమయ్యె। ద్విజరాజు తారకాధిపుఁడయ్యె నమృతంబు,
దైవత జీవనాధారమయ్యె। దంభోళిగిరిగర్వ దళనసాధన
మయ్యె,వాణి విద్యాప్రాభవంబుగాంచె।సురమునీంద్రుఁడు
జరామరణంబుల జయించె, నిశితకంఠుఁడణిమాది సిద్ధు
లొందె। శ్రీనిధాన తావకీనాంఘ్రి నఖర ప్ర। భాస
మాన ధవళవర్ణమెనసి। గొప్పవారిప్రాపు కొంచెంబు
దెచ్చునే। వినుతసూరివారి విభుకుమారి॥ ౬౮

సీ॥ శత్రుసంహారంబు సల్పనెంచెడువేళ, వారుణవజ్రాయుధం
బులగుచు। దారిద్ర్యదోషాపహారంబరయు సావి,లాణ్యా
ముక్తాఫలంబులగుచు। హృత్తాపతిమిర నివృత్తిఁగోరెడు
తతిఁ, బ్రాలేయ రశ్మి బింబంబు లగుచు। క్షుత్పిపాసా
శాంతి సుఖమపేక్షించుచో,సారసుధావిప్రుషంబులగుచు।
భక్తులనుబ్రోచు భవదీయ పాదనఖవి। తానము మదీయ
దైన్య విస్తారమడఁచి। రక్షణమొనర్చుగాక నిరంతరంబు।
కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౬౯

మ॥ ఖర నక్తంచర యూథముల్ శితశరా, ఘంబగ్గురిక్
గూర్చి శ్రీ। హరి వక్షస్థలి నేయువేళలఁ దదీయాస్త్రం

బులన్ బూలనూ। దిరి వేమిటి తొలంచికందక రహిం,
దీపించు యుష్మన్నఖాం । కురముల్ భాసిలుగాత నాదు
మది వైకుంఠప్రియా భార్గవీ॥ ౨౦

ఉ॥ చీరి హిరణ్య నాశనము సేసి నిజాశ్రితు బుజ్జగించు దై ।
త్యారి నఖాళికన్న విను,మంబ జగత్త్రతి కెల్లకాలముఁ ।
భూరిహిరణ్యమిచ్చి సుఖ పూర్ణులఁజేయు భవన్నఖంబులే।
సారము లంచు నెంచుకొని, సన్నుతి సేయుదునమ్మ
భార్గవీ॥ ౨౧

ఉ॥ వారణసంఘమేల ఫణివల్లభుఁడేలనగంబులేలభూ।దారము
కచ్ఛపంబును వృథాగద చూడు మజాండభాండముల్ ।
భోరున నెత్తుచుంటి నిను,పోలికి శ్రీహరి మ్రోలమీటు
నీ।గోరు లమోఘభక్తి సమ,కూర నుతింతుఁ గుశేశయా
లయా॥ ౨౨

చ॥ అమలినమైన నీదు నఖ,రాఘమె బాణకృపాణధారలై।
యమరె నటంచు నెంచెద న,టౌటగదా జయలక్ష్మిఁ
గోరుచో । సమరమునందు శూరులరు,సంబునఁదాల్చి
విరోధివిక్రమో । ద్ధుర మడఁగించి రాష్ట్రములు, తోడనె
కాంతురు పంకజాలయా॥ ౨౩

సీ॥ ఏవిభు చరణరాజీవ సంప్రాప్తికై, పరమసంయములు తపం
బొనర్తు । రేమహావిష్ణుపత్కోకమలస్పర్శచే, విష్టపత్రి
యము పవిత్రమయ్యె । నేవాసుదేవుని పావనాంఘ్రిజ
నించి, గంగపుణ్యమున విఖ్యాతిఁబడసె। నేపూరుషోత్తము

శ్రీపాదరజముచే, గౌతమాంగన శుభాకారమొందె । నట్టినారాయణుని వక్షమందు నూత్న । గౌరముఁ గాంచు త్వత్పాదనీరజములు । సిరుల నోనఁగూర్చి మమ్ము రక్షించుగాత। కమలనిధిపుత్రి నిఖిల లోకజనయిత్రి॥ ౭౪

సీ॥ సౌమిత్రి పదునాల్గు సములునిద్రాన్నవర్జితుఁడై సుబుద్ధిఁబూజించెనెద్ది । హనుమంతుఁడబ్ధిలంఘన ముఖశ్రీముము లొక్కటఁదొలంగఁగభక్తిఁగాంచెనెద్ది। సరమ దశాస్య శాసన భయం బెడమాని, వినతు లర్పించి సేవించె నెద్ది । సప్తార్చిసంజ్వర స్వాభావికము వీడి, యెలమితో శిఖల ధరించెనెద్ది । యట్టి నీపదద్వయంబు మదంతరం । గాంబుజమున నిలిచి యఘములడఁచి । సౌఖ్యకరము లైన సంపదలిడుగాక। వినుత సూరివారి విభుకుమారి॥ ౭౫

చ॥ లవకుశ నామకాత్మజులు,లాలసతో నతులాచరింప న । క్కువలశిరోక్షి పాలఫల,కంబులపై విలసిల్లి వారికు । త్సవములుగానసాహితులు,దారయశంబు లొసంగి నాకు సం । భవ నుతమైన నీదు పద,పద్మము లాత్మనుతింతు భార్గవీ॥ ౭౬

సీ॥ రామనామస్మరణామోఘమహిమచే నెవ్వాఁడు, బ్రహ్మమునీంద్రుఁడయ్యె । ఛందోనిబద్ధ పరిశస్తామలశ్లోక, మాది నేపుణ్యునాస్యమున వెడలె । రామాయణ గ్రంథ రచనార్థ మెవఁడుభా,షాప్రాణనాథప్రసాద మొందెఁ।గాల త్రయమున సత్కవిజన స్తోత్రార్హ,కవితచే నెవ్వాఁడు

కాలిలె జగతి। నట్టి వాల్మీకిమౌని మహాంతరంగ । పంక
జంబున వెలయు నీపాదయుగళ । మాత్మలోఁ బలఁ జిం
తింతు ననుదినంబు । కమలనిధి పుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౭౭

సీ॥ ఎండిపోయిన మ్రాఁకు లిగురించె గోడ్రాలి, తనము గై
కొన్న చెట్లును ఫలించె । సలిలవిహీన కాసారముల్ నిండి
సౌ,గంధి కాంభోజములు కలిగి చెలఁగె । దానవ కృత
బాధఁ దల్లడిల్లిన మునీ,శ్వరుల చిత్తములు ప్రశాంతిఁ
బొందె । నామ్నాయ పఠన హోమాగ్ని ధూమములచే,
నరవివర్ధిల్లె నాశ్రమములెల్ల । దండకను తావకీన పాదములు
సోఁకి । నంతమాత్రములోనఁ దదంఘ్రియుగము । నిలుప
గదవమ్మ నామనోనీరజమునఁ। గమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౭౮

సీ॥ తోరమై పండు ముక్కారుపంటలచేత, రమణీయపద్మాకర
ములచేత । ముప్పూటఁ బాలిచ్చు మొదవులచేత సం,తత
మొప్పునన్నసత్రములచేత । వలయునప్పుడు తోఁచు వా
ర్షాగమముచేతఁ, గమనీయ రాజమార్గములచేత । జాళు
వామములౌ సౌధపంక్తులచేతఁ, ద్రిదశాభులగు జానప
దులచేత । గజహయంబులచే మణిగణముచేత । వెలసె
సాకేతపురలక్ష్మి వృద్ధిమై త్వ । దంఘ్రియుగళంబు ధరి
యించినన్నినాళ్లు। కమలనిధిపుత్రి నిఖిలోకజనయిత్రి॥ ౭౯

సీ॥ దేవతాంతర పాదసేవాఫలంబు లా, సించి మ్రొక్కులిడు
నాశీర్షమందుఁ। దరుణీజనాంగసౌందర్యంబు నలయించి,
కాంచు మన్నేత్రయుగంబునందు। వివిధకిల్బిషజనవృద్ధి
కారమై, మాలిన్యమొందు నామనమునందు। నిర్దోష
పాండిత్య నియమం బెఱుంగక కావించుచున్న మత్క
వితయందుఁ। దావకీనపాదతామరసంబు ల। పారకరుణ
మోపి పావనముగఁ। జేసి సద్యశంబుఁ జెందింపవే తల్లి॥
వినుతసూరివారి విభుకుమారి॥ ౧౦

సీ॥ ఘనపుణ్యమేది స్వర్గచ్యుతుండైన యిం, ద్రద్యుమ్ననకు
యశోదానమిచ్చె। ధననాథుఁడని లోకమున సమాఖ్య
వహించు। వానినియింటి నిధానమయ్యె। సర్వకాలము
జీవసంతానములకు నా, ధారమౌ భూమి నొదలధరించె।
సారసాక్షు దశావతారంబు లందొక్క। టిదియన్న పేరు
చే నింపుగాంచె। భవ్యకచ్ఛపంబు భవదీయపాదోర్ధ్వ।
భాగములకు నీడుపడినకతన। గొప్పవారిచెల్మి కొం
చెంబువాపదే। వినుతసూరివారి విభుకుమారి॥ ౧౧

క॥ రాగద్వేషాదుల నొగిఁ బోగొట్టి ధనంబులొసఁగి పోరి
భక్తాళిఁ। రాగిల్లఁజేయు నీనెఱి। మీఁగాళ్ళు నుతించెద
సుమీ హరిపత్నీ॥ ౧౨

తే॥ ప్రత్యహము హేమవాసుని పాణియుగళి। చేత నూతన
మర్యాదఁ జెంది భక్త। వరుల నేత్రలలాటముల్ సిరులఁ
జెందఁ। జేయు మీఁగాళ్ళు సన్నుతించెదను లక్ష్మి॥ ౧౩

సీ॥ జన్మంబుచేఁ గ్రూరసత్వమౌ మకరంబు, శ్రీదుసద్మమున
నిక్షేపమయ్యె । నిరతంబు రొంపిలో నెగడియు వరిపొట్ట,
లతుల శ్రీమంతుల కన్నుమొసఁగెఁ । బ్రాణాంతకోగ్ర
రోపగ్రహంబులయ్యు దూ । ణములు శూరుల మూఁపు
రములనెక్కె । గోముఖంబునకన్న గోవుతోఁక ప్రభాత,
దర్శనయోగ్యమై తనరె జగతి । భవ్యమైన నీదు ప్రస్తు
తాయు గోపమౌ । నంబులగువైభవంబుగాంచె । గరిమ
నిట్టి భజించిసిరులొందు టబ్రమే । వినుతసూరివారి విభు
కుమారి॥ ౮౪

క॥ బెడిదపులేములు నీములఁ । బోడమఁగ దిగఁద్రొక్కి భక్త
పుంగవులకు శ్రీ । లోడఁగూరిచి పోషించెడు నీమడమలు
వినువింతు నాదుమనమున లక్ష్మీ॥ ౮౫

క॥ విప్పగు సాముద్రికమునఁ । దప్పులు సవరించు యోగ్య
తాధ్వజములచే । నొప్పారు నీదుజానువు । లెప్పుడు
సద్భక్తితో నుతించెద లక్ష్మీ॥ ౮౬

క॥ తావక జానుయుగోపరి । నీవ లగ్నమునకుఁ గ్రింద నెటి
నొప్పు మనో । జ్ఞావయవస్తుతికార్యము । శ్రీవిష్ణుని
కర్తృ మని వచించెద లక్ష్మీ॥ ౮౭

సీ॥ నీనివాసంబైన నీరేజములకు బాం, ధవుఁడౌట యోజించి
ధామనిధిని । నీసహోదరుఁడై జనించుటఁజేసి స, త్కారా
ర్హుఁడనుచు నీహారకరుని । నీసోదరుని భార్యలై సదా పరి
చర్య, సల్పువారనుచు నక్షత్రములను । సమూతురాటఁ

ద్రిలోకపావనకీర్తి । విలసిల్లెననుచు నవ్విష్ణుపతిని। దాల్చి
యాకసంబు తత్పుణ్యమునసీవ । లగ్నసామ్యమై చెలంగె
నెపుడు।గగనలక్ష్మియన్న గౌరవంబడిగదా।వినుతసూరి
వారి విభుకుమారి॥ ౮౮

సీ॥ పాతాళమునకేగి బ్రతుకు గాంచెదనన్న, బలిచక్రవర్తి
కిబ్బందిగలుగు । భూలోకమందుఁ గాపురము సేయుదు
నన్న, క్షామంబుచే జనుల్ చత్తురోలి । స్వర్గలోకమున
వాసముసేయఁజూతునా, కల్పవృక్షాదుల ఖ్యాతితగ్గు ।
నిత్యవిభూతిలో నివసింతునందునా, సరణితోఁపదు పోవ
శక్తి లేదు । నిలువ నీడలేదు నీవైనరక్షింపు । మని
నుతించు లేమినాదరించి । నడుమునందుఁ దాల్చినావంచు
వినుతింతు వినుతసూరివారి విభుకుమారి॥ ౮౯

సీ॥ ధాత్రిలోపల దీనిదాఁచియుంచెదనన్న, సర్వౌషధులకు
నాశనము గలుగు । పానీయములయందుఁ దీని నుంచెద
నన్న, దప్పిచే లోకము ల్తల్లడిల్లుఁ । దేజస్సునందున దీని
నుంచెదనన్న, హవ్యకవ్యముల పేరడఁగిపోవు । మారుతం
బున దీని మలయఁ జేయుదునన్న, శ్వాసమాగినదేహ
సంఘము మీల్గు । నింగినుంచిన వృష్టికి భంగమొదవు ।
నని తలఁచి లేమి నాత్మమధ్యంబునందు । నిలిపినావని
తోఁచు జీవులకుఁదల్లి । వగుట బలుమేలుగోరి శ్రీహరి
పురంధ్రి॥ ౯౦

సీ॥ తనయంకమున నిల్పుకొని హేమవాసుండు, పిడికిలించు
కుటనై కడగువేళ । నవరత్ననిర్మితానర్ఘ్యమంజులశకల,

రీక లాపంబు ధరించువేళ, రమణీయ కార్తస్వరమయాం
తరీ పై, తాంచలంబొగి సవరించువేళఁ । బరిహాససిద్ధికై
పంకజాక్షుండు పాణి, తలముల నిన్నెత్తఁదలఁచువేళ ।
మధ్యమునఁ దోఁపవలదుసుమా యటంచు । లేమిఁ
బోనాడి వెలయు తల్లీ భవత్త్వ । భావ మొంతని మదిలో
నఁ బ్రస్తుతింతు। కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౯౧

తే॥ భూరిసౌందర్యలహరిలోఁ బొడమినట్టి । నీటిసుడి చంద
మున వెన్నునికి ముదంబుఁ । గూర్చు భవదీయ నాభి
నపారభక్తి । సన్నుతించెద నో పంచశరసవిత్రి॥ ౯౨

సీ॥ మండూకవాసమై మర్యాద చెడకున్నఁ, బ్రిహిసమానం
బని పలుకవచ్చుఁ । బ్రబలజంబాల సంబంధంబు లేకున్న
మడుగున కెనయంచు నుడువవచ్చు । సందులాకులులేక
చదరంబుగానున్న, బండికంటికి జతపరుపవచ్చు । గాలి
మిక్కుటమైన రాలిపోవకయున్నఁ, బొన్నపూ సాటిగా
నెన్నవచ్చుఁ । గాని తద్దోషములు గలవానితోడఁ ।
బోల్చుటెట్లను శంక విబుధుల కొసఁగు । నీదునాభి
నుతింతు ననేకగతులఁ । కమలనిధిపుత్రి నిఖిలలోక
జనయిత్రి॥ ౯౩

ఆ॥ నడుమునందు హస్తమిడి చక్రి పైభాగ । మెచ్చొ క్రింది
భాగ మెచ్చొ యనుచు । నొరిమఁ దూఁచ వ్రేళ్ళ
నొరయు రేఖలనంగ । వెలయు నీదు వళులు దలఁతు
లక్ష్మి॥ ౯౪

చ॥ అలలకు నాలయంబగు మ, హాంబుధి కీవు కుమారివౌట
నీ। వళులుతదూర్మ్ములోయనఁగ, భాసిలుచున్నవి తండ్రి
పోలికల్। కలుగుట నైజమేకద జ, గంబుల గాదిలిబిడ్డ
కంచు న। జ్జలజదళాక్షుఁ డన్న విని, చయ్యన నవ్వుదు
గాదె భార్గవీ॥ ౯౫

ఆ॥ జఘనపాళినుండి స్తనపర్వతములకుఁ। బ్రాఁకఁగోరు
హేమవాసునకుఁ బు। నీతమైనయట్టి నిచ్చెనమెట్లన।
వెలయు నీదు వళులు దలఁతు లక్ష్మి॥ ౯౬

క॥ త్రివళీయుతమై స్వకీయ। ధవుఁడగు హరిఁ గౌఁగిలించు
తటి నతనికి ను। త్సవమిడు నీదు కృశోదర। మవిరళ
భక్తి న్నుతింతు నంగజజననీ॥ ౯౭

సీ॥ పూవింటి దొర శరంబులఁ గలంగినవేళ, నవనీధరంబులై
యాదరించెఁ। బరితాపదారిద్ర్య భరముగాంచినవేళ,
స్వర్ణకుంభములై చక్కఁ బ్రోచెఁ। గామాఖ్యపిత్తరోగ
మునఁ గుందెడువేళ, గజనిమ్మపండ్లై వికారమడఁచె।
దశవిధావస్థాపథములఁ గుమ్మరువేళ, దంతికుంభంబులై
వంతదీర్చె। ననుభవత్కుచంబులని సరోజాక్షుండు।
సరసమాడువేళ బెరయు నీదు। మందహాసమిచ్చు
మాకాయురారోగ్య। విభవకీర్తులెపుడు విష్ణుపత్ని॥ ౯౮

సీ॥ జన్నంపుఁబందిరై పొన్నగంటినిఁగూల్చి, పైఁడిచూలాలిఁ
గాపాడునాడు। మానిసి సింగమై మానిసిదిండిరూ, పటిఁ
జేసి కూన నూరార్చునాడు। బంతితేరులతేని పట్టిమై

సోఁకు మూఁ, కలద్రుంచి తపసులఁ గాచునాడు। ప్రేపల్లెఁ
గుబ్బ్రుడై వెసఁ గల్లరులఁజంపి, లలినేలబరువెల్ల డులుచు
నాడు। కలిగినట్టి సేద తొలఁగంగ నక్కునఁ। దాఁకి
బసిఁడివల్వ దారి కతుల। సౌఖ్యమిడిన నీకుచద్వయం
బెన్నంగ। నలువ చెలువకైనఁదలమె లక్ష్మి॥ ౯౯

చ॥ సుమశరముల్ నిమేషమున, సొంపుచెదర్ బరువేది
కావునర్। గమలనిపూవుదండల ని, కాంక్షవహించితి
మచ్ఛిరోధి పా। గమున ధరింపవే యనుచుఁ, గంజదళా
క్షుఁడు నవ్వువేళ నే। ర్పమరఁగఁ గాఁగలింతువుగద,
మ్మ భుజంబులుసాచి భార్గవీ॥ ౧౦౦

ఆ॥ దేవతరువునందుఁ దీవలచందానఁ। గాఁగలింపఁగోరి కన
కవాసు। మేనఁబెనఁచువేళ జానొప్పునీచేతు।లతులభక్తిఁ
దలఁతునమ్మలక్ష్మి॥ ౧౦౧

ఉ॥ చేడియ నీదు కేలుగవ, చెందిన సోయగమెంచి చూచి
మే। మీడగుఁటన్ని జన్మముల, కేని లభింపదటంచుఁ
దమ్మి పూఁ। దూఁడులు నీటదాఁగెనని, తోయజనా
భుఁ పల్కువేళలర్। వ్రీడజనింపహాసమున, వేడుకసేయుదు
వంబుజాలయా॥ ౧౦౨

మ॥ గరిమన్ శ్రీహరి దివ్యపాదములపైఁ, గ్రమోరుయుగ్మం
బుపై। వర బాహాయుగళంబుపై నడుముపై, వక్షంబుపై
మేనిపైఁ। బరుకాంతిన్ విలసిల్లు గండములపై, బొల్పారు
చున్నట్టి నీ। కరపద్మంబులు సన్నుతించెద నమో,
ఘప్రేమతో భార్గవీ॥ ౧౦౩

సీ॥ పరువుదప్పినయంతఁ బగిలి రెండైకూలు, పెసరకాయల
జగా బింకమెంత। ననకారుతప్పినంతనె జరాభావంబు,
చేఁ గూలు చిగురాకు చెల్వమెంత। పొలఁతుకగ్గమై గళ
ములందునఁజేరి, తూగాడు పవడంపు తీఁగలెంత। మధు
పాళిచే స్వీయమధువెల్లకాలంబు పోకార్చుకొను తమ్మి
రేకులెంత। మాకనుచు సర్వజగముల మాఱులేక।
వెలయు నీపాణితలముల వ్రేళ్ళనోలి। నతులొాలర్చెద
వేవేలగతులనోలిఁ। గమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥

సీ॥ ప్రబలలావణ్య సంపత్సమేతంబులౌ, చినుకుపూసలు నీట
మునిగియుంట। ఘనతరస్నిగ్ధ సంకలితమై తనరారు,
మొగలిరేకులు ముండ్లనెగులువడుట। శ్వేతవర్ణఖ్యాతిఁ
జెందిన వజ్రంబు, తెలిగంటిదారయొలి నిలికియుంట।
విస్తారకాంతిచే విలసిల్లుతారలు, లజ్జచేత మహాబిలంబు
చొరుట। లంబ నీదు కరరుహంబులతో సరి। తూఁగ
లేమి ననుచుఁ దోఁచుచుండె। సిరులుకొంచెమైన సిర
మెత్తవీలౌనె। వినుతసూరివారి విభుకుమారి॥ ౧౦౪

సీ॥ సమరరంగమున విక్రమవంతులకు మహో, త్సాహ
వాద్యంబై ప్రశస్తిఁగాంచె। శ్రుతిహితాచార సంగత
మానసులకెల్లఁ, దీర్ఘయోగ్యంబై ప్రతిష్ఠఁగాంచె। ధన
నాథుఁడని మహత్తర యశంబునుగన్న, శ్రీమనికొక్క
నిక్షేపమయ్యెఁ। బాంచజన్యఖ్యాతిఁ బడసి శ్రీవిష్ణు
పం, చాయుధంబుల నొక్కఁడై చరించె। సంకు నీదు
కంఠ సామ్యమొందుటఁజేసి। యింతగౌరవంబు నెనయఁ

గలిగె । నంబ వైభవంబు లరుదె నీకృపగన్న వినుత
సూరివారి విభుకుమారి॥ ౧౦౬

ఆ॥ పరిణయ కలహావేళఁ బంకేరుహాక్షుఁ డూ । రార్చుచోఁ
దదీయ హస్తయుగళి । చేత గౌరవంబుచెందు నీచిబు
కంబు । భావమున నుతింతు శ్రీవధూటి॥ ౧౦౭

సీ॥ పత్తనములలో విపణివేదికలఁజేరి, కనువారి కానంద
మొనరఁజేయు । శ్రీమంతులగువారిధామంబులందున,
భద్రార్థముగ నిల్వఁబడి చెలంగు । స్వీయసౌందర్య విశే
షంబుఁ గనఁగోరు, వారి కాధారమై పరిఢవిల్లు । దేవాల
యములందుదేవోత్సములందు, విపులశృంగారమై వెలయఁ
జేయు । నద్దములదేమికారణంబనిన నీ క। పోలముల నిద్ద
మున నూఱువేలనొక్క । పాలికిసమానమైపుట్టు భాగ్య
మనుచు । మానసంబునఁ దలఁతు మన్మథసవిత్రి॥ ౧౦౮

క॥ అద్దమునకుమించిన దిల । నెద్దియులేకునికిఁజెల్లె నీయుప
మానం । బద్దము గిద్దమెటుల నీ । నిద్దపుఁ జెక్కులను
బోలనేరుచు లక్ష్మీ॥ ౧౦౯

సీ॥ దొండపండనివచ్చి తొంగిచూచి శుకంబు, రక్తోత్పలం
బంచు రక్తిమానె । రక్తోత్పలంబంచు రహిఁడాసి మధు
పంబు, చిగురుటాకని యుపేక్షించి వెడలెఁ । జిగురుటా
కని యపేక్షించి తామ్రోష్ఠంబు, కాంచనాంబుజమంచు
నెంచి తొలఁగెఁ । గాంచనాంబుజమంచుఁ గదిసిన
రాయంచ, విద్రుమంబంచు వెల్వెల్లఁబాఱెఁ । గాని యిం

దేదియో యని నేను గ్రోల । నమృతమాయెనటంచుఁ
బీతాంబరుండు। తలఁచు భవదీయ మంజులాధరముల ఘని।
వారణార్థము వినుతించువాఁడ లక్ష్మి॥ ౧౧౦

సీ॥ పూఁదేనెఁ దేటిగుంపుల కొసంగితిఁజుమీ, తన్వి నీరదన
చ్ఛదములనమ్మి। చెఱకుపాలమ్మనిసి గమికిచ్చితిఁజుమీ,
తరుణి త్వదోష్ఠమాధురికిఁ జొక్కి । కండచక్కెరసన్న
గాంద్రకిచ్చితిఁజుమీ, సఖియ నీదశనవాసములుదలఁచి ।
వర సుధారసము దేవతలకిచ్చితిఁజుమీ, రమణి నీబింబా
ధరములుగాచి । కాన కెమ్మోవిపానకమాననీక । వ్రీడఁ
జెందెదవేమని విష్ణువనెడు । వేళ నవ్వెడు తావకవిభవ
మెంతుఁ॥ గమలనిధిపుత్త్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౧౧

సీ॥ కరకబీజములకీపురుమనోజ్ఞం బెట్టు,లబ్బెనో యని హేతు
వరసి యరసి । చినుకుపూసలకింత చెలు మేచందాన,నొ
దవెనో యని లోన వెదకి వెదకి । మూలరాలిట్టు లమూ
ల్యంబులై యేల, తనరెనో యని సదా తలఁచి తలఁచి ।
కుందమియ్యందంబు జెందఁ గారణ మేమొ,కో యుంచు
మదిలోనఁ గొసరి కొసరి । తెలిసికొంటినిపుడు దేవి భవ
ద్రదద । పంక్తిఁబోలు పుణ్యఫలమున నని । సిరులురావె
నీదు కరుణామృతముగన్న॥ వినుతసూరివారి విభుకుమారి॥

క॥ తలుకారుముకుందుని చె । క్కుల నొగి ముద్దాడి యాడి,
కూరిమితోడఁ । బలు కెంపులొనర్చెదు నీ । పలువరుస
నుతింతునెపుడు పంకజనిలయా॥ ౧౧౩

సీ॥ దాశరథ్యాద్యవతారవేళలయందు, నైహిక బాధాపహంబు
లగుచు । నారామసరసీ విహారాదిపనులందుఁ, బసమీఱు
కోయిలపలుకులగుచు । వాణీశ్వరాండ నిర్మాణకాలముల
నత్యంత చాతుర్యదాయకములగుచుఁ । గేళిగృహంబుల
మేలమాడెడుతఱి,నతుల సుధాప్రవాహంబులగుచుఁ । జక్రి
నలరించు నీదు వాచాప్రపంచ । మస్మదీయకృతాఘచ
యంబు లడఁచి । భూరి సంపదలోనఁగూర్చిప్రోచుఁగాత॥
కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౧౪

సీ॥ కుసుమంబులెల్ల నీరసముసేయఁగఁజాలు, తేటికూటువలచే
వేటుపడక । సౌరభ్యమాసించి సామీప్యమునఁజేరు, లేలి
హానక్ష్వేళ కీలఁజెడక । మాననీయ మనోజ్ఞ మహితవర్ణం
బుచేఁ,గాంచనాహ్వాయమువహించి విడక । సారసుగంధ
విస్తార విభూతిచేఁ,బెక్కుజాతుల పూల లెక్కఁగొనక । జగ
తిమీఁద వెలసెఁ జాంపేయసుమము త్వ । ద్గంధవహాను
బోలు గౌరవమున । మిన్న చేతనూలు మెప్పుగాంచిన
యట్లు॥ వినుతసూరివారి విభుకుమారి॥ ౧౧౫

సీ॥ పగలుపోయినఁగాని తగిన నిద్దురలేని,గతిఁ దొవల్విచ్చి
నల్లడలుగాంచె । నాది సహస్రపత్రాఖ్యఁజెందియు శత,
పత్రంబులయ్యె నప్పంకజములు । సహజవైరులు లేని
సమయంబునందైనఁ,గన్నుమూయక మీలుకాడుపడియెఁ ।
బరికింపఁగా మహా బలవాహనములయ్యు, బెదరిజింకలగుం
పు పొదలదూఱె। సౌరుమీఱు త్వద్విశాలనేత్రములతోఁ।

బోలనెంచి యింత గోలగాంచె। గొప్పవారి నెనయఁగోరుట
సులభమా॥ వినుతసూరివారి విభుకుమారి॥ ౧౧౬

సీ॥ నిజభక్తులను గజిబిజిసేయు ఖలురపైఁ,గవియుచో ఘోర
మార్గణములగుచు । శ్రేయస్సుఁగోరి భజించుదాసుల
మీఁద,మలయుచో శేతేని వెలుఁగులగుచుఁ । ప్రాణేశ్వ
శ్వరుండైన భర్మాంబరునిమీఁద,సోఁకుచో సుమశరా
శుగములగుచు । దుగ్ధాబ్ధిప్రముఖ బంధువ్రాతములయం
దుఁ,బ్రసరించుచో శుభప్రదములగుచు । వెలయు భవ
దీయ వీక్షణావళుల నెల్ల।కాలమును బాలుమాలకచాల
బాళి । గ్రాల వినుతింతు సద్గుణజాలసద్మ॥ కమలనిధిపుత్రి
నిఖిలలోకజనయిత్రి॥ ౧౧౭

క॥ సుమశరసమమై సుమనో । రమమై శ్రీవిష్ణు హృదయ
రాజీవానం। దమునకు నెలవగు నీ కను । బొమ లమలిన
భక్తుతోడఁ బొగడెద లక్ష్మీ॥ ౧౧౮

సీ॥ పద్మకచ్ఛప మహాపద్మ మకరశంఖ,నీల ముకుందాది
నిధులచేత । రవిచంద్రకుజజీవ రాహుకేతుకవిఛా,యానం
దనాదిగ్రహములచేత । హాస్యశృంగారవీరాద్భుతభీభత్స,
శాంతరౌద్రాది రసములచేత । మరకత వైడూర్య మాణి
క్యహరినీల,మౌక్తిక వజ్రాదిమణులచేత । స్వీకరింపబడి
ప్రసిద్ధిచే నవసంఖ్య । తనరె జగతిలోనఁ దావకీన । కర్ణ
యుగళిఁబోలు గౌరవంబున జేసి॥ వినుతసూరివారి విభు
కుమారి॥ ౧౧౯

సీ॥ తనపాదచింతనా తత్పరులగుడింగ,రీలు కష్టములచే సోలు
వేళ । నుభయలోక సుఖంబు లోనఁగూర్ప మూలమై,
తులకించు ధర్మంబు తొలఁగువేళ । వేదప్రమాణముల్
వితయంచు నిందించు,పాపాత్ములవనిపైఁ బ్రబలువేళ । సా
ధురక్షణ ధర్మసంస్థాపనార్థమై,యవతారములుదాల్చు నట్టి
వేళ । విష్ణువునకుఁగల్గు విపుల తాపధ్వాంత । మడఁగఁ
జేయు తావకాస్య చంద్ర । మండలంబు నిండుమతితోడ
ధ్యానింతు॥ వినుతసూరివారి విభుకుమారి॥ ౧౨౦

సీ॥ గాఢసుగంధసంకలిత కస్తూరీ వి,రచిత తమాలపత్రంబుమె
అయఁ । బ్రసవకార్ముక శరప్రాయభ్రూయుగ మనో,హర
లక్షణములు స్నేహంబు నెరప । హరి నీలరత్న విస్తర
మయూఖోపమ, భ్రమరకానీకంబుపైఁజలింప । నక్షత్ర
కుల మనోనాథార్ధబింబంబు,సదృశంబుగాక లజ్జనువహింపఁ।
దనరు త్వల్లలాటము నెఱింగి వర్ణింప । శ్రుతులకైన
శాస్త్ర తతులకైన। సురులకైన మానివరులకైనఁ దరంబె॥
వినుతసూరివారి విభుకుమారి॥ ౧౨౧

సీ॥ అప్పులోమునుగుటతప్ప తప్పొకటి లే, దేలుకొమ్మనుచు
శైవాలసమితి। కాఠిన్యభావ మొక్కటివినా లాఁతి దు,ర్నీతి
లేదని యింద్రనీలమణులు । శరదాగమమునఁ బాండురము
నొందుటకాక, నేరంబు లేదని నీరదములు । పగలువచ్చిన
మూలలఁగని సొచ్చుటతప్ప, నేరుందు లేదనిచీఁకువాలు ।
మనవులెన్ని చేసుకొనినైన నీను ముం । గురులఁ బోల

లేక పరితపించి । జడములయ్యెఁగాదె సరసీజ మృదుపాణి
వినుతసూరివారి విభుకుమారి॥ ౧౨౨

తే॥ నెమ్మిపురిఁ గేరివింజామరమ్ముమీఱి । తమ్మికంటికనూన
మోదమ్ముగూర్ప । నిమ్మయిన నీదు కేశ వేశమ్ము మాన ।
సమ్మున నుతింతు నెల్లకాలమ్ము లక్ష్మి॥ ౧౨౩

ఆ॥ వేల్పు ప్రాఁకునందుఁ బెనఁచుతీవియ రేవ । మేఘమందుఁ
దోఁచు మించుమాడ్కి । హేమవాసు మేన నేకమై
వెలయు నీ । తనువు సన్నుతింతుఁ దల్లి లక్ష్మి॥ ౧౨౪

సీ॥ బలునాళ్లు భూమిలోపలడాగకున్నచోఁ, బసపుకొమ్మకు
జతపరుపవచ్చు । గురిగింజతో సరాసరి దూఁగకున్నచోఁ,
బంగారు సాటి సేయంగవచ్చుఁ ।గుంపటికాకలఁ బెంపార
కున్నచోఁ, నపరంజితోడ జోడనఁగవచ్చు । దరిలేని చం
చలత్వముబూనకున్నచోఁ, మించున కెనగ వాదించవచ్చుఁ।
గాని తద్దోషములుగలవానితో సమానమనరాని నీ తిరు
మేనికాంతి । దేనికుపమానమానని నే నుతింతుఁ। గమల
నిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౨౫

సీ॥ కలువపువ్వుల దీటుఁగని పకాపకనవ్వి, యసలుపుట్టువుల
దీమసమడంచి । కేతకీసుమముల చేతఁ గానుకలంది, కలి
గొట్టుననలపైఁ । గవిసిగెలిచి । సంపెంగపూల మీసాం
పెంత యని దూఱి, బహులతాంతములచేఁ బన్నులంది।
పచ్చగంబూరతోఁ బంతమాడి జయించి, గంధసారస్ఫార
గర్వమడఁచి । పరిమళద్రవ్యములమీఁదఁ బ్రాభవంబుఁ ।

గాంచి వెలయు త్వదంగసుగంధమహిమ । సన్నుతింప
వశంబె వాక్సతికినైనఁ । గమలనిధిపుత్రి నిఖిలలోకజన
యిత్రి॥ ౧౨౬

సీ॥ ఉప్పరంబున గుప్పుగుప్పున నేగుచోఁ, బక్కిఁకూటువల
మేల్బంతియయ్యె । వినువాఁకయందుఁబుట్టిన జాళువా
తమ్మి, పూదూండ్లచే మేనుఁబ్రోవఁగలిగె । జగములఁ
బుట్టింపఁజాలు వేలుపుఁబెద్ద, బలితంపుఁదేజియై పరిఢవిల్లెఁ।
గలసి పాలును నీరొకటియైన గాలించి, వేరువేరుగఁదీయు
నేరుపొందె । నంచ నీదునడకయందుఁ గొంచెము నేర్చు।
కొన్న కారణమున నిన్నిసిరులఁ । బడసి వెలయుచుండ
భవదీయ గమన వి। శేషమెన్నఁ దరమె శ్రీలతాంగి॥౧౨౭

సీ॥ అంగలార్వఁగఁజేయు నంగదల్ తొలఁగించి, డింగరీలకు
మేలొసంగునాడు । చదలుకాఁపులమీఁదఁ గదిసి
కారించు బ, ల్లిదపుమానిసిదిండ్లఁ జదుపునాడు । నలువ
గ్రుడ్డుంగము ల్పొలుపారఁ బుట్టించి, బలుకూర్మిఁ బాదలిం
పఁదలఁచునాడు । దరిలేని మేతాల్పుదరులకోరెములిచ్చి,
సరవిమీఱఁగఁ బ్రోపుజరుపునాడు । పొడమినట్టి సేద
నుడిగించి కజివేల్పు । సంతసింపఁజేయఁజాలు నీదు ।
నగవు సొగసు యిట్టిదగునంచుఁ దగనెన్న । నలువ చెలు
వకైనఁదలమె లక్ష్మి॥ ౧౨౮

సీ॥ తరిగట్టుచే వేల్పుపరిత్రచ్చుసావిజ,క్కఁరతేని నోదవు పెన్ను
రువులనఁగ । నిండువెన్నెలగుత్తినుండి యక్కాఁటుక, కొం
డఁజేరిన జోతిపిండులనఁగఁ । బొంగారునింగిపై సింగారము

లనఁగఁ జె, లంగు రిక్కల మేలిరంగులనఁగఁ। బులుఁగిండి
తాలిప్పమలసి యబ్బురముల్తై, తలఁకారు మూలతాపలుకు
లనఁగఁ। బసిఁడివల్వవాని పైఁ బ్రసరించు త్వ। న్మంద
హాసరుచుల మహిమనోలి। సన్నుతింతు భూరిసంపద
లెదఁగోరి। వినుతసూరివారి విభుకుమారి॥ ౧౨౯

క॥ కించిదజాండంబులు తన। సంచారోద్వేగమునకుఁ
జాలవని విచా। రించు భవత్కీర్తి వధూ। ప్రాంచద్వైభవము నెంతుఁ బంకజనిలయా॥ ౧౩౦

క॥ ఎచ్చోట నీకటాక్షము। విచ్చలవిడి సోఁకు నచట విలసి
ల్లుఁగదా। నిచ్చలు కీర్తివధూమణి। లచ్చీ నీనెనరు
గాంచి లగ్గొందుటకై॥ ౧౩౧

సీ॥ బలవద్విరోధి ప్రపంచావలేపాంధ, కారద్యుమణులైన
శూరవరులు। వేదవేదాంగాది వివిధవిద్యాంబోధి, పారీ
ణులై మించు సూరిజనులు। రాజసూయాద్యధ్వరక్రియా
ఫలసిద్ధి, పూర్ణులై విలసిల్లు పుణ్యనిధులు। సత్రకూపవ
నాదిసప్తసంతాన ని, ర్మాణప్రవీణధురీణమతులు। మొఱ
లువెట్టుచుండ మోహమైనఁజూపని। కీర్తికాంత నిన్నుఁ
గేలుమోడ్చి। సంతసంబుమీఱ సన్నుతించెదను సుమీ।
వినుతసూరివారి విభుకుమారి॥ ౧౩౨

సీ॥ పాలతోఁ దెలిదమ్మిపూలతో నునుమూల, తాలతో
నలువబాబాలతోడ। హారులతో పరశరత్తరులతో, జల
జాభ్రి, కరులతోమల్లెపూసరులతోడ। సిరులతో మను

శశీశ్వరులతోఁ హిమరూప్యగిరులతోఁ గనుపపుల్విరుల
తోడ ॥ భములతో సమృతఫేనములతో ముక్తాఫ, లము
లతో గంగాజలములతోడ । శేషవాక్సురద్రుక్షీరోద
ములతోడఁ । జంద్రముకురమలయజములతోడ । ద్రుహిణ
పుత్రకామధుక్చంద్రికలతోడ । సాటి నీ యశోవధూటి ౧౩౩
లక్ష్మి॥

సీ॥ గంగాతరంగిణీ గర్భశాదమునందు, సాంద్రకల్పక తరు
చ్ఛాయయందు । సురసౌరభేయీ రుచిరలపనమునందు,
జక్షుశ్రవాధిపస్ఫటలయందు । సరసీజవైరివిశాలవక్షము
నందు, వేధజాయా కేశవేశమందు । శతకోటిపాణికుంజర
కపోలములందు, శరధితూణీరుకంధరమునందు । నలుపు
గలిగియుంట తలపోయఁ దొలినీలి । మముఁ బొదలి
వైభవములు గోరి । తావకీనకీర్తి ధరియించిరసితోఁచు ।
స్వీయతనువులందు శ్రీలతాంగి॥ ౧౩౪

సీ॥ శ్రీవేణుగోపాల దేవాలయంబు ని, ర్మించి స్వామినిఁ బ్రతి
ష్ఠించి కొలుత। పనులొనర్చుటకునై ధనములేదని లోవి,
చారింప నొక నిశాసమయమందు। స్వప్నములోన వాగ్దాని
పరిత్యక్తమై, ఋజుభక్తి ముప్పదిరెండుమార్లు । రామా
యణంబు పారాయణం బొనరింపు, తలఁపు పండుననంగఁ
దపసియొక్కఁడు । దక్కడనె నిల్చి యిది నిజంబనియె నంత।
జాగ్రతావస్థఁజెంది యీస్వప్నగాథ । కల్లయో సత్యమో
యని యుల్లమందు । వివిధగతులఁ దలంచితి విష్ణుపత్ని॥

సీ॥ తరువాతఁ గొన్నినాళ్ళరిగిన నొకపుణ్యదిన మధ్యవేళ నిద్రిం
పుచుండ । రాముండు లక్ష్మణస్వామియుఁ గనిపించి,
మును సురజ్యేష్ఠుండు మునివరుండు । పలికిన మాటల
కనుకూలమగునట్లు, శ్రీభద్రశైలంబుఁజేరి నీవు । పరి
యింపరోరి సద్భక్తితో నాదికా, వ్యంబని చెప్ప సత్యంబ
యనుచు । నట్లు గావించి రెండేడులయ్యెఁగాని । ఫలము
లేదయ్యె రాముండు పలుకఁడయ్యె । దేవళపు పనులిఁకఁ
గడతేరవనెడు । దిగులు మోపయ్యె నెట్లువర్తింతు
లక్ష్మి॥ ౧౩౬

మ॥ జనయిత్రీమునిచేఁ బితామహునిచే, స్వప్నంబునం దా
విధం । బునఁ బల్కించియుఁ దాను నియ్యకొనియున్,
బూర్ణానురాగంబుతో । నను నమ్మించిన రామచంద్రుఁ
డిపుడి, న్నాళ్లైన నాకోరికల్ । కొనసాగింపని హేతు
వారయుము నీ, కున్ మ్రొక్కెదన్ భార్గవీ॥ ౧౩౭

ఉ॥ ప్రాయము తప్పుచున్నయది, పాపగుణంబులదభ్రమై మనః।
కాయవచస్సులన్ నిలిచి, కల్వరపెట్టె ధనంబులేక దే।
వాయతన ప్రయత్న మొకఁ, డైనను సాగ దుపాయ
మేమియున్ । సేయఁగనీడు నీవిభుఁడు, చెప్పుము నాగతి
యేమొ భార్గవీ॥ ౧౩౮

మ॥ జననింద ల్పడలేక కోవెలపనుల్, సాగింపఁగా లేక య।
ప్పనికాకున్న మనస్సునిల్వక భవ, త్పాదారవిందంబులే।
ధనమంచున్ సిరులంచు మామక మన స్తాపాఘునిర్మూల

సా। ధనమంచున్ వినుతించినాడఁ గనవే, తల్లీ! కృపన్
భార్గవీ॥ ౧౩౯

మ॥ అల గోపన్న భవన్మనోహరుని పా, దాంభోజముల్
నమ్మి ని। చ్చలుఁ బ్రార్థించి ఫలంబుగానక మహా, సం
తాపముం గాంచి ని। న్నలఘుప్రేమ నుతించినంతనె
తదీ, యాపద్దశ ల్వాపి ని। స్తులద్రవ్యంబిడి ప్రోచినావు
గద సం, తోషస్థితిన్ భార్గవీ॥ ౧౪౦

తే॥ ధీరమణియైన వేదాంతదేశికుండు। రమాధనముఁ గోరి కన
కధారాస్తవంబు। చేసినంతనె వరహాలరాసులొసఁగి।
నెవ్వలడఁచిన గతిఁ గరుణింపు లక్ష్మి॥ ౧౪౧

సీ॥ వడగల వైష్ణవాన్వయుఁడగు వేంకటా, ధ్వరి యనునొక
కవీశ్వరుఁడు మున్ను। విద్యామదంబుచే విశ్వగుణాదర్శ,
కావ్యంబు ప్రౌఢంబుగా రచించి। యందుచే భాగవతాప
చారముఁ గాంచి, తత్కారణమున నేత్రములువోవ। వేయి
శ్లోకముల నిన్నువినుతింప నాతని, సద్భక్తి మెచ్చి లోచన
యుగంబు। మరల నప్పుండితునకుఁ బ్రేమమున నొసఁగి।
నట్టి తల్లివిగాన నీకలవిగాని। పనులు లేవని శరణంటిఁ
గనుక నాదు। విపులవాంఛల నీడేర్పు విష్ణుపత్ని॥ ౧౪౨

సీ॥ భట్టుమూర్తి వచించు పద్యంబునకు గిద్ద, వరహాలొసంగిన
నరసరాజు। సకలాంధ్రకవుల కోరికలు దీరఁగ ద్రవ్య, రా
సులిచ్చిన కృష్ణరాయనృపతి। లక్షరూప్యములు పద్యాక్ష
రంబున కిచ్చి, బుధులఁ బోషించిన భోజనృపతి। కని

దేహి యన్నమార్గణుల లేముబువాపి మనిచిన యవ్వి
క్రమార్క నృపతి। తానకకటాక్షవార్ధి పృషత్తులో జ।
సించిన విభూతిచే నట్లు నెరపియుండ। శ్రీలకాలయ
మగు నీవు శ్రితజనముల। కాంక్ష లీడేర్పలేవె చక్ర
ధరపత్ని॥ ౧౪౩

సీ॥ సద్విప్రుఁడొకఁడు త్వచ్చరణపద్మములు స, హస్రగీర్వా
ణపద్యములఁ బొగడె। నల పరాశరభట్టరార్యుండు
శ్రీగుణ, రత్నకోశంబుచే రహినుతించె। యామునార్య
మనీషి నీ మహత్తర యశ, స్సు నుతించె వరచతుశ్శ్లోకి
చేత। వేదాంతగురుఁడు నీవిమలకీర్తి నుతించె, రమణీయ
కనకధారా స్తవమున। లలిసహస్రపద్యముల వేంకటా
ధ్వరి। సన్నుతించె నిన్ను సరసఫణితి। వానినోదనముగ
భావించి యీ నుడుల్। విడియముగ గ్రహింపు విష్ణు
పత్ని॥ ౧౪౪

సీ॥ పదియు రెండేడుల పాయంబుగలనాఁడె,తన పాదసేవయం
దునిచినాడు। గురుశిక్షఁ జెందనేలరయంచు గానంబుఁ,
గవితావిలాసంబు గఱపినాడు। పొదలిన యాపదల్
వదలించి దయసుఖ,జీవనంబిచ్చి రక్షించినాడు। జన్మ
దోషములు నాశమొనర్చి పండిత, బృందంబుచేత మెప్పిం
చినాడు। నన్నుఁ దపనీయచేలుఁ డో కన్నతల్లి। నేఁడు
దాసీనుఁడై యున్నవాఁ డదేమి। కారణమొ నీవెఱింగి
మత్కాంక్షలెల్ల। సిద్ధిఁ జెందింపవమ్మ యోశ్రీలతాంగి॥

సీ॥ మద్దోషములవెల్ల మాటి శ్రీహరి కృపా, శ్రీపాత్రుఁజేసి
రక్షించినావు। తల్లినై నేనుండ దైన్యమొందగనే,లరయుం
చుఁ దనుయాత్ర జరిపినావు। కావ్యసామ్రాజ్యాధికారం
బొసఁగి కవీంద్రులమధ్య మర్యాద నిలిపినావు। మూఁడేం
డ్లనుండి నాపై డీకొని కలంచు,కుక్షిరోగంబు పోగొట్టి
నావు। కాని మిగిలిన మీఁగుడికార్యములకుఁ। గావలయు
ధనమిచ్చి విఘ్నము లడంచి। వాంఛ లీడేర్పు మలివేణి
వనజపాణి॥ కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౪౬

సీ॥ వేఁకటేఁదాల్చి యావిర్భవించిన మీఁదఁ,బడరానిపాటులు
పడుచుఁ బెంచి। తండ్రికోపముజెంది దండింపఁ గవియు
చోఁ,నతని వారించి భయంబువాపి। పరికించి మేలైన
బాంధవంబునఁగల,కన్నె నిర్మలభార్యగానొనర్చి। సిరి
లభించినవేళ దరిలేని ముదముఁ గైకొని లాఁతులుండుచో
గుణములెన్ని। కరుణసుతులఁబ్రోచు కర్మమాతలకన్న।
నెక్కుడైన తల్లి వీవె జీవ। కోటికట్లు గానఁ గొనియాడు
చున్న న। న్నాదరించి ప్రోవుమమ్మ లక్ష్మి॥ ౧౪౭

సీ॥ పావకోళ్ళుగ నన్ను భావించి శిరమున నీ పదాంభోజ
ముల్ మోపువమ్మ। చేతిలోఁ గీరంబురీతి నన్నుఁదలం
చి,కృతిభాషితములు పల్కించవమ్మ। లిపులు రచించు
స్వలేఖినీ గతినెంచి,మీసేవలందు నేమింపవమ్మ। చర
శతాంగంబుగా నరసి మామకమనో,జలజమందేవేళ నిలు
వుమమ్మ। గరిమ తావకానుకంపామృతముచే మ।దీయ
త్రికరణముల దిద్ది పూత। మార్గమునఁ జరించుమాట్కిఁ
జేయఁగదమ్మ॥ వినుతసూరివారి విభుకుమారి॥ ౧౪౮

చ॥ కలవరమిచ్చు మానసిక, కాయికవాచికదుఃఖజాలముల్।
తెలిపితి నజ్జలక్బడి ను, తించితి మీరె సమస్తదిక్కుగా॥
దలఁచితి పూడివాడ గుడిఁ దామరసాక్షునిఁగూడి నిల్చి
వాం। భలు నెరవేర్పవమ్మ యిఁక జానకి రుక్మిణి లక్ష్మి
భార్గవీ॥ ౧౪౯

తే॥ భక్తియే కారణముగ నీపాదముల సమర్పణ మొనర్చినట్టి
నీయమలవినుతఁ। గవులు పండితవరులుగాంచి తప్పు।
మన్నింత్రుగాక మదంబ లక్ష్మి॥ ౧౫౦

సీ॥ బహుజన్మనిచయసంపాదితాఘాదిక, ధ్వాంతంబునకు హరి
దశ్వకాంతి। సాంద్రదారిద్ర్యదోషస్ఫారనీలధా, రాధరం
బునకు ఘోరపవనంబు। ప్రాగ్భారవివిధవిపత్సరస్వంతక,
బంధభారమునకు బాడబాగ్ని। యామయాజ్ఞానకారా
వాప్తి రిపుముఖక్ష్వాధాటవికి భయంకరదవాగ్ని। యగుచు
భాసిల్లు నీస్తవం బనుదినంబుఁ। జదువువారికి వినునట్టి
సాధువులకు। నందరాని ఫలంబు లియ్యవనిఁగలవె।
కమలనిధిపుత్రి నిఖిలలోకజనయిత్రి॥ ౧౫౧

ఆ॥ ప్రతిదినంబు దీనిఁబఠియింపలేకున్న। రాకయందునవమి
రాకయందు। భార్గవాహమందు బంధురాష్టమియందుఁ।
జదివి రేని కోర్కులొదవు లక్ష్మి ౧౫౨

శా॥ సుగ్రీవోగ్రబలాగ్రశాతనఖర, క్షుణ్ణాంగయుగ్యాతుధా।
నగ్రామాప్తబృహన్మదాన్వితమతీ, నాళీకసంభూతశ। కో
గ్రాక్షాదిసురార్చితాంఘ్రియుగక, మ్రోత్తుంగసమంజీరహా।
రగ్రైవేయకభూషితాంగి త్రిజగ, ద్రక్షామణీ భార్గవీ॥౧౫౩

క॥ స్వీయామోఘవచనగో । పాయితగంధవహపుత్రపరమము
నీంద్ర । ధ్యేయపదాబ్జపరస్రుతి । గేయ శ్రీరంగరాజగే
హినిలక్ష్మీ॥ ౧౫౩

అర్కుటవృత్తము.

సలలిత పద్మపాణి మధు సంహార సద్గృహిణీ ।
విలసదమోఘవాణి ఘన, వేదసుతైకమణీ ।
కలుషలతాకృపాణిశ్రిత, కష్టతమోద్యుమణీ ।
జలధర నీలవేణి గిరి, జానుత శ్రీరమణీ॥ ౧౫౪

ఇది శ్రీసీతావల్లభప్రసాద సమాసాదిత కవితాప్రవీణ
వేదాలసీతారామాచార్యకృపాలబ్ధమంత్రరత్నానుసంధాన
పవిత్రాంతరంగ నిఖిలదుర్మత శిలోచ్చయదంభోళీభూత
సముద్రాల లక్ష్మణాచార్యానుగ్రహ బోధిత
విశిష్టాద్వైత రహస్యార్థ ధురంధర శఠగోప
యతిరాడ్వర వరయోగి ప్రభృతి పూర్వా
చార్యచరణసరోజ భ్రమరాయమాన
మొవ్వవంశతిలక కృష్ణార్యకృష్ణాంబా
తనూజ శ్రీవైష్ణవవిధేయ వేంకటదాస
నామధేయ ప్రణీతంబైన
లక్ష్మీస్తవంబు నందుఁ
దృతీయప్రకరణము
సంపూర్ణము. ౧౫౫

తప్పొప్పుల పట్టి.

పేజి	పంక్తి	తప్పు.	ఒప్పు.
౧	౨	తాలిష్ట	తావిష్ట
౩	౧	స్వరహా	సురహా
౪	౨౦	సత్యావత్యా,	సత్యవతీపుత్ర
౫	౨౦	మొనర్చికా,	మొనర్చినావుకా
౬	౨౦	కాపురిగుప్త,	కాపురిసిగుప్త
౮	౯	దృష్టలేని	దృష్టిలేని
౯	౧౧	రాజి	రాశి
౯	౧౯	చదునలేదున్న,	చదువులేదన్న
౧౦	౮	సతి	సరి
౧౧	౧౬	కోట	కూట
౧౨	౪	నయుగ్మ	నయనయుగ్మ
౧౨	౧౮	తపఫల	తపఃఫల
౧౪	౧	నిప్పువుబొడి,	పూవుబొడి
౧౪	౨	యేరెండ	యీరెండ
౧౪	౧౩	సన్మాణి	సన్మాని
౧౪	౧౮	తినఫల	తనతపఃఫల
౧౫	౬	భోజనము	భోజ్యము
౧౬	౧౪	యంతపు	యంతఃపు
౧౬	౧౮	భూత	భూజాత
౧౬	౧౭	లేయునియుసి,	లేయుని
౧౮	౧౧	సుకృక	సుకృత
౧౬	౨౦	అచలాంజ	అచలాజ
౧౯	౩	నీల్గుడని	నీల్గుదని
౨౧	౩	దంతితల	బంతితలల
౨౧	౧౨	తలవాఁడు	తలలవాఁడు
౨౨	౯	శ్రద్ధన	గద్దన
౨౨	౨౨	తరము	తరమున
౨౩	౧౪	జీవదంధు	జీవబంధు
	౨	నిధుల	నిధుల్
౨౪	౨౨	వనసాలి	వనసావి
౨౫	౮	శ్రోత్ర	నేత్ర
౨౫	౮	సరసీజద్వయి,	సరసీజంబుల
౨౫	౧౪	వొంక	లెంక
౨౫	౧౬	మాని	మాను
౨౬	౨	యనంగ	యనఁగ
౨౬	౯	ద్యనో	దర్శనో
౨౮	౧౪	నూఁదోట	పూఁదోట
౨౮	౧౯	దొల్వోలువు	దొల్వోలువు
౨౯	౨౧	కొలంది	కొలఁది
౨౭	౩	కేశరాజ్య	కీశరాజ్య
౩౦	౬	దెవి	దేవి
౩౧	౬	పరి	పరీ
౩౩	౧౪	విభుండు	విభుఁడు
౩౩	౧౯	జనజా	జనకజా
౩౪	౨	వరుండు	వరుఁడు
౩౪	౩	జోహారు	జోహారు
౩౫	౬	నిన్వాడి	నిన్వాడి
౩౫	౧౮	జోహారు	జోహారు
౩౬	౯	లించు	వించు
౩౬	౧౫	నసనూయ	ననసూయ
౩౯	౧౬	గేశ	గీశ
౩౭	౯	లహిత్య	సాహిత్య
౪౧	౧	తేర్చి	దేర్చి
౪౧	౭	హారుఁడు	హారుండు
౪౧	౧౦	వివశుఁడయ్యె,	వశుఁడయ్యె
౪౧	౧౨	భవదంద	భవదంగ
౪౧	౧౫	గీన	కీన
౪౨	౯	కించప	కింపంగ

పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
౪౪	౧౫	శ్రాపుత్రి	శ్రావపుత్రి
౪౫	౫	దోడ	దోడి
౫౦	౬	యూలువు	యీలువు
౫౨	౧౫	ఖ్యాప	ఖ్యాత
౫౨	౧౮	వ్రజసము	వ్రజము
౫౩	౨౦	కృత్య	కృత్స్న
౫౪	౧౫	సుం	శుం
౬౧	౧౫	సహామ్రి	సహాస్రి
౬౧	౨౦	కొమ్మకొమ్మంచు,	కొమ్మంచు
౬౫	౧	దునం	దున్న
౬౯	౧౧	సంధాయనీ,	సంధాయినీ
౭౦	౨	భాగ్రిణ	భాగ్రిణి
౭౦	౬	వేదము	వేగము
౭౦	౧౮	పుంజరము	పంజరము
౭౧	౧౧	సస్యంబులకె,	సస్యంబులకు
౭౩	౧౫	మానితమైన	మానికమైన
౭౪	౧	కిరింగాంచి	కిరిఁగాంచి
౭౫	౨	లాభింపదు	లభింపదు
౭౬	౨౧	మండాది	మందాది
౭౬	౨౨	వీరజ	నీరజ
౭౮	౨	జ్యోతిరిగణ	జ్యోతిరింగణ
౭౮	౩	వృషంత	పృషంతి
౭౮	౧౬	క్షామృతము,	క్షామృతమునఁ
౮౦	౧౯	నీచ	నీచ
౮౦	౨౨	మితిగ్రిని	మితుగ్రిని
౮౧	౮	వర్ణాప్త	వర్ణాప్తి
౮౨	౨౧	జరణమై	కరణమై
౮౨	౨౨	వైదికా	వైదిక
౮౩	౨౧	కలలో	కలనిలో
౮౪	౨	విద్రుమముచే,	విద్రుమముల
౮౪	౧౬	తల్పంబడు	తల్పంబగు
౮౪	౧౮	లసంతు	లనంతు
౮౫	౨౧	సత్యగుణ	సత్త్వగుణ
౮౬	౫	భాగ్రిసించు	భాగ్రిపించ
౮౬	౧౮	పాదమునన్	పాదమున
౮౮	౭	శుద్ధ	శుద్ది
౮౮	౨౦	స్థానంబై	స్థావరంబై
౮౯	౯	నిశితకంఠుఁడఁజీ,	శితికంఠుఁ
౮౯	౧౩	వారుణ	దారుణ
౮౯	౧౪	లాణ్య	లావణ్య
౯౦	౧౧	నిను	నను
౯౧	౨	గౌరము	గౌరవము
౯౧	౬	శిగ్రిమము	శిగ్రిమము
౯౧	౧౪	కృవల	కృవల
౯౨	౧౧	త్రావకిన	త్రావకీన
౯౨	౧౮	మములో	మయములో
౯౩	౪	కౌరమై	కాధారమై
౯౩	౧౯	నుతించెద	నుతించెదన
౯౪	౭	లగు	లగుచు
౯౪	౨౨	సమూతురాట,	నీమూతురా
౯౫	౧	పతిని	పదిని
౯౬	౨	తరీపై	తరీయపై
౯౭	౧౫	పండై	పండ్లై
౯౮	౮	షాగమున	భాగమున
౯౮	౧౭	నాభు	నాభుఁడ
౯౯	౩	పాలఁటు	పాలఁటు
౯౯	౭	లొాలర్చె	లొానర్చె

మా యమాశ్రమమున లభించు గ్రంథమాల

భాష్యకార సమాజస్థాపకులు, మా పితృపాదులు

శ్రీ వేంకటదాసస్వామివారివి:-

జ్ఞానసూర్యోదయము రు. 10-

గోపికావిలాసము

సీతారామప్రభావము

వరవరమునిహృదయము

లక్ష్మీస్తవము

భాగవతసురభూజము 1-

నావి:....

కావ్యకళ

భారతగానము 0—

తపోమహిమ 6—

ప్రాప్తిస్థానము:—

కవిభట్టారక, మొవ్వ విష్ణుదాసు (దాశరథిసూరి)

శ్రీ వేణుగోపాల సేవాశ్రమము

పూడివాడ (వయా) చందోలు

గుంటూరుజిల్లా